Pubilshed from Kadapa

PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు


Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కడప KADAPA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 290 Issue No : 290 | ఆదివారం Sunday | సెప్టెంబర్ 6, 2026 6 SEPTEMBER 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసుల్లో
# వేగంగా విచారణ

- పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- ఎస్సీ, ఎస్టీల ఆర్థిక సాధికారతకు సమగ్ర కార్యాచరణ
- ఏజెన్సీ ప్రాంతాల్లో అవకాశాలు కాదు... అవగాహన లేకే వెనుకబాటుతనం
- ఎస్సీ, ఎస్టీ హైపవర్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి విచారణ వేగంగా జరిపి నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా కోర్టుల్లో పరిష్కరించేలా చూడాలని, ప్రత్యేక సెషన్ కోర్టులు, స్పెషల్ కోర్టుల్లో కేసులను రేషనలైజ్ చేసి పరిష్కరించాలని సీఎం సూచించారు. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా, తప్పు చేసిన వారికి శిక్షపడేలా వ్యవస్థ పనిచేయాలని స్పష్టం చేశారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు, సంక్షేమంపై రాష్ట్రస్థాయి అత్యున్నత కమిటీ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీల రక్షణ, సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత, వైద్యారోగ్యం తదితర అంశాలపై సీఎం కీలక సూచనలు చేశారు. గుంటూరు, అనంతపురం, తూర్పుగోదావరి, ప్రకాశం జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలకు సంబంధించి ఎక్కువ కేసులు నమోదైన అంశంపై ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. కేసుల సంఖ్యతో పాటు వాటి స్వభావం, కారణాలు, పరిష్కారానికి పడుతున్న సమయం వంటి అంశాలను పరిశీలించాలని స్పష్టం చేశారు.

2 పేజీలో..



## గ్లోబల్ లీడర్లలో
# మోదీ అత్యంత స్ఫూర్తిదాయకం

- బెల్జియం ప్రధాని ప్రశంసల వర్షం
- మోదీ తెలివైన నాయకుడన్న బార్ట్ డె వెవర్
- మోదీతో భేటీ కావడం తనకు లభించిన గౌరవమని వ్యాఖ్య
- విశ్వవేదికపై భారత్ పాత్ర కీలకంగా మారిందన్న బెల్జియం ప్రధాని

బెల్జియం : ప్రపంచ రాజకీయాల్లో తీవ్ర అస్థిరత, భౌగోళిక ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో భారత ప్రధాని మోదీ అనుసరిస్తున్న దౌత్య విధానాలు, నాయకత్వ పటిమపై బెల్జియం ప్రధాని బార్ట్ డె వెవర్ ప్రశంసలు కురిపించారు. ప్రపంచంలోని అత్యంత స్ఫూర్తిదాయకమైన, తెలివైన నేతల్లో మోదీ అగ్రగామి అని అభివర్ణించిన ఆయన...

2 పేజీలో..

## మేం సిద్ధం..

- స్థానిక పోరు నుంచి చంద్రబాబులా పారిపోం: గుడివాడ అమర్నాథ్
- స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామన్న గుడివాడ అమర్నాథ్
- ఎన్నికల్లో పోటీ చేయడానికి కూటమి పార్టీలు వణుకుతున్నాయని ఎద్దేవా
- ఎన్నికల నుంచి తప్పించుకునేందుకు దిగజారుడు యత్నాలు చేస్తున్నారని విమర్శ



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైసీపీ కచ్చితంగా పోటీ చేసి తీరుతుందని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. తమ అధినేత జగన్ ఎప్పుడూ ఎన్నికల బరి నుంచి తప్పించుకునే నాయకుడు కాదని అన్నారు.

- మిగతా 2లో..

## ఉత్తమ ఉపాధ్యాయులకు
# పురస్కారాలు
## అందజేయనున్న రాష్ట్రపతి



న్యూఢిల్లీ : లోక్ కల్యాణ్ మార్గ్‌లో తన నివాసంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలతో ప్రధాని మోడి శనివారం ఆత్మీయంగా సమావేశమయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ... దేశవ్యాప్తంగా విశేష సేవలు అందించి జాతీయ పురస్కారాలకు ఎంపికైన ఉపాధ్యాయులతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. ఇదిలా ఉండగా ... నేడు దేశ వ్యాప్తంగా 48 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందచేయనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు. నేడు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మంచి పనితీరు కనపరిచిన ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక్కో టీచర్‌కు అవార్డులు అందచేయనున్నారు. రాష్ట్రపతి భవన్ లో జరిగే ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా ఎంపికయిన ఉపాధ్యాయులు హాజరుకానున్నారు.

2 లో



# గురువే ఆదర్శం..

- ప్రతి పాఠశాలకూ ఓ బ్రాండ్ ఉండాలి
- దేశానికి ఆదర్శంగా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్
- ఏఐ వచ్చినా ఉపాధ్యాయుల స్థానం భర్తీ కాదు
- సున్నితమైన పరిస్థితుల్లో విద్యాబోధన టీచర్లకు ఓ సవాల్
- ఉపాధ్యాయ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: విద్యార్థులను భవిష్యత్ ప్రపంచానికి సిద్ధం చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యా వ్యవస్థలో సమూల మార్పులు రావాలని ఆకాంక్షించారు. పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు కోర్సులను రీస్ట్రక్చరింగ్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఏఐ, క్వాంటం, రోబోటిక్స్, డేటా అనలటిక్స్ వంటి ఆధునిక రంగాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.

విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. దేశ భవిత అయిన విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం వేదిక వద్ద ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించి, విద్యాశాఖ చేపడుతున్న కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాష్ట్రంలో

2 పేజీలో..



## 2029 నాటికి మరో
# మూడు డీఎస్సీలు

- మంత్రి నారా లోకేశ్ ప్రకటన
- విజయవాడలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం
- హాజరైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- ఏపీలో విద్యావ్యవస్థను దేశంలోనే అగ్రగామిగా నిలపడమే లక్ష్యమని వెల్లడి
- వచ్చే ఏడాది ఏప్రిల్ లోపు వర్సిటీల్లో ఫ్యాకల్టీ నియామకాలు పూర్తి
- వివాదాస్పద జీవో 117 రద్దు, పారదర్శక బదిలీలతో ఉపాధ్యాయులకు న్యాయం

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో విద్యావ్యవస్థను దేశంలోనే అగ్రగామిగా నిలపడమే లక్ష్యమని, అందుకోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. 2029లోగా మరో మూడు మెగా డీఎస్సీలు నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేస్తామని ఆయన కీలక ప్రకటన చేశారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో శనివారం జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ ప్రసంగించారు.

- మిగతా 2లో..

## 28 జిల్లా పరిషత్‌లు
# ఏర్పాటు

ప్రజాభూమి ప్రతినిధి, ఎన్టీఆర్ జిల్లా ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో 28 జిల్లా ప్రజా పరిషత్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న 13 జిల్లా పరిషత్ ల పదవీ కాలం 2026 సెప్టెంబర్ 24తో ముగియనుండటంతో, కొత్తగా ఏర్పాటైన 28 జిల్లాల పరిపాలనా నిర్మాణానికి అనుగుణంగా ఈ పునర్వ్యవస్థీకరణ చేపట్టారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీ రాజ్ వ్యవస్థలో ఒక కీలకమైన మైలురాయిని అధిగమించింది. రాష్ట్రంలోని ప్రస్తుత 28 జిల్లాల పరిపాలనా విభాగానికి అనుగుణంగా 28 జిల్లా ప్రజా పరిషత్‌లను ఏర్పాటు చేస్తూ/పునర్వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం అధికారికంగా జిఒ ఎంఎస్ నం. 114 ద్వారా ఉత్తర్వులను జారీ చేసింది. గతంలో ఉన్న 13 జిల్లాలను 2022 ఏప్రిల్‌లో 26 జిల్లాలుగా పునర్వ్యవస్థీకరించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత నవంబర్ 2025లో మార్కాపురం, పోలవరం అనే రెండు కొత్త జిల్లాలను చేర్చడంతో మొత్తం జిల్లాల సంఖ్య 28కి చేరింది. ఇప్పటివరకు జిల్లా పరిషత్‌లు పాత 13 జిల్లాల ప్రాతిపదికన మాత్రమే కొనసాగాయి.

- మిగతా 2లో..



## ఇక రాజకీయాలకు
# గుడ్ బై..
## అయ్యన్నపాత్రుడు

ప్రజాభూమి ప్రతినిధి, అనకాపల్లి: భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయను.. వయసు రీత్యా రాజకీయాల నుంచి తప్పుకుని విశ్రాంతి తీసుకుంటానని స్పీకర్ సీహెచ్.అయ్యన్నపాత్రుడు అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ఏరియా ఆస్పత్రిలో శనివారం

- మిగతా 2లో..

- 2 పెండింగ్ డీఏలను విడుదల చేస్తాం
- గత ప్రభుత్వం రద్దు చేసిన అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ పునరుద్ధరణ
- ఈహెచ్ఎస్ స్ట్రీమ్ లైన్... 2022 ఏడాది సరెండర్ లీవుల విడుదల
- ఆర్థిక ఇబ్బందులున్నా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నాం: ముఖ్యమంత్రి చంద్రబాబు
- ప్రభుత్వ నిర్ణయాలపై ఉద్యోగుల హర్షం.. ప్రభుత్వానికి సహకరిస్తామని వ్యాఖ్య

# పే-రివిజన్ కమిషన్ నియమిస్తాం...



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 12వ పే-రివిజన్ కమిషన్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. అలాగే పెండింగులో ఉన్న 4 డీఏల్లో 2 డీఏల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. వీటితో పాటు మరికొన్ని ముఖ్యమైన పెండింగ్ అంశాలకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో శనివారం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని ఉద్యోగ సంఘాల నేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన ఉద్యోగుల సమస్యలపై చర్చించారు.

ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. రాష్ట్ర ఆదాయ-వ్యయాల లెక్కలను ఉద్యోగుల ముందు ఉంచారు. రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా.... ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలతతో ఉన్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలను సీఎం ప్రకటించారు. 12వ పీఆర్సీ నియామకానికి అంగీకరించారు. అలాగే 1-7-2024, 1-1-2025లకు చెందిన రెండు డీఏల విడుదలకు ఆమోదం తెలిపారు. ఈ రెండు డీఏలను 2026 అక్టోబర్ 1 నుంచి చెల్లించనున్నారు. ఇక 2022 సంవత్సరానికి సంబంధించిన సరెండర్ లీవులను వచ్చే సంక్రాంతికి ఉద్యోగుల ఖాతాలో వేయడానికి అంగీకరించారు. ఇక పోలీసులకు 1 అడిషనల్ సరెండర్ లీవ్‌ను ఈ దసరాకు చెల్లించేందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారు. ఇక గత ప్రభుత్వం రద్దు చేసిన పెన్షనర్ల అడిషనల్

వివరాలు 2లో..

ప్రజాభూమి


# ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసుల్లో వేగంగా విచారణ

మొదటి పేజీ తరువాయి

కేసుల పరిష్కారం వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధితులకు అందుతున్న పరిహారం సద్వినియోగం అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరిహారంతో పాటు హౌసింగ్ వంటి ఇతర ప్రయోజనాలను కూడా బాధితులకు త్వరితగతిన అందించాలని సూచించారు.

**ఎప్పటికప్పుడు జిల్లా, డివిజన్ స్థాయి సమావేశాలు :** జిల్లా స్థాయిలో నిర్వహించాల్సిన సమావేశాలు ఇంకా 131 పెండింగ్‌లో ఉండటంపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై జిల్లా కలెక్టర్లు తప్పనిసరిగా ఈ సమావేశాలను నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ నివేదిక వెలువడి రెండున్నర దశాబ్దాలు పూర్తయిన నేపథ్యంలో అప్పటి పరిస్థితులు, ప్రస్తుతం వచ్చిన మార్పులను సమగ్రంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు. గతంలో ఉన్నట్టుగా రెండు గ్లాసుల విధానం, దేవాలయాల్లోకి ప్రవేశం వంటి వివక్షలు ఇప్పుడు లేవని ..ఎస్సీ, ఎస్టీల్లో ఆర్థిక సాధికారత కల్పించడంతో పాటు ఆత్మవిశ్వాసం పెంచేలా అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యంతో ఇంక్లూజివ్ గ్రోత్ సాధించేలా కృషి చేయాలని సీఎం సూచించారు. ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లోని విద్యార్థుల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులను ఐఐటీ, ఐఐఎం వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందే స్థాయికి తీర్చిదిద్దాలని సూచించారు. రాష్ట్రంలో 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు చదువుతున్న హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చడం వల్ల మరింత ప్రయోజనం కలిగే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రంలోని విద్యాసంస్థల నుంచి కనీసం 5 నుంచి 10 శాతం మంది విద్యార్థులు ఉన్నత స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందేలా నాణ్యమైన విద్య అందించడంపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇటువంటి మంచి అంశంపైనా కొన్ని పార్టీలు వివాదం సృష్టిస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకుని ప్రగతి సాధించకూడదన్న ఉద్దేశంతోనే వారు ఈ అంశాన్ని వివాదం చేస్తున్నారని ముఖ్యమంత్రి విమర్శించారు.

**ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఉపాధి కార్యక్రమాలు :** ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందని సంక్షేమ పథకాలలో లీకేజీలు లేకుండా చూస్తూ ఆయా నియోజకవర్గాన్ని ఓ మోడల్ గా అభివృద్ధి చేసేలా అంతా సమిష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. పీ4, ఎంబీకే 10-20 వంటి కార్యక్రమాలను సమర్థంగా వినియోగించుకుంటే ఎస్సీ, ఎస్టీల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయన్నారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతిపై ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఎస్సీ, ఎస్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కాఫీ వంటి వాణిజ్య పంటలు, అటవీ ఉత్పత్తుల ద్వారా గిరిజనుల ఆదాయాలను పెంచే అవకాశాలను వినియోగించుకోవాలని వివరించారు. ఏజెన్సీ ప్రాంతంలో అవకాశాలు లేక కాదు.. అవగాహన లేక మాత్రమే వెనుకబాటుతనం ఉంటోందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అందుబాటులో ఉన్న అవకాశాలపై ప్రజల్లో అవగాహన కల్పించి, వాటిని ఆదాయ వనరులుగా మార్చేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి అన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల హాస్టళ్లలో నెట్‌జీరో విధానాన్ని అమలు చేయాలని... విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, మౌలిక వసతులపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ యువత నైపుణ్యంపై దృష్టి పెట్టి స్థానికంగా ఉద్యోగాలతోపాటు విదేశాల్లోనూ అవకాశాలు దక్కించుకునేలా ప్రయత్నిస్తామన్నారు. గత పాలనలో ఎస్సీఎస్టీ కార్పోరేషన్లను నిర్వీర్యం చేశారని కూటమి ప్రభుత్వం వచ్చాకే వాటిని పునరుద్ధరించామని వివరించారు.

**ఫిర్యాదులపై తక్షణ స్పందన :** ఎస్సీ,ఎస్టీ హాస్టళ్లలో టీచర్లు నివాసం ఉండేలా చూడాలని ఎమ్మెల్యే కొండ్రు మురళి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సీఎం తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వివిధ గ్రామాలు, రహదారులపై హరిజన వాడ అనే పేర్లను మార్చాలంటూ పూతలపట్టు శాసనసభ్యుడు మురళీమోహన్ ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై తక్షణమే చర్యలు చేపడతామని సీఎం స్పష్టం చేశారు. గిరిజనులు ట్రైకార్ రుణాలను పెంచాలని వచ్చిన అభ్యర్థనపైనా సీఎం సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి మంత్రులు డీబీవీ స్వామి, వి.అనిత, జి. సంధ్యారాణి, ఎంపీలు కృష్ణప్రసాద్, దగ్గుమళ్ల ప్రసాద్ సహా రాష్ట్ర వ్యాప్త ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల శాసనసభ్యులు, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## గ్లోబల్ లీడర్లలో మోదీ అత్యంత స్ఫూర్తిదాయకం

మోదీతో భేటీ కావడం తనకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచంలోని పలువురు అగ్రనేతల ప్రసంగాలు విన్నప్పుడు ఆందోళన, అభద్రతా భావం కలుగుతాయని... కానీ ప్రధాని మోదీ మాట్లాడితే ఆయన చెప్పిన దార్శనికతను అనుసరించాలనే నమ్మకం, స్ఫూర్తి కలుగుతాయని వ్యాఖ్యానించారు. విశ్వవేదికపై భారత్ పాత్ర అత్యంత కీలకంగా మారిందని కొనియాడిన బెల్జియం ప్రధాని... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను బెల్జియం ఒక విశ్వసనీయ భాగస్వామిగా చూస్తోందని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య, ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇదే సమయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలు, టారిఫ్‌లపై ఆయన పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఏ క్షణాన ఏ నిర్ణయం తీసుకుంటారో తెలియని అస్థిరత వల్ల ప్రపంచ వాణిజ్యమే ప్రమాదంలో పడుతుందని... స్వేచ్ఛా వాణిజ్యం, బలమైన ద్వైపాక్షిక భాగస్వామ్యాల ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

## మేం సిద్ధం..

వైసీపీ హయాంలో స్థానిక ఎన్నికలు నిర్వహించినప్పుడు చంద్రబాబు భయపడి పారిపోయారని ఎద్దేవా చేసిన ఆయన, ప్రజాస్వామ్యంలో గెలుపోటములను ప్రజల తీర్పు ద్వారానే తేల్చుకోవాల్సి ఉంటుందన్నారు. స్థానిక పోరును ఎదుర్కొనేందుకు తమ పార్టీ అన్ని విధాలా సమరసన్నాహాలతో సిద్ధంగా ఉందని వెల్లడించారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కూటమిగా ఒక్కటైనప్పటికీ, స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు వణుకుతున్నాయని అమర్‌నాథ్ ఎద్దేవా చేశారు. అధికార బలాన్ని ఉపయోగించి స్థానిక సమరాన్ని వాయిదా వేసేందుకు, ఎన్నికల నుంచి తప్పించుకునేందుకు కూటమి నేతలు దిగజారుడు యత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల విఫలంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి మొదలైందని, ఈ స్థానిక ఎన్నికల ఫలితాలతో తమ అసలు రంగు బయటపడుతుందనే భయంతోనే కూటమి నాయకులు జంకుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

## ఇక రాజకీయాలకు గుడ్ బై.. అయ్యన్నపాత్రుడు

నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. "రాజకీయాల నుంచి తప్పుకుంటాను. తర్వాత ఏది చేద్దామన్నా అవకాశం ఉండదు. పదవీకాలం మూడేళ్లు మాత్రమే ఉన్నందున ఈలోపే ఏదో ఒక మంచి పని చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్తున్నాను" అని చెప్పారు. అయ్యన్నపాత్రుడు పలుమార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై, రాష్ట్ర మంత్రిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన వ్యాఖ్యలపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేయనున్న రాష్ట్రపతి

ఈ కార్యక్రమంలో .... ప్రతి అవార్డు గ్రహీతకు సంబంధించిన అద్భుతమైన కృషిని తెలియజేసే లఘు డాక్యుమెంటరీలను కూడా ప్రదర్శిస్తారు. ఉపాధ్యాయ దినోత్సవానికి ముందు రోజున రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఒక సందేశంలో ఆమె ఇలా పేర్కొన్నారు. "ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న మన ఉపాధ్యాయులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. గొప్ప రచయిత, తత్వవేత్త అయిన భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆయన ఒక అసాధారణ ఉపాధ్యాయుడు కూడా. ఈ సందర్భంగా ఆయనకు నా వినయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను. " ఉపాధ్యాయులు తమ మార్గదర్శకత్వం, సలహాల ద్వారా ప్రతిభను పెంపొందించడంలోనూ, వ్యక్తిత్వాన్ని బలోపేతం చేయడంలోనూ కీలక పాత్ర పోషిస్తారని రాష్ట్రపతి అన్నారు. విద్యార్థులను మంచి మనుషులుగా తీర్చిదిద్దడం వారి కర్తవ్యం అని ఆమె చెప్పారు. అంకితభావం, శ్రద్ధ కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులలోని విశిష్ట సామర్థ్యాన్ని గుర్తించి, వారికి స్ఫూర్తిగా నిలుస్తూ, ఉన్నత ప్రమాణాల కోసం కృషి చేసేలా ప్రోత్సహించగలరని ఆమె తెలిపారు. ఉపాధ్యాయులు తమ జ్ఞానాన్ని నిరంతరం నవీకరించుకోవాలని, సాంకేతికతను స్వీకరించాలని, వినూత్న బోధనా పద్ధతులను అవలంబించాలని రాష్ట్రపతి కోరారు. వారు విద్యార్థులలో స్వతంత్ర ఆలోచనను ప్రోత్సహించి, పరిశోధనా స్ఫూర్తిని పెంపొందించాలని సూచించారు.

## 28 జిల్లా పరిషత్‌లు ఏర్పాటు

ప్రస్తుత పాలకవర్గాల ఐదేళ్ల పదవీ కాలం 2026 సెప్టెంబర్ 24తో ముగియనుండటంతో, సెప్టెంబర్ 25 నుండి ఈ కొత్త 28 జిల్లా పరిషత్‌ల వ్యవస్థ అమలులోకి రానుంది. ఈ పునర్వ్యవస్థీకరణ ద్వారా 28 జిల్లాలకు ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ నాయకత్వాన్ని అందించడం కోసం ప్రభుత్వం 15 అదనపు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోస్టులను, అలాగే 15 అదనపు డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోస్టులను మంజూరు చేసింది. కొత్తగా నియమితులయ్యే సీఈఓలకు రూ. 80,910 -- 1,66,680, డిప్యూటీ సీఈఓలకు రూ. 65,360 -- 1,54,980 కాలపరిమితి వేతనాన్ని ఖరారు చేశారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న మినిస్టీరియల్ సపోర్టింగ్ స్టాఫ్‌ను ఆయా జిల్లాల పరిధిలోని మండలాల సంఖ్య, పనిభారానికి తగినట్లుగా 28 జిల్లాలకు హేతుబద్ధీకరించి కేటాయించనున్నారు. ప్రభుత్వ తాజా ఆదేశాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 660 మండలాలు ఇకపై ఆయా జిల్లాల పరిధిలోని కొత్త జిల్లా ప్రజా పరిషత్‌ల పరిపాలన, సమన్వయం పర్యవేక్షణలోకి రానున్నాయి. ఈ పరివర్తన ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్‌తో పాటు జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది.

## గురువే ఆదర్శం..

అమలు చేస్తున్న విద్యా సంస్కరణలను ముఖ్యమంత్రికి వివరించారు. ఏఐ వంటి వ్యవస్థలు వచ్చినా ఉపాధ్యాయుల స్థానాన్ని ఏదీ భర్తీ చేయలేదని. టీచర్ల వద్ద లేని సమాధానం ఏఐ కూడా చెప్పలేదని చంద్రబాబు అన్నారు. సాంకేతికతతో పాటు విద్యార్థుల్లో విలువలు, సంస్కృతి, దేశభక్తి, ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందించాలని సూచించారు. పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై మరింత పెరిగిందన్నారు. విద్య కేవలం థియరీకి పరిమితం కాకూడదని, విద్యార్థులు బయటకు వెళ్లి అనుభవపూర్వకంగా నేర్చుకునేలా అవకాశాలు కల్పించాలని సూచించారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యా విధానం ఉండాలన్నదే తన ఆలోచనగా వెల్లడించారు. భవిష్యత్తును ముందుగానే ఊహించి నిర్ణయాలు తీసుకోవడం వల్లే ఐటీ విప్లవాన్ని అందిపుచ్చుకున్నామని సీఎం చెప్పారు. పాలనా సంస్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలు తెలుగు వారిని అగ్రస్థానంలో నిలిపాయని పేర్కొన్నారు. వచ్చే 10-15 ఏళ్లలో విభిన్నమైన భారతదేశాన్ని చూడబోతున్నామని అన్నారు.

**2027 నాటికి సంపూర్ణ అక్షరాస్యత :** ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలలను ప్రత్యేక బ్రాండ్‌గా తీర్చిదిద్దాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.చదువుకునే వయసులో ప్రతి విద్యార్థి బడిలో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివేలా ప్రోత్సహించాలని, ఆవిష్కరణలు, సృజనాత్మకత, కష్టాలను ఎదుర్కొనే తత్వాన్ని వారిలో పెంచాలని సూచించారు. ఏడో తరగతి చదివే విద్యార్థులు సైతం ఏఐలో ప్రావీణ్యం సాధించేలా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రతి పాఠశాలా మోడల్ స్కూల్‌గా మారితే కుటుంబాలు, గ్రామాలు, చివరకు దేశం మారుతుందని చెప్పారు. విద్యార్థులను నాయకత్వ లక్షణాలతో తీర్చిదిద్దాలని కోరారు. క్రీడలు, ప్రకృతితో విద్యార్థులను అనుసంధానం చేయాలని, ప్రతి శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. 2027 నాటికి రాష్ట్రంలో వంద శాతం అక్షరాస్యత సాధించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం తెలిపారు. క్లిక్కర్, ఏఐ ట్యూటర్ వంటి సాంకేతికతలను ఉపయోగించి బోధనలో మార్పులు తీసుకొస్తున్నామని చెప్పారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటే.. ఆంధ్రప్రదేశ్ దేశంలో నంబర్ వన్‌గా ఉండాలని ఆకాంక్షించారు. ఆ లక్ష్యానికి పునాది పాఠశాలల్లోనే పడాలని, దాన్ని సాధించేది ఉపాధ్యాయులేనని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఉపాధ్యాయుల నియామకాలు అవసరమనే ఆలోచనతో తమ హయాంలోనే డీఎస్సీ నోటిఫికేషన్లు ఇచ్చామని చంద్రబాబు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకంపైనే చేశామని చెప్పారు. నియామకాలను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు 350కి పైగా పిటిషన్లు వేసినా వాటన్నింటినీ అధిగమించి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఉపాధ్యాయుల ప్రతిభే వారికి కొలమానంగా ఉండేలా కౌన్సెలింగ్ ప్రక్రియను తీసుకొచ్చామని చెప్పారు. ఇందుకోసం ప్రత్యేక చట్టం తీసుకొచ్చామని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో మహిళల భాగస్వామ్యం పెంచేందుకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని చెప్పారు.

**సవాళ్లను సమర్థంగా ఎదుర్కొందాం :** టెక్నాలజీతో ఉపాధ్యాయులకు కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయన్నారు. టీచింగ్ ప్రొఫెషన్ పూర్తిగా మారిపోయిందని ఆయన అన్నారు. గతంలో దండనతో అయినా పాఠాలు నేర్పించేవారని ఇప్పుడు కనీసం తిట్టినా ఇబ్బందులు ఎదురవుతున్నాయని సీఎం వ్యాఖ్యానించారు. సున్నిత మైన పరిస్థితుల మధ్య ఉపాధ్యాయులు వివేకంతో ఆలోచన చేసి వ్యవహారాన్ని చక్కబెట్టాలని అన్నారు. మానసిక బలహీనతతో తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారని.. సామాజిక మాధ్యమాల ప్రభావంతో చెడు అలవాట్లకు బానిస అవుతున్నారని ఈ పరిస్థితులు ఆవేదన కలిగిస్తున్నాయని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు ఈ తీరుకు అద్దం పడుతున్నాయన్నారు. పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ప్రిన్సిపల్ ను చంపేశారని, విజయనగరంలో ఓ పిల్లాడు తల్లినే హత్యచేశాడని అన్నారు. విశాఖలో టీచర్ ఓ దెబ్బ కొట్టగానే 6 ఏళ్ల బాబు షాక్ తో ప్రాణాలు విడిచాడని గతంలో ఈ తరహా ఘటనలు ఎప్పుడూ చూడలేదన్నారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో విద్యాబోధన సవాళ్లతో కూడిన అంశంగా మారిపోయిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. దీనికి పరిష్కారంగా ఆధ్యాత్మికతను, యోగా, ధ్యానం లాంటి ఉత్తమ పద్ధతుల్ని అలవాటు చేయాలని సీఎం పిలుపునిచ్చారు.

**ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వరాలు :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సీఎం పలు వరాలు ప్రకటించారు. 12వ పీఆర్సీ నియామకానికి అంగీకారం తెలిపామని చెప్పారు. రెండు డీఏలను అక్టోబరు నుంచి ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. 2022 సరెండర్ లీవ్ మొత్తాన్ని సంక్రాంతికి ఉద్యోగుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. పోలీసులకు ఈ దసరాకు అదనపు సరెండర్ లీవ్ ఇస్తామన్నారు. పెన్షనర్లకు అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్‌ను 10-15 శాతం పెంచుతున్నట్లు ప్రకటించారు. ఎంప్లాయీస్ హెల్త్ ఇన్సూరెన్స్ మొత్తాన్ని ప్రతి నెలా జమ చేసేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యల్ని కలుపుకుని వెళ్లాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. గతంలో ఉద్యోగులకు ప్రతీ నెలా మొదటి తేదీన జీతాలు అందేవి కావని, ఇప్పుడు ఆ ఇబ్బందులు లేకుండా చేశామని అన్నారు. గత పాలకులు ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద క్యూలో నిలబెట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఎప్పుడూ గౌరవం ఇస్తుందని స్పష్టం చేశారు. భారతీయ సంస్కృతి ప్రపంచంలోనే అత్యుత్తమం అని సీఎం అన్నారు. విలువలను , సంస్కృతి, సంప్రదాయాలు, దేశభక్తి, ప్రకృతి పట్ల ప్రేమను విద్యలో భాగం చేయాలని సూచించారు. జీవితాంతం నేర్చుకునే విధానాన్ని అలవాటు చేసుకోవాలని చెప్పారు. భారత్ మళ్లీ విశ్వగురు స్థానానికి రావాలంటే అది ఉపాధ్యాయుల వల్లే సాధ్యమని... విద్యార్థులను భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దాలని సీఎం ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

**ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం :** రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 175 మంది ఉపాధ్యాయులను ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సత్కరించారు. వారికి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. అవార్డు సాధించిన దివ్యాంగ ఉపాధ్యాయుడు ఎం.పద్మనాభం ను సత్కరించేందుకు ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి స్వయంగా వేదిక దిగివెళ్లారు. ఆయనను సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్, ఎమ్మెల్సీ వర్లరామయ్య,ఎంపీ కేశినేని శివనాథ్ సహా విద్యాశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# 2029 నాటికి మరో మూడు డీఎస్సీలు

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మెగా డీఎస్సీ ఫైలుపైనే తొలి సంతకం చేశారని, ఇచ్చిన మాటకు కట్టుబడి 16,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టామని తెలిపారు. "సీబీఎన్ అంటే డీఎస్సీ, డీఎస్సీ అంటే సీబీఎన్" అని అభివర్ణించిన లోకేశ్, చంద్రబాబు నాయకత్వంలో గతంలో 14 డీఎస్సీల ద్వారా సుమారు రెండు లక్షల మంది ఉపాధ్యాయులను నియమించిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. పని చేసేవాళ్లకే రాళ్ల దెబ్బలు తగులుతాయని, ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని వారు తనపై విమర్శలు చేస్తున్నా పట్టించుకోనని అన్నారు. "ఓటమిని అంగీకరించడం అనేది నా డిక్షనరీలో లేదు. చిన్న చిన్న స్పీడ్ బ్రేకర్లు వస్తుంటాయి. కానీ నా లక్ష్యం ఒక్కటే.. అంగన్‌వాడీ నుంచి పీజీ వరకు 'ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్'ను ప్రపంచంలోనే నెంబర్ వన్ చేయడం" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ఖాళీగా ఉన్న యూనివర్సిటీ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీపైనా మంత్రి కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేసి, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు కొత్త జవసత్వాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

**గత ప్రభుత్వానికి, ప్రజా ప్రభుత్వానికి తేడా ఇదే..** గత ప్రభుత్వం తీసుకొచ్చిన వివాదాస్పద జీవో 117 కారణంగా సుమారు 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను వీడి ప్రైవేటుకు వెళ్లారని లోకేశ్ ఆరోపించారు. తమ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ జీవోను రద్దు చేసిందని, ఉపాధ్యాయ సంఘాలు, ప్రజాప్రతినిధులతో చర్చించి 'మోడల్ ప్రైమరీ స్కూల్' వ్యవస్థను తీసుకొచ్చామని వివరించారు. దీని ఫలితంగా ఈ ఏడాది ఏకంగా 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ బడుల్లో చేరారని, ఈ ఘనత పూర్తిగా ఉపాధ్యాయులదేనని ప్రశంసించారు. ఉపాధ్యాయుల సర్వీస్ విషయాల్లో పారదర్శకత కోసం 'లీప్ యాప్'ను తీసుకొచ్చామని, బదిలీల ప్రక్రియను కూడా పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు.

**ప్రతి విద్యార్థి ప్రాణం విలువైందే..** ఈ సందర్భంగా ఇటీవల జరిగిన ఓ విషాదకర ఘటనను ప్రస్తావిస్తూ లోకేశ్ భావోద్వేగానికి గురయ్యారు. పేరెంట్-టీచర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి పక్కన కూర్చుని మాట్లాడిన ఓ విద్యార్థిని రెండు రోజులకే ఆత్మహత్య చేసుకోవడం తనను, ముఖ్యమంత్రిని తీవ్రంగా కలచివేసిందని అన్నారు. "ప్రతి బిడ్డ ముఖ్యమే, ప్రతి ప్రాణం విలువైందే (ఎవ్రీ చైల్డ్ మ్యాటర్స్, ఎవ్రీ లైఫ్ మ్యాటర్స్). పిల్లల్లో ఏ చిన్న మార్పు కనిపించినా ఉపాధ్యాయులు గమనించాలి. వారిలో మానసిక స్థైర్యాన్ని, ఒత్తిడిని తట్టుకునే శక్తిని పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని పిలుపునిచ్చారు. ఇందుకోసం త్వరలోనే ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు. ఫెయిల్ (ఖీూ×ూ) అంటే 'ఫస్ట్ అటెంప్ట్ ఇన్ లెర్నింగ్' అని పిల్లలకు నేర్పించాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యారంగంపై చూపిస్తున్న శ్రద్ధను వివరిస్తూ, మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి, నాణ్యత పెంచాలని ఆదేశించారని గుర్తుచేశారు. ఆయన స్ఫూర్తితోనే నాణ్యమైన బియ్యాన్ని అందిస్తున్నామన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం, సావిత్రిబాయి పూలే వంటి మహనీయులను ఉదాహరణగా చూపుతూ, ఒక ఉపాధ్యాయుడు తలచుకుంటే అద్భుతాలు సృష్టించగలడని, విద్యార్థుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దగలడని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సింగపూర్, ఫిన్లాండ్ వంటి దేశాలకు విద్యా పర్యటనలకు పంపి, అక్కడి ఉత్తమ విధానాలను ఇక్కడ అమలు చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.

## పే-రివిజన్ కమిషన్ నియమిస్తాం...

క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను వచ్చే ఏడాది జనవరి నుంచి ఇచ్చేందుకు నిర్ణయించారు. దీంట్లో భాగంగా 70 ఏళ్లు దాటిన వారికి 10 శాతం, 75 ఏళ్లు దాటిని వారికి 15 శాతం మేర అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ వర్తింప చేయనున్నారు. ఇక ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను స్ట్రీమ్ లైన్ చేస్తూ వచ్చే నెల నుంచే ఏ నెలకు ఆ నెల ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్‌కు చెల్లింపులు జరపాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల కోసం తీసుకున్న ఈ నిర్ణయాలతో ఏటా రూ.2,880 కోట్లు ప్రభుత్వానికి ఖర్చు కానుంది.

**రూ.30 వేల కోట్లకు పైగా పెండింగ్ బకాయిలు చెల్లించాం :** ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..." మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలి. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా... గత రెండేళ్ల కాలంలో ఒకటో తేదీన క్రమం తప్పకుండా జీతాలు ఇస్తున్నాం.. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు ఇస్తున్నాం. 11 వేల మంది సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్ వర్తింపచేశాం. ఉద్యోగులకు సంబంధించి ఉన్న పెండింగ్ బిల్లుల్లో ఇప్పటి వరకు రూ.30,849 కోట్లు క్లియర్ చేశాం. గత ప్రభుత్వం ఇష్టానుసారంగా వడ్డీలకు అప్పులు తెచ్చింది. ఆర్థిక సంస్థలతో చర్చించి రూ.1.50 లక్షల కోట్ల మేర అప్పులపై భారీగా ఉన్న వడ్డీలను రీ షెడ్యూల్ చేసి తగ్గించుకోగలిగాం. ప్రస్తుతం సరాసరి 9.1 శాతం వడ్డీని ప్రభుత్వం అప్పులపై చెల్లిస్తోంది. ఈ భారాన్ని ఇంకా తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం. విధ్వంసమైన వ్యవస్థలను నెమ్మదిగా గాడిన పెడుతున్నాం. గత పాలకులు ఉద్యోగులను దగ్గరకే రానీయలేదు. రివర్స్ పీఆర్సీ ఇచ్చారు... అలాంటి పరిస్థితులు ఉద్యోగులు మరిచిపోవద్దు. గత ప్రభుత్వం రిటైరైన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్‌ను కూడా పెండింగులో పెట్టింది. ఉద్యోగులను అవమానించేలా వాలంటరీలతో కరపత్రాలు పంపిణీ చేయించారు.. హోర్డింగులు పెట్టించారు... పేపర్లో ప్రకటనలు ఇచ్చారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మధ్యవర్తులతోనే మాట్లాడే పరిస్థితి నాడు ఉండేది. సమస్యల పరిష్కారం కోసం నాటి సీఎం కాళ్లు పట్టుకోవాలని అప్పుడు మంత్రులుగా ఉన్న వారు కామెంట్లు చేశారు... అవమానించారు. మంచికి చెడుకు ఉన్న వ్యత్యాసాన్ని ఉద్యోగులందరూ గుర్తించాలి. మేం ఉద్యోగులను గౌరవిస్తున్నాం... సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధితో ఉన్నాం. రిటైర్డ్ ఉద్యోగులు ఇబ్బందులు పడకూడదని వారి సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిచ్చాం. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ సానుకూలంగా ఉంటాం. ఆర్థిక వెసులుబాటు ఉంటే ఉద్యోగులకు సంబంధించిన ప్రతి సమస్యను పరిష్కరిస్తాం. 2014లో నాడు విభజన తర్వాత ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద పీట వేశాం. విభజనకు వ్యతిరేకంగా పోరాడింది ఉద్యోగులే. వారిని గౌరవించాలని.. ఇబ్బందులు వస్తాయని తెలిసినా... 43 శాతం ఫిట్మెంట్ ఇచ్చాం. ఉద్యోగులు వారి సమస్యల గురించి.. యూనియన్ల కోసం పని చేస్తారు. నేను రాష్ట్రం కోసం... ప్రజల కోసం ఆలోచించాలి. ఇందులో ఉద్యోగులూ భాగమే."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**గత పాలకుల నిర్వాకం వల్ల పెళ్లిళ్లను వాయిదా వేసుకున్నాం: ఉద్యోగులు :** ఉద్యోగుల పెండింగ్ సమస్యలను.. డిమాండ్లను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రకటనపై సమావేశానికి హాజరైన ఉద్యోగ సంఘాల నేతల హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యల పట్ల సానుకూలత కనబరిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో పీఎఫ్ లోన్లను కూడా ఇవ్వకుండా వేధించడం వల్ల పెళ్లిళ్లను కూడా వాయిదా వేసుకున్న పరిస్థితులు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. రిటైర్మెంట్ ఉద్యోగులకు మేలు చేసేలా ఉన్న అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను గత ప్రభుత్వం రద్దు చేసింది. దాన్ని కూటమి ప్రభుత్వం పునరుద్ధరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల్లోని ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సును పెంచినందుకూ కృతజ్ఞతలు తెలియచేశారు. రాష్ట్రానికున్న ఆర్థిక ఇబ్బందులను తాము అర్థం చేసుకున్నామని... రాష్ట్రాభివృద్ధికి, ప్రభుత్వానికి తమ వైపు నుంచి పూర్తి సహకారాన్ని అందిస్తామని ఉద్యోగులు వెల్లడించారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

ఆదివారం, సెప్టెంబర్ 06, 2026




# ఉపాధ్యాయులే విద్యార్థుల వ్యక్తిత్వానికి మార్గదర్శకులు

**విద్యార్థులందరినీ ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దాలి**

**ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధతో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి**

**మార్కులకే పరిమితం కాకుండా విలువల విద్య అందించాలి**

**ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఎం నవీన్**

**జెడ్పీ కన్వెన్షన్ హాల్లో జిల్లా స్థాయి వేడుకలు ఘనంగా నిర్వహణ**





ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించ డమే కాకుండా విద్యార్థుల్లో విలువలు, మానవీయత, ఆత్మవిశ్వాసం, దేశభక్తి వంటి సుగుణాలను పెంపొందించి, వారిని బాధ్యతాయుత పౌరులు గా తీర్చిదిద్దాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఎం నవీన్ పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచి, 10వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు.శనివా రం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిష త్ కన్వెన్షన్ హాల్లో జిల్లా స్థాయి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని భారత రత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ నేపథ్యంలో జిల్లాలో విద్యాభివృద్ధికి ఉత్తమ సేవలు అందించిన 39 మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ తల్లి, తండ్రి, గురువు ప్రతి వ్యక్తి జీవితంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థుల నిర్మాణాత్మక దశలో ఉపాధ్యాయుల ప్రవర్తన, మాటతీరు, వ్యవహార శైలి, క్రమశిక్షణ, బోధనా విధానం వంటి ప్రతి అంశాన్ని విద్యార్థులు నిశితంగా గమనిస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు చేసే ప్రతి పని విద్యార్థులకు ఒక మార్గదర్శకంగా నిలుస్తుందని, అందువల్ల ఉపాధ్యాయులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతిభావంతులైన విద్యార్థులతో పాటు వెనుకబడిన విద్యార్థులూ మన బాధ్యతే అని స్పష్టం చేశారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థిని ఎలా ప్రోత్సహిస్తారో, తక్కువ మార్కులు సాధించిన లేదా చదువులో వెనుకబడిన విద్యార్థిపైనా అదే స్థాయిలో వ్యక్తిగత శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ప్రత్యేక అవసరాలు ఉంటాయని, వాటిని గుర్తించి తగిన విధంగా బోధించడం ఉపాధ్యాయుల బాధ్యత అని పేర్కొన్నారు.ప్రస్తుత కాలంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా విస్తృతమైన సమాచారాన్ని పొందగలుగుతున్నప్పటికీ, విద్యార్థి ఎందుకు ప్రశ్న అడుగుతున్నాడు, అతనికి ఏం అవసరం, అతని బలాలు–బలహీనతలు ఏమిటి అనే విషయాలను గుర్తించి ఆత్మవిశ్వాసాన్ని నింపగలిగేది ఉపాధ్యాయుడు మాత్రమేనని అన్నారు. విద్యార్థులకు కేవలం సమాచారాన్ని అందించడం కాకుండా స్ఫూర్తిని, విలువలను, మానవీయ దృక్పథాన్ని నేర్పించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న మౌలిక, డిజిటల్ సౌకర్యాలను సమర్థవంతంగా వినియోగించుకుని బోధనా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. కృత్రిమ మేధస్సు సహా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధన అందించాలని కోరారు. తెలుగు భాష పరిరక్షణకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఇన్‌చార్జ్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు తెలుగు భాషను సరిగ్గా మాట్లాడటం, చదవడం, రాయడం నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికే నిర్దేశించిన 10వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యాన్ని సాధించేందుకు ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించాలంటే ప్రతిభావంతులైన విద్యార్థులతో పాటు చదువులో వెనుకబడిన చివరి విద్యార్థిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి, అతనిని ఉత్తీర్ణుడిగా తీర్చిదిద్దాలని సూచించారు. వచ్చే ఏడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు మరింత ప్రోత్సాహం, గుర్తింపు కల్పించాలని కోరారు.

సైకిల్‌పై జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్.. కాలుష్య రహిత దినానికి ప్రోత్సాహంస్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా యంత్రాంగం ప్రతి శనివారాన్ని కాలుష్య రహిత దినంగా పాటిస్తున్న నేపథ్యంలో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఎం నవీన్ సైకిల్‌పై ప్రయాణించి జెడ్పీలో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ సైక్లింగ్‌ను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీఈవో యువి సుబ్బారావు, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ నాని, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, డిప్యూటీ డీఈవోలు శేఖర్ సింగ్, కే రవి కుమార్, ఏడి ఎం విద్యాలత, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కే విజయ కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వ అభివృద్ధి-సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**గుండుపాలెంలో బూత్ నంబర్లు 181, 182 పరిధిలో ఉత్సాహంగా ఇంటింటి ప్రచారం**

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ బందరు మండలం గుండుపాలెం పంచాయతీ పరిధిలోని బూత్ నంబర్లు 181, 182ల లో శనివారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పాల్గొని, గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభు త్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను, వాటి వల్ల ప్రజలకు చేకూరుతున్న ప్రయోజనాలను వివరించారు.

కరపత్రాల పంపిణీ: ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృ ద్ధి- సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను స్థానికులకు అందజేశారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం: అభివృద్ధి, సంక్షేమాలను సమాంతరంగా తీసుకెళ్తూ కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని నాయకులు పేర్కొన్నారు.

సమస్యల సేకరణ: ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజల సమస్యలు, అభిప్రాయాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.

కార్యకర్తలకు పిలుపు: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా టీడీపీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో నిరంతరం కృషి చేయాలని గోపు సత్యనారాయణ సూచించారు."ప్రజల వద్దకే ప్రభుత్వం – ప్రజలతోనే పార్టీ" అనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి గుండుపాలెం గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభిం చింది. ఈ కార్యక్రమంలో బందరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ తలారి సోమశేఖర్, తూమాటి బసవ శంక ర్ రావు, వీరమాచినేని నరసింహారావు, వడ్లమూడి వేణు, వడ్లమూడి రాజేష్, తిరుమలశెట్టి ఫరీదు, తిరుమలశెట్టి ప్రసాద్, వేమూరి గణేష్ తదితర నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురువులే సమాజ నిర్మాణానికి మార్గదర్శకులు

**విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను**





జగ్గయ్యపేట, ప్రజాభూమి

గురువులే సమాజ నిర్మాణానికి మార్గ దర్శకులని విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను అన్నారు.జగ్గయ్యపేట పట్టణంలోని విశ్వభారతి కాలేజీలో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సతీమణి , విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని, తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు మంచి మార్గాన్ని చూపించే గురువుల సేవలు చిరస్మరణీయమని అన్నారు.గురువులను గౌరవించడం మన సంస్కృతిలో భాగమని, సమాజ అభివృద్ధికి తమ జీవితాలను అంకితం చేస్తున్న ఉపాధ్యాయుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించాలని విమల భాను అన్నారు. అనంతరం కళాశాల అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.



# అగ్నిప్రమాద బాధితులకు జనసేన సహాయం

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

అగ్నిప్రమాద బాధితులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో సహాయం అందచేశారు. చల్లపల్లి పడమర వైపు నివసించే గొరిపర్తి శ్రీనివాసరావు పూరిల్లు ఇటీవల అగ్నిప్రమాదంలో కాలిపోయింది. బాధిత కుటుంబానికి నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ చేతుల మీదుగా ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ నూతన బీరువాను అందచేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, పీఏసీఎస్ చైర్మన్లు బొందలపాటి వీరబాబు, యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ కోలపల్లి శ్రీవర్ష, జనసేన పార్టీ నాయకులు అడపా రాంబాబు, తోట మురళీకృష్ణ, అనుమకొండ పూర్ణ చంద్రశేఖరరావు, బుల్లా కిషోర్, పసుపులేటి రవికుమార్, రాయవరపు నాంచారయ్య, పెనుమత్స కృష్ణ, ఉరిమి మణికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా గ్రామసభలు నిర్వహిస్తాం



**గురువారం నుండి గ్రామసభలు జిల్లాలోని 491 పంచాయతీలో ప్రారంభం**

**జాబితాలోని ఎస్సీ ఎస్టీ బీసీ ఓటర్ల పై బహిరంగ విచారణ**

**సభల నిర్వహణకు 90 మంది ప్రత్యేక అధికారుల నియామకం**

**జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి**

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

జిల్లాలో 491 పంచాయతీల్లో నాలుగు రోజులపాటు గ్రామసభలు నిర్వహించడం జరుగుతోందని జిల్లా పంచాయతీ అధికారి ఎం ధనలక్ష్మి తెలిపారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ బీసీ ఓటర్లను గుర్తించేందుకు ఈ సభలు నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలోని 40091 పంచాయతీల్లో 9,98,056 మంది మొత్తం ఓటర్లు ఉన్నారని తెలిపారు.వీరిలో 4,84,802 మంది పురుషులు, 5,13,230 మంది మహిళలు 24 మంది ట్రాన్స్ జెండర్ లో ఉన్నారన్నారు. వీరిలో ఎస్సీ, ఎస్టీ బీసీ ఓటర్లను గ్రామసభల్లో ప్రత్యేకంగా గుర్తిస్తున్నామన్నారు. ఈ గ్రామ సభలో నిర్వహణకు 90 మంది ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. జిల్లావ్యాప్తంగా 497 పంచాయతీలు ఉంటే వాటిలో 6 పంచాయతీలు కోర్టు వివాదాల్లో ఉన్నాయన్నారు. మిగిలిన 491 పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఓటర్ల తుది జాబితా ఈనెల 7న ప్రకటిస్తామన్నారు. గ్రామపంచాయతీలో ఎన్నికలకు రంగం సిద్ధం చేస్తున్నామన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 4,924 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. మొదటి దశలో పంచాయతీ సర్పంచులు వార్డు మెంబర్ల పదవులకు పోటీ చేసేవారి నామినేషన్లు స్వీకరించేందుకు గెజిటెడ్ అధికారులను నియమిస్తున్నామన్నారు. రెండో దశలో ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ ఉపాధ్యాయులను నియమిస్తున్నామన్నారు.

# సమాజ అభ్యున్నతిలో ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

సమాజ అభ్యున్నతిలో ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ ఇన్చార్జ్ విక్కు ర్తి వెంకట శ్రీనివాస్ అన్నారు. అవనిగడ్డ లోని రాష్ట్ర ప్రభు త్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం దివి యూనిట్ భవనంలో శనివారం సంఘ అధ్యక్షులు భూపతి భాస్కరరావు అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విక్కుర్తి శ్రీనివాస్ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొల్లూరు కృష్ణ మూర్తి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కొల్లూరు శ్రీనివాసరావు 42వేల రూపాయలపైగా విలువ కలిగిన మైక్ సెట్ ను సంఘ భవనానికి అందజేశారు.ఈ సందర్భంగా విక్కుర్తి మాట్లా డుతూ.... చిన్న కుటుంబంలో జన్మించిన సర్వేపల్లి రాధాకృష్ణ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ అంచలంచలుగా ఉన్నత స్థాయికి ఎదిగిన తీరు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దివిసీమ ఉపాధ్యాయులను తయారు చేసే పరిశ్రమ అని కొనియాడారు.ఎంతోమంది ఉపాధ్యాయులను తయారు చేసిన ఘనత అవనిగడ్డకు చెందుతుందని అన్నారు. ఎంతోమందిని డాక్టర్లు,ఇంజనీర్లు మరి ఎంతో మంది ఉన్నత స్థాయి అధికారులను తీర్చిదిద్దిన ఘనత ఉపాధ్యాయులకు చెందు తుందన్నారు. తల్లిదండ్రుల తరువాత పిల్లలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన మోర్ల వెంకటేశ్వర్లు, మైక్ దాత కొల్లూరు శ్రీనివా సరావు, ఇటీవల రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులు తుంగల చంద్రశేఖర్, సనకా బాభృవాహనరావు లతో పాటు అతిథిగా పాల్గొన్న విక్కుర్తిని సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో భవన నిర్మాణ శాశ్వత కమిటీ గౌరవ అధ్యక్షులు కాశీభొట్ల నాగేశ్వరరావు, సంఘ కార్యదర్శి బొప్పన విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులు వడ్లమూడి సాగరరావు, ట్రెజరర్ బడే దానారావు లతో పాటు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమక్షంలోనే రీసర్వే నిర్వహించాలి




ప్రజాభూమి ప్రతినిధి,ఇబ్రహీంపట్నం;

భూముల్లో నిర్వహిస్తున్న రీసర్వేల్లో రైతులను భాగస్వాములను చేసేలా ముందుగానే సమాచారం అందించి వారి సమక్షంలోనే సర్వే నిర్వహిం చాలని, ఈ కేవైసీ తప్పనిసరిగా నమోదు చేయాలని రాష్ట్ర సర్వే, సెటిల్మెంట్ అండ్ లాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ అన్నారు. శనివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నం మండలం గుంటుపల్లి గ్రామంలో నిర్వహి స్తున్న రీ సర్వే కార్యక్రమాన్ని ఆయన జిల్లా రెవిన్యూ, సర్వే అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతుల సమక్షంలో సర్వే జరగడంతో అయన హర్షం వ్యక్తం చేశారు. రీసర్వే లో తప్పులు పునరావృతం కాకుండా పారదర్శకత ఉండేందుకు రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. సర్వే మొదలు పెట్టేరోజున తప్పనిసరిగా సంబంధిత రైతు లేదా కుటుంబసభ్యులు క్షేత్ర స్థాయిలో ఉండా లని, సర్వే పూర్తయిన తరువాత డాక్యుమెంట్ వెరిఫికేషన్ ద్వారా సరిహద్దుల నిర్ణయం రైతు సమక్షంలోనే నిర్వహించాలన్నారు. రైతు చేతికి సరైన కొలతలతో కూడిన పట్టాదారు పాసుపుస్తకం అందజేసే వరకూ సమాచారం తప్పని సరిగా అందించేలా చూడాలని జిల్లా సర్వే అధికారి వై మోహన్ రావు ను ఆదేశించారు ఈ సందర్భంగా డైరెక్టర్ కుర్మనాథ్ మాట్లాడుతూ. ప్రస్తుతం రాష్ట్రా వ్యాప్తంగా జరుగుతున్నా రీసర్వే లో తప్పులు పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో భూ సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు రైతుల సమక్షంలోనే రీసర్వే నిర్వహించే విధంగా రీసర్వే 2.0 నిర్వహిస్తున్నామన్నారు. రీసర్వే నిర్వహించిన తరువాత నోటీసు రూపంలో రైతు చూపించిన భూ హద్దుల ప్రకారం భూ వివరాలను తెలియజేయడం, డాక్యుమెంట్లతో సరిపోల్చుకుని నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. ఈ కేవైసీ చేయించడం ద్వారా రైతు సమక్షంలో సర్వే నిర్వహించడంతో పాటు రైతులకు అన్ని విధాలా సమాచారం అందిస్తూ ఎక్కడా రైతులు ఇబ్బంది పడకుండా చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వ హిస్తున్న రీసర్వేల్లో ఫేజ్-1లో 628, ఫేజ్-2 లో 748, ఫేజ్-3 లో 729, ఫేజ్-4 లో 1645 గ్రామాల్లో నిర్వహిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 2,800 బృందలతో అత్యాధునిక రోవర్స్ తో సర్వే నిర్వహించడం జరుగుతున్నదన్నారు. క్షేత్ర స్థాయిలో భూవివరాలు, డాక్యు మెంట్ పరంగా గల వివరాలను రైతుల సమక్షం లోనే సరిపోల్చుతూ ఇకముందు ఎటు వంటి భూ వివాదాలకు తావులేకుండా రైతులు సంతృప్తి చెందే విధంగా రీసర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఫేజ్-5 లో రాష్ట్ర వ్యాప్తంగా 1, 343 గ్రామాలలో రైతులతో కలిసిమెలిసి క్షేత్రస్థాయిలో రీసర్వే నిర్వహిస్తున్నామన్నామని, రైతులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. క్షేత్ర స్థాయిలో సమస్యలెదురైతే తక్షణ పరిష్కారం చేసే విధంగా కార్యాచరణ రూపొందించినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ విధానాల పరంగా 2027 మా ర్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దేందుకు తమ సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. జిల్లా సర్వే అధికారి వై మోహన్ రావు,తహసీల్దార్ రిబ్ కా, గుంటుపల్లి గ్రామ సర్వేయర్లు దత్త, శ్యామ్ సన్, రెవెన్యూ, సర్వే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

ఆదివారం 6 సెప్టెంబరు 2026

## ఏలూరు ఫైర్‌స్టేషన్‌కు రూ.80 లక్షలతో నూతన వాటర్ బ్రౌజర్



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

అత్యవసర సమయాల్లో ప్రజలకు మరింత వేగంగా అగ్నిమాపక సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని టీడీపీ జిల్లా అధ్యక్షులు,ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు.15వ ఆర్థిక సంఘం నిధులు రూ.80 లక్షలతో కొనుగోలు చేసిన నూతన వాటర్ బ్రౌజర్‌ను శుక్రవారం ఏలూరు అగ్నిమాపక కేంద్రంలో ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఏలూరు జిల్లాలోని ఆరు అగ్నిమాపక కేంద్రాలకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు.ఏలూరు ఫైర్‌స్టేషన్‌లో ఇప్పటికే రెండు వాహనాలు ఉండగా, తాజాగా మరో వాహనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు.కార్యక్రమంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ ఏవి శంకరరావు, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ వి. రామకృష్ణ,టీడీపీ నాయకులు ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన లక్ష్యం: రెడ్డి అప్పలనాయుడు



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

13వ డివిజన్‌లోని పోణంగి రోడ్డులో విఎన్ఆర్ గ్రాండ్ సిటీ వద్ద జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు శనివారం ప్రారంభించారు.డివిజన్ ఇన్‌చార్జి కోయ సత్యనారాయణ (సత్తిబాబు) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రజలతో నిత్యం మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు.స్థానిక ప్రజలు తమ సమస్యలను నూతన కార్యాలయం ద్వారా పార్టీ నాయకుల దృష్టికి తీసుకురా వచ్చని, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా కూటమి నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ ప్రజా సేవకు ప్రతి జనసైనికుడు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా, నగర నాయకులు,స్థానిక నాయకులు,జనసైనికులు, వీర మహిళలు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలి

### –"చలో ఏలూరు" కార్యక్రమానికి మాల మహాసేన పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ఆయన చరిత్రను వక్రీకరించేలా మాట్లాడుతున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ "చలో ఏలూరు" శాంతియుత నిరసన కార్యక్రమానికి మాల మహాసేన జాతీయ అధ్యక్షులు ఆలగ రవికుమార్ పిలుపునిచ్చారు.మాల మహాసేన జాతీయ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ చరిత్రను అవమానించేలా ప్రచురించిన పుస్తకాన్ని తక్షణమే నిషేధించాలని, సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలు,పట్టణాలు, గ్రామాల నుంచి పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేయాలని పిలుపునిచ్చారు.జాతీయ నాయకుల పట్ల, మరణించిన మహనీయుల పట్ల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకోకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఆలగ రవికుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎరికపాటి విజయ్, తోట రాజు మాల మహాసేన సభ్యులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలామ్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.




ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వి.ఆర్.పురంలో గల అబ్దుల్ కలామ్ స్కూల్లో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో స్కూల్ కరెస్పాండంట్ ఎం.డి.సాదత్ డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుప్పెడు బాధ గుండెల్లో ఉన్నా గుప్పెడు పూలు తరగతి గదిలో చల్లే ఉపాధ్యాయులందరికీ హృదయ పూర్వక ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5 వ తేదీన మన దేశ రెండవ రాష్ట్రపతి, గొప్ప విద్యావేత్త, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని జరుపుకుంటున్నామనీ గురువుల ప్రాముఖ్యతను సమాజానికి తెలియచేయడానికి ఈ రోజు ఎంతగానో దోహదపడుతుందని, తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే ఆ జన్మకు ఒక సార్థకతను, మంచి మార్గాన్ని చూపేవాడు గురువని అక్షరాలు నేర్పడం మాత్రమే కాకుండా జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను ఎలా ఎదుర్కో వాలో గురువులు మనకు నేర్పుతారని, వారు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా మనలో మం చి నైతిక విలువలను క్రమశిక్షణ ను పెంపొందిస్తారని అని అన్నారు. ఒక విద్యార్థి భవిష్యత్తుకు బాటలు వేసే శిల్పి గురువని అలాంటి మహోన్నతులైన గురువులందరికీ కృతజ్ఞతలు చెప్పడానికి ఈ ఒక్క రోజు సరిపోదని అయినప్పటికీ ఈ ప్రత్యేకమైన రోజున మన గురువుల పట్ల మనకున్న గౌరవాన్ని చాటుకోవడం మన కనీస బాధ్యతని మనకు జ్ఞానాన్ని పంచుతున్న గురువులందరికీ పాదాభివందనాలని అన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు, ప్రసంగాలు, పాటలు, కథలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాదిరెడ్డి.రామ లక్ష్మీ, ఉపాధ్యాయులు రమ్య, మీనా కుమారి, అశ్వని, సుధారాణి, భవాని, కనక విద్యార్థులు పాల్గొన్నారు.

### విద్యార్థుల భవిషత్తును

# బంగారు బాటలుగా తీర్చిదిద్దుతున్న గురువులు దైవంతో సమానం

### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా.



ఏలూరు, జిల్లా పరిషత్తు సమావేశం మందిరంలో శనివారం భారతరత్న భారత మాజీ రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)లు పూలదండలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రార్థన గీతాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. 33 మంది ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలకు ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు, శాలువాలు, పండ్లను ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తును బంగారుబాటలుగా తీర్చిదిద్దుతున్న గురువులు దైవంతో సమానం అని, గురుపూజా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు ఎంతో పవిత్రమైన దినం అని, ఆదర్శ గురువులు భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయులందరికీ ఆదర్శనీయులు అన్నారు. ఆదర్శ ఉపాధ్యాయులుగా, ఉపరాష్ట్రపతిగా అనంతరం రాష్ట్రపతిగా పనిచేసి విద్యావ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన మహనీయులు ఈ రోజు పుట్టినరోజుని మనందరం ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. విద్యార్థులు జ్ఞానాన్ని అందించి సంఘంలో ఒక గౌరవనీయ వ్యక్తిగా తీర్చిదిద్దడంలో గురువులు పాత్ర అపారమైనదని అన్నారు. విద్యార్థులకు కేవలం చదువు, జ్ఞానం మాత్రమే కాకుండా సమా జంలో జీవించడానికి కావలసిన సోషల్ స్కిల్స్, ధైర్యము, సహనం, ఓర్పు ఇలాంటి ఎన్నో అమూల్యమైనవి మీచేతులు మీదగా విద్యార్థులకు అందిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాపథకాలు విద్యార్థులకు అందించుటలో మీ పాత్ర కీలకం అన్నారు. ప్రతి విద్యార్థికి ఒక్కొక్క ప్రతిభ ఉంటుందని దాన్ని గ్రహించి వారిని విద్యావంతులు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు పాత్ర అమూల్యమైనది అన్నారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం చక్కగా తింటున్నారు అంటే ఉపాధ్యాయులు కృషి అభినందనీయమని అన్నారు. బడి మాని వేసిన పిల్లలను తిరిగి బడిలో చేర్పించడంలో, ప్రత్యేక క్లాసులు నిర్వహించి పదవతరగతిలో మంచి ఫలితాలు సాధించటం ఏలూరు జిల్లా ఉపాధ్యాయులు కృషి చాలా ఉందని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధించేలా కలిసికట్టుగా కృషిచేద్దామని అన్నారు.

జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులకు విద్యతో పాటు విలువలు నేర్పించడం చాలా అవసరమని అన్నారు. క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను అందిస్తూ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు సేవలు అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయులు సేవలను గుర్తించి వారిని ప్రోత్సహించడం ద్వారా మరింత నిబద్ధతతో పనిచేసే స్ఫూర్తి కలుగుతుందన్నారు. ప్రపంచ స్థాయిలో ఉపాధ్యాయులు వృత్తి ఒక్కటే ఉన్నత గౌరవం పొందేదిగా ఉందన్నారు. విద్యార్థులకు మార్గదర్శకులుగా, సత్ప్రవర్తన కలిగిన వారీగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. తల్లిదండ్రులు తర్వాత అంతే స్థాయిలో ఉపాధ్యాయులుపై గౌరవం ఉంటుందన్నారు. విద్యార్థి దశలో మంచి కన్నా చెడును త్వరగా గ్రహిస్తారని ఈ విషయాన్ని గమనించి మంచి మార్గం వైపు మళ్ళించాలన్నారు. విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు విషయ పరిజ్ఞానాన్ని నేర్పించి వారు ఆకలింపు చేసుకునేలా గురువులు తీర్చిదిద్దాలన్నారు.

ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు తర్వాత మనల్ని సరైన మార్గంలో నడిపించేది గురువు ఒక్కరేనని అన్నారు. ఆ గురువుకి మనమందరం కూడా శిరస్సు వంచి నమస్కరించాలని అన్నారు. గురువు అంటే దైవంతో సమానం అని, విద్యార్థికి సరైన నడకని బాటని వేసి మంచి సంస్కృతి సంప్రదాయాలను అలవర్చి ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దే గురువు పాత్ర చాలా అమోఘమైనదని అన్నారు. మీరు కూడా పిల్లలకి మంచి భవిష్యత్తుపై నిరంతరం శ్రమించాలని, గురువు అంటే దైవం అనే భావం కలిగే విధంగా మీరు ప్రవర్తించాలని కోరారు. విద్యార్థులు ఉన్నస్థితి నుండి ఉన్నతికి తీర్చిదిద్దడంలోనే ఉపాధ్యాయులు పాత్ర కీలకం అని అందుకే మంచి గుర్తింపు పొందుతారన్నారు. మనకు ఎంత ఆధునిక టెక్నాలజీ వచ్చినను మనకు అర్థమయ్యేలా తెలియజేప్పేది గురువేనని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, పరీక్షలు నిర్వహణ సహాయ కమీషనరు ఆర్.ఆశ, ఉప విద్యాశాఖ అధికారులు డా.పి. యస్.సుధాకర్, యన్.రవీంద్ర భారతి, జిల్లా పరిషత్తు, విద్యాశాఖ అధికారులు, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
- గురువు ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యే అయ్యాను.. సుందరం మాస్టారును స్మరించిన ప్రజాప్రతినిధి.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట



సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, అన్ని వృత్తులకంటే ఉపాధ్యాయ వృత్తికి ప్రత్యేకమైన గౌరవం ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కొత్తపేట మండలం వాడపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతదేశ రెండో రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, దేశ తొలి ఉపరాష్ట్రపతి, రెండో రాష్ట్రపతిగా విశిష్ట సేవలందించిన రాధాకృష్ణన్ జయంతిని గురుపూజోత్సవంగా జరుపుకోవడం భారతీయ సంప్రదాయానికి ప్రతీక అని పేర్కొన్నారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో ఆయన ఒక సంవత్సరం పాటు అధ్యాపకుడిగా పనిచేయడం గోదావరి ప్రాంత ప్రజలకు గర్వకారణమని అన్నారు. రాధాకృష్ణన్ జీవితాంతం విజ్ఞాన వ్యాప్తికి కృషి చేసి, అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్న మహనీయుడని కొనియాడారు. నేటి ఉపాధ్యాయులు ఆయన ఆదర్శాలను ఆచరణలో పెట్టి విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు.

**గురువు కోరుకునేది శిష్యుల విజయమే**

ఉపాధ్యాయుడు మాత్రమే తన శిష్యులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటాడని, తన విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసే గొప్ప మనస్తత్వం గురువులకు మాత్రమే ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా తన గురువు సుందరం మాస్టారును స్మరించుకున్నారు. చిన్న వయసులోనే "నీవు ఎమ్మెల్యే అవుతావు" అంటూ ఆశీర్వదించిన తన గురువు దీవెనలు, కొత్తపేట ప్రజల ఆశీస్సులతోనే తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని భావోద్వేగంగా చెప్పారు. గురువు ఆశీర్వాదం జీవితాన్ని మార్చగల శక్తి కలిగి ఉంటుందని అన్నారు. తల్లిదండ్రులను చూసి పిల్లలు నడవడిక నేర్చుకున్నట్లే, గురువులను చూసి విలువలు, క్రమశిక్షణ అలవర్చుకుంటారని పేర్కొన్నారు. అందువల్ల ఉపాధ్యాయులు ఆదర్శప్రాయంగా ఉంటే విద్యార్థులు కూడా అదే బాటలో పయనిస్తారని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.

## వాడపల్లి శ్రీనివాసుని భక్తులకు మరింత మెరుగైన సేవలు

### రూ.7 కోట్లతో రావులపాలెం-వాడపల్లి ఏటిగట్టు నూతన రహదారికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపన.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.



కోనసీమ తిరుమలగా పేరొందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే దిశగా రూ.7 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రావులపాలెం-వాడపల్లి ఏటిగట్టు నూతన రహదారి పనులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానం దరావు శనివారం శంకుస్థాపన చేశారు. రావులపాలెంలోని జాతీయ రహదారి-216 (ఎన్ హెచ్ -216) గౌతమీ నది ఏటిగట్టు నుంచి వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు సుమారు 7 కిలోమీటర్ల మేర ఈ రహదారి నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో రూ.6 కోట్లు సాక్స్ నిధుల నుంచి, రూ.1 కోటి రుడా నిధుల నుంచి కేటాయించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఆలయాలకు వచ్చే భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, అధికారులతో కలిసి ఏటిగట్టు ప్రాంతాన్ని పరిశీలించారు. ఇంజినీరింగ్ అధికారుల నుంచి పనుల వివరాలు తెలుసుకుని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువు లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ రహదారి నిర్మాణంతో స్థానిక ప్రజలు, రైతులు, వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి వచ్చే వేలాది మంది భక్తులకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయని ఆయన పేర్కొన్నారు.

## ఉపాధ్యాయ దంపతులకు అరుదైన గౌరవం





ప్రజాభూమి, ప్రతినిధి–వి.ఆర్.పురం.


పేదరికంలో పుట్టారు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నారు, అదే ప్రభుత్వ విద్యను నమ్ముకుని ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించారు, తాము చదువుకున్న బాటలోనే పయనిస్తూ నేడు పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. వి.ఆర్.పురం మండలానికి చెందిన ఉపాధ్యాయ దంపతులు కారం రాము, పండా సునీతలకు ఈ అరుదైన గౌరవం దక్కింది. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ చేపట్టిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో వీరిద్దరూ అవార్డులకు ఎంపికయ్యారు. కష్టాల నుంచి మొదలైన వారి ప్రయాణం విద్యా సేవలో సాగిన ప్రస్థానం ఇప్పుడు ఒకేసారి పోలవరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకునే స్థాయికి చేరింది. మండలంలోని చింతరేగుపల్లి ఆదర్శ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కారం రాము, సోములగూడెం ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయిని పండా సునీత ఇద్దరూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ చేతుల మీదుగా శనివారం జిల్లా కేంద్రమైన రంపచోడవరంలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు వారు అందుకున్నారు.


## రావులపాలెం ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ పురస్కారాలు

### ముగ్గురు ఉపాధ్యాయులను సత్కరించిన జిల్లా కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.





ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన రావుల పాలెం మండలానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావులపాలెం గెజిటెడ్ ప్రధానోపా ధ్యాయురాలు ఎం. జానకిదేవి, అదే పాఠశాల లో స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) పమ్మి మరి యన్ రాజు, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్ గోపాలపురం ప్రధా నోపాధ్యాయులు తోట రాముడు ఈ ప్రతి ష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. విద్యా ర్థుల సమగ్రాభివృద్ధికి అంకితభావంతో సేవ లందించడం, వినూత్న బోధనా విధానాలను అమలు చేయడం, విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు నైతిక విలువలను పెంపొందించడంలో విశేష కృషి చేసినందుకు వీరిని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి సత్కరించారు. పురస్కార గ్రహీతలను మండల విద్యాశాఖ అధికారులు ఆర్. నాగకుమార్, బి. శ్రీని వాసరాజు, ఉపాధ్యాయ సంఘాల నాయకు లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతి నిధులు అభినందించి, భవిష్యత్తులోనూ విద్యా రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# 7న చలో అమలాపురం.. రాష్ట్ర ఆక్వా రైతు సంఘం పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి-పాలకొల్లు

తూర్పుగోదావరి జిల్లా అమలాపురం క్షత్రియ కళ్యాణ మండపం లో ఈ నెల 7వ తేదీన సోమవారం ఉదయం 9 గంటలకు రాష్ట్రస్థాయి ఆక్వా రైతు సదస్సు ఏర్పాటు కోసం చలో అమలాపురం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జై భారత్ క్షీరరామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు బోనం వెంకట నరసయ్య (చినబాబు )పిలుపునిచ్చారు.పాలకొల్లు లో శనివారం ఏర్పాటు చేసిన వేలేకరుల సమావేశం లో అయన మాట్లాడారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులందరూ హాజరై తమ గళాన్ని ప్రభుత్వానికి వినిపించాలని కోరారు. ధర పెంపుదలకు ఒప్పుకోకపోతే మేత ఉత్పత్తి ఆపేస్తామంటున్నారని, ఆక్వా రైతులు కూడా



రొయ్యల గిట్టుబాటు ధర ఇవ్వకపోతే నష్టాలు భరించి సాగు చేయలేము కనుక మనం కూడా సాగు ఆపేద్దామని చెప్పాల్సిన తరుణం వచ్చిందని అన్నారు. రైతులు తీవ్రంగా ఆక్వా సాగు కారణంగా నష్టపోతున్న నిశ్శబ్దంగా ఉంటే ఎవరూ పట్టించుకోరని రైతు ఆవేదన బలంగా వినిపించడానికి ఐక్యతతో ముందుకు సాగాలని చినబాబు ఆక్వా రైతాంగాన్ని కోరారు. సంఘ కార్యదర్శి పి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ రైతు నిద్రావస్థ నుంచి మేల్కొనవలసిన అవసరం ఉందన్నారు. పార్టీలు కతీతంగా ఆక్వా రైతు సంఘం రైతు గళం వినిపించాలని కోరారు.

సంఘ నాయకులు గొట్టు ముక్కలు సూర్యనారాయణ రాజు మాట్లా డుతూ ఫీడ్ రేట్లు పెంచడం, రొయ్యల ధరలు తగ్గించడం రెండు రకాలుగా ఆక్వా రైతు నష్టపోతున్నారని వెంటనే ప్రభుత్వం కలగజేసుకుని ఆదుకోవాలని కోరారు. సంఘ సభ్యులు కనపర్తి నరసింహం స్వామి మాట్లాడు తూ రైతులందరూ పోరాటం లో నైనా పాల్గొనుండి లేదంటే సాగు చేయడమైన విరమించండి అని కోరారు. ఫీడ్ కంపెనీలు, ప్రాసెసింగ్ ప్లాంట్లపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు అంగర వరప్రసాద్, జి ఈశ్వర కృష్ణంరాజు పాల్గొన్నారు.

## వకుళామాత అన్నదాన భవనంలో అన్నదానం ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో భక్తులకు మరో కీలక సేవ అందుబాటులోకి వచ్చింది. ఆలయ శ్రీనివాసం ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన వకుళామాత అన్నదాన భవనంలో శనివారం నుంచి నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. కాగా, ఈ నూతన అన్నదాన భవనాన్ని ఆగస్టు 30న దేవాదాయ శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించిన విషయం తెలిసిందే, శనివారం నుంచి భక్తులకు నిత్య అన్నప్రసాద సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు, సిబ్బంది, సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

# రుద్రంకోటలో ఓటర్ల జాబితాపై అవగాహన గ్రామసభ

ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు

గత రెండు నెలలుగా జరిగిన ఓటర్ల జాబితాపై గ్రామ పంచాయతీ కార్యాలయంలో డూప్యూటీ తహసీల్దార్ సురేంద్ర ఆధ్వర్యంలో శనివారం గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభకు రుద్రంకోట కూటమి నాయకులు (టీడీపీ, జనసేన, బీజేపీ )గ్రామస్తులు హాజరైయినారు. ముందుగా గ్రామ పంచాయతీ సెక్రటరీ ప్రసాద్ మాట్లాడుతూ, గ్రామంలో వివిధ కులాల వారి జాబితా చదివి వినిపించడం జరిగింది. ప్రస్తుతం గ్రామ పంచాయతీ పరిధిలో 912 మంది ఓటర్లు ఉన్నారని, కొత్తగా ధరఖాస్తూ చేసుకున్న వారి పేర్లు ఇప్పుడే ఆన్లైన్‌లో చూపించవని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో మరణించిన వారిని, గ్రామం విడిచి వెళ్లిన వారిని గుర్తించి తొలగించడం



జరిగిందని. అదేవిధంగా కొత్తగా ఓటు కోసం ధరఖాస్తూ చేసుకునే వారు పంచాయతీ కార్యాలయంలో వారి యొక్క వివరాలతో ఆధారాలు ఇవ్వాలని అన్నారు. గ్రామ సభ అనంతరం కూటమి నాయకులతో కలిసి పాఠ శాలలో ఉన్న పోలింగ్ బూత్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో రుద్రంకోట కూటమి నాయకులు కొవ్వాల క్రాంతికుమార్, అమరవరపు వెంకటేశ్వర్లు, సారే బాబ్జి, సచివాలయం సిబ్బంది, అనిత జయరాజు, భవాని, మరియు నలజల రాజేష్, జొన్నల సత్యనారాయణ,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 21,31 లను రద్దు చేయాలి. : ఏఐటీయూసీ డిమాండ్.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఆటో డ్రైవర్లకు ఈఎస్ఐ , పెన్షన్ తో కూడిన సమగ్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఆటోలపై భారీ జరిమానాలు విధించే జీవో నెంబర్ 21, 31 లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఆటో అండ్ మోటార్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈనెల ఏడవ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ఆటో డ్రైవర్స్ అంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస డాంగే, ఏపీ ఆటో అండ్ మోటార్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్



యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశీ కృష్ణ నేడు ఒక ప్రకటనలో కోరారు.ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలన్నింటినీ అమలు చేయాలని, భారీగా పెంచిన థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, రోడ్డు టాక్స్, గ్రీన్ టాక్స్ లను 30% తగ్గించాలని, ట్రాఫిక్ నిఘా, ఈ చలానాలను రద్దు చేయాలని, కొత్త వాహనాలు కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం హామీతో రాయితీతో కూడిన రుణాలను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం సోమవారం నాడు కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ఆందోళనలో ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు.

# గొల్లపాలెం హైస్కూల్ కు స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సెలెన్స్ అవార్డు

- 320 పాయింట్లుతో జిల్లా ప్రథమ స్థానం.
- ఐదు సార్లు వరుసగా అవార్డుకు ఎంపికైన ఏకైక పాఠశాల గొల్లపాలెం

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

కాకినాడ జిల్లా ప్రథమ స్థానంలో స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డు ను గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దక్కింది.ఈమేరకు శనివారం జేఎన్టీయూకే కాకినాడలో జరిగిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానోత్సవంలో కాకినాడ జిల్లా కలెక్టర్ శ్రీ హరింద్ర ప్రసాద్ , కాకినాడ సిటీ శాసన



సభ్యులు వనమాడి కొండ బాబు, ప్రత్తిపాడు శాసనసభ్యులు వరపుల సత్య ప్రభ, ఎమ్మెల్సీ కర్రీ పద్మ శ్రీ , కాకినాడ జిల్లా విద్యా శాఖాధికారి పిల్లి రమేష్ లు ఈ అవార్డు అందజేసినట్లు హై స్కూల్ హెచ్ ఎం ఎస్ ఎస్ బి సుశీలా మణి తెలిపారు. 2025- 26 విద్యా సంవత్సరంలో 6 గురు విద్యార్థులు జాతీయ స్థాయికి, 16 మంది రాష్ట్ర స్థాయిలో మెరిట్ పతకాలు, 55 మంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడంతో 320 పాయింట్లతో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించినట్లు హెచ్ఎం తెలిపారు .ఈ అవార్డు వరుసగా 5 సార్లు ఎంపిక అయిన ఏకైక పాఠశాల అని ఆమె తెలిపారు.

ఈ అవార్డు దక్కించుకోడానికి ప్రధాన కారకులు క్రీడాకారులని, పీడీలు జి .సునీల్ కుమార్, వి. ఇమ్మనేయల్ రాజ్ అని ఆమె అన్నారు. ఎంపీడీవో, గొల్లపాలెం గ్రామ ప్రత్యేక అధికారి జె. రాంబాబు , పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముర్రే శివశంకర్, సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ, తాడి రామారెడ్డి, చుండ్రు వీర్రాజు చౌదరి, తోట కృష్ణ, సాక్షి వాసు రెడ్డి, పలివెల రాజు, నక్క శ్రీను, కోకా హరి తదితర గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు ఈసందర్భంగా అభినందనలు తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోండి

కరెస్పాండంట్ సుబ్రహ్మణ్యం

సెయింట్ లూక్స్ స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం.



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని సెయింట్ లూక్స్ యు పి స్కూల్ కరెస్పాండంట్ కె సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో డా సర్వేపల్లి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమం లో కరస్పాండంట్ మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయునిగా జీవితాన్ని ప్రారంభించిన డా సర్వేపల్లి ఆ తర్వాత కాలంలో దేశ అత్యున్నత పదవి రాష్ట్రపతి గా పనిచేశారని అయన జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమం లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకర్షణీయంగా నిలిచాయి.

# శ్రీ విజేతలో ఘనంగా గురుపూజోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

డా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా శ్రీ విజేత హై స్కూల్ నందు గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణంను రంగు రంగుల బెలూన్ లతో అలకరించారు. కార్యక్రమం లో డా సర్వేపల్లి చిత్రపటానికి విద్యార్థులు ఉపాధ్యాయులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలియచేస్తూ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పాఠశాల విద్యార్థులు ఆయా తరగతి ఉపాధ్యాయులకు శాలువా, పూల మాల వేసి బహుమ



తులు అందచేశారు.అనంతరం గురువు ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా జొన్నకూటి ప్రమోద్ కుమార్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఉపాధ్యాయ సిబ్బందికి బహుమతులు అందచేశారు. టీచర్స్ దే ను పురస్కరించుకుని టీచర్స్ కి నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. పాఠశాల అధ్యాపక బృందం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియచేసి గిఫ్ట్ అందచేశారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఎం కరుణ, సి ఎచ్ తేజస్విని, ఎస్ వర్ధన్ రాజు, కె వెంకట్, వై విజయ్, కె గంగారత్నం, కె సలోమి, సాయి లత, ప్రసన్న, రాజేశ్వరి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి


విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని నిరంతరం గురువు తపిస్తాడని, భవిష్యత్తుకు బాటలు వేసే గురువు స్థానంలో ఉన్నవారిని ఎప్పుడు గౌరవించాలని కళాశాల ప్రిన్సిపాల్ పి. మురళి పేర్కొన్నారు. మండలంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.తాళ్లపూడిలోని కరిబండి విద్యా సంస్థల ఆధ్వర్యంలోని ఎస్కేజటీఆర్ అండ్ ఎస్ఎస్కే జూనియర్ కళాశాల విద్యార్థులు, ఎస్కేఎస్ఎం డిగ్రీ కళాశాల విద్యార్థులు



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అధ్యాపకులను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్ర మంలో కళాశాల డైరెక్టర్ కరిబండి త్రినాధ స్వామి, ప్రిన్సిపాల్ పి. మురళి, వైస్ ప్రిన్సిపాల్ డి. మాధవరావు, అధ్యాపకులు పాపారావు, ఎం. సత్యనారాయణ, రవీంద్ర, సత్య, రాజు వర్ధన్, అమరేంద్ర, గీత, శ్రావంతి, రాధ లక్ష్మి, పద్మ కుమారి, దుర్గ, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల,అగ్రహారంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.చంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ వి. సుభాష్‌రావు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ అధ్యాపకులకు ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, వారిని సత్కరించారు. అధ్యాపకుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు విద్యార్థులు వివిధ క్రీడలు, వినోదభరితమైన పోటీలు నిర్వహించారు. ప్రతి అధ్యాపకుడిని ప్రత్యేకంగా గౌరవిస్తూ విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలు ఆహ్లాదకరంగా సాగి అందరినీ ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. చంద్రరావు మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.విద్యార్థులకు విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, నైతికతను అందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.విద్యార్థులు తమ గురువులను ఎల్లప్పుడూ గౌరవిస్తూ,వారి సూచనలు పాటించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.వైస్ ప్రిన్సిపాల్ వి. సుభాష్‌రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలను గుర్తు చేసుకునే రోజు ఉపాధ్యాయుల దినోత్సవమని,ప్రతి విద్యార్థి జీవితంలో గురువుల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు.అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం సందడిగా, ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగింది. విద్యార్థులు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలతో కళాశాలలో పండుగ వాతావరణం నెలకొంది. చివరగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, అధ్యాపకులను కళాశాల యాజమాన్యం అభినందించింది.

## ఎంపీ లాడ్స్ పనులు ఏడాదిలోపు పూర్తి చేయాలి

ఏ పనికైనా ఏడాదే టార్గెట్: ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి, మంజూరు చేసిన ఏడాదిలోపు ప్రతి పనిని తప్పనిసరిగా పూర్తి చేయాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.శనివారం ఏలూరు ఎంపీ కార్యాలయంలో ఎంపీ లాడ్స్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.గత రెండేళ్లలో మంజూరైన కొన్ని పనులు ఇంకా పూర్తికాకపోవడంపై ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు.పూర్తయిన పనులను కూడా ఆన్‌లైన్‌లో సకాలంలో నమోదు చేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో మంజూరైన ఆర్వో వాటర్ ప్లాంట్ల పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.దెందులూరు అప్పన్నవీడు, ద్వారకా తిరుమల, టీ.నర్సాపురంలో ప్రతిపాదించిన మల్టీపర్పస్ హాళ్ల పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.ఏలూరు నగరంలోని శిథిలావస్థకు చేరిన లైబ్రరీ భవనం స్థానంలో నూతన భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంపీ సూచించారు.అలాగే బీసీ వెల్ఫేర్ హాస్టల్ నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని కోరారు. నిధులు అవసరమైతే రాజ్యసభ సభ్యుల నిధులు, సీఎస్ఆర్ నిధులను సమీకరించేందుకు కూడా ప్రయత్నిస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

## చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసితులకు ప్రైవేటు మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించి ఆదుకునే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ ప్రశ్నించారు.శనివారం ఏలూరు అన్నే భవనంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసిత రైతుల సమస్యలపై ఆయన మాట్లాడారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం భూనిర్వాసిత రైతులను ఎంత కాలం మోసం చేస్తారని, ప్రభుత్వాలు ఇచ్చిన హామీ అమలు చేయకుండా దగా చేశాయని విమర్శించారు. ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతి పత్రాలు అందజేస్తున్నారే తప్ప రైతుల సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వినతి పత్రాలను చెత్తబుట్టలో వేస్తోందని, రైతుల సమస్యల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. భూ నిర్వాసిత రైతులకు పరిహారం ఇచ్చేందుకు కొత్త నోటిఫికేషన్ జారీ చేసి 2013 చట్ట ప్రకారం పరిహారం చెల్లించి ఆదుకోవాలని, ప్రస్తుత ప్రైవేట్ మార్కెట్ భూమి ధరకు అనుగుణంగా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

ఆదివారం 06 సెప్టెంబరు 2026


## వెంకటరమణ స్వామి దేవాలయంలో వైకాపా ప్రత్యేక పూజలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్ పవిత్రమైన శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా పట్టణంలోని విద్యానగర్ లో వెలసిన కళ్యాణ వెంకటరమణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకాపా నేత గుడ్డంపల్లి వేణురెడ్డి ఆధ్వర్యంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రాకారోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేణు రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేసి, శాలువాతో సత్కరించి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు ఇన్చార్జ్ తిమ్మారెడ్డి, వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎరుకుల శంకరయ్య, నాయకులు ద్వారకనాథ్ రెడ్డి, నాగిరెడ్డి, మేస్త్రి సూరి, దినేష్, సూగురు వీర, వెంకీ, రవి, అనిల్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాత పైప్ లైన్లను రిపేరు చేసి విజయవంతంగా ట్రయల్ రన్ చేసిన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ



ప్రవీణ్. ప్రజాభూమి, పుట్లూరు.

మండల ప్రజా పరిషత్ పుట్లూరు ఎఫ్ ఎఫ్ సి గ్రాంట్ నుండి ఎల్లనూరులోని చిత్రావతి రివర్ ఫిల్టర్ పాయింట్ బోర్ వెల్స్ కు 24 గంటల పవర్ సప్లై కొత్త బోరు మోటారు పైప్లైన్ మరియు అవసరమైన రిపేరీ పనులు చేసి పుట్లూరు వరకు గల పాత పైప్లైన్ ను ట్రయల్ రన్ చేయడం జరిగింది,



విజయవంతంగా పుట్లూరు వరకు చేర్చడం జరిగిందనీ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రవీణ్ తెలిపారు. అతి త్వరలో పుట్లూరు ఎస్సీ కాలనీ ట్యాంకు మరియు పుట్లూరు ట్యాంకు కూడా నీటిని సరఫరా చేసే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతున్నది, ప్రస్తుతం ఉన్న సూపర్ ఎలినో కండిషన్స్ దృష్టిలో ఉంచుకొని నీటి వినియోగాన్ని క్రమబద్ధీకరించడంలో ప్రజలు నాయకులు మీడియా మిత్రులందరికీ సహకరించవలసిందిగా కోరడమైనది, అలాగే ప్రస్తుతం మండలంలోని 31 గ్రామాలకు సిపిడబ్ల్యూఎస్ పథకం ద్వారా నీరు సరఫరా జరుగుతున్నది కావున గ్రామంలోని పంచాయతీ బోర్లను అవసరం మేరకు వాడుకునే విధంగా ఏర్పాట్లు చేయడం జరుగుతున్నది. గ్రామాలలో నీటిని వృధా చేయకుండా అవసరం ఉన్నంత వరకు మాత్రమే నీటిని వినియోగించుకోవాలని అనవసరంగా ఎవరైనా నీటిని రోడ్లపై కి వదులుతున్నట్లు తెలిస్తే వెంటనే తమ సిబ్బందికి తెలియజేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రవీణ్ తెలిపారు.

## దేవాలయాల్లో శ్రావణమాస పూజలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ, పరిసర ప్రాంతాల్లోని దేవాలయాల్లో శ్రావణమాస పూజలు నిర్వహించారు. శ్రావణమాసంలో ఆఖరి శనివారాన్ని పురస్కరించుకొని తెల్లవారుజాము నుండి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. పట్టణంలోని షిరిడి సాయిబాబా, పేట వెంకటరమణ స్వామి, కళ్యాణ వెంకటేశ్వర స్వామి, సూగూరు ఆంజనేయస్వామి, ఏటిగడ్డ ఆంజనేయస్వామి, మేళాపురం బైలాంజనేయ స్వామి, వేణుగోపాల స్వామి, గాయత్రీ దేవాలయంలలో వేద పండితులు మూలవిరాట్లను ప్రత్యేకంగా అలంకరించి మంత్రోచ్ఛారణల నడుమ పూజలు నిర్వహించారు. పేట వెంకటరమణ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ భగీరథ నవీన్ ఆధ్వర్యంలో స్వామి శ్రీదేవి, భూదేవి మూలవిరాట్ విగ్రహాలకు అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని కళింగ మర్దన కృష్ణ అలంకరణలో విశేషంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. శ్రావణ మాసంలో ఆఖరి శనివారం కావడంతో ఆలయానికి పెద్ద సంఖ్యల భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఉదయం నుండి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## గంజికుంట గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రారంభించారు: ఎంపీ అంబిక

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం గంజికుంట గ్రామంలో శనివారం వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి చూపిన సన్మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ



ముందుకు సాగాలని ఆకాంక్షించాను. వాల్మీకి సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రతి వాల్మీకి బిడ్డ ఉన్నతంగా చదువుకుని మంచి పేరు తీసుకురావాలని కోరాను. తల్లిదండ్రులు తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందించి, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు కృషి చేయాలి. విద్యతో పాటు మంచి నడవడి, క్రమశిక్షణ, విలువలు అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించాను. వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించిన శివ శంకర్ గారిని, గ్రామ ప్రజలను ప్రత్యేకంగా అభినందించాను. వాల్మీకి మహర్షి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలి. అలాగే గ్రామ అభివృద్ధి కోసం ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేసి గంజికుంట గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని కోరాను. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ చంద్రచర్లహరి, సురేంద్ర, తిప్పయ్య, గంజికుంట శివ శంకర్, నరసింహులు, దేవేరి సుధాకర్, సుశీలమ్మ, లావణ్య, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, వాల్మీకి సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలిగా శ్రీవాణికి పురస్కారం

### -కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

లేపాక్షి జెడ్పీహెచ్ఎస్ ఉర్దూ హైస్కూల్లో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న శ్రీ వాణి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. శనివారం పుట్టపర్తిలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ చేతుల మీదుగా ఆమె ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డును స్వీకరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారి ప్రతిభను వెలికితీసేందుకు శ్రీ వాణి చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పాఠశాల అభివృద్ధికి ఆమె అందిస్తున్న సేవలను పలువురు అభినందించారు. పుట్టపర్తిలో జరిగిన అవార్డు ప్రదాన కార్యక్రమానికి కడప ఎమ్మెల్సీ రామ్ భూపాల్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, డీవైఈఓ జాన్ రెడ్డప్ప తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్న శ్రీ వాణిని పలువురు అధికారులు, ఉ



పాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. తనకు ఈ పురస్కారం రావడం పట్ల శ్రీ వాణి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులోనూ మరింత అంకితభావంతో విధులు నిర్వహిస్తానని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తికి లభించిన ఈ గుర్తింపు మరింత బాధ్యతను పెంచిందన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం నగరంలోని ప్రభుత్వ డిగ్రీ (ఆర్ట్స్) కళాశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం భారతరత్న, భారత ద్వితీయ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం (గురు పూజోత్సవం), జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఎంపీ అంబికా మాట్లాడుతూ ఈ జిల్లాలో సుమారు 4,000 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం శుభ పరిణామమని పేర్కొన్నాను. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, మంచి విలువలు, సమాజం పట్ల అవగాహన కల్పించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కీలక పాత్ర





పోషించాలని సూచించి, ప్రతి విద్యార్థికి మంచి మార్గాన్ని చూపిస్తూ, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యలోనే విద్యార్థుల భవిష్యత్తుకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నాను. మన రాష్ట్రాన్ని దేశంలోనే విద్యారంగంలో మొదటి స్థానంలో నిలిపేందుకు విద్యాశాఖ, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన భోజనం, 'తల్లికి వందనం' వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అందిస్తూ, విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోందని వివరించాను. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి, విద్యారంగానికి వారు అందిస్తున్న విశిష్ట సేవలను అభినందించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాలు అందుకున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఎస్టీ కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, విద్యాశాఖ ఆర్జేడీ శామ్యూల్, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో సత్తా చాటిన ఎస్ఆర్ఐటీ

### 78 మంది ఎస్ఆర్ఐటీ విద్యార్థులకు టీసీఎస్‌లో ఉద్యోగాలు. కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి.

ప్రజాభూమి, పుట్లూరు.

అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండల పరిధిలోని శ్రీ రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్ఆర్ఐటీ) కళాశాల విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో సత్తా చాటారు. ప్రముఖ గ్లోబల్ ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నిర్వహించిన నియామక ప్రక్రియలో కళాశాలకు చెందిన 78 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు. టీసీఎస్ నియామక ప్రక్రియలో ప్రైమ్ విభాగం కింద 18 మంది విద్యార్థులు రూ.9.08 లక్షల వార్షిక ప్యాకేజీకి ఎంపికయ్యారు. వీరిలో సీఎస్ఈ నుంచి 7 మంది, సీఎస్ఎం నుంచి 5 మంది, ఈసీఈ నుంచి 4 మంది, ఈఈఈ నుంచి ఇద్దరు ఉన్నారు. అదేవిధంగా డిజిటల్ విభాగం కింద




32 మంది విద్యార్థులు రూ.7.09 లక్షల వార్షిక ప్యాకేజీకి ఎంపికయ్యారు. వీరిలో సీఎస్ఈ నుంచి 13 మంది, సీఎస్ఎం నుంచి 12 మంది, ఈసీఈ నుంచి 7 మంది ఉన్నారు.నింజా విభాగం కింద మరో 28 మంది విద్యార్థులు రూ.3.4 లక్షల వార్షిక ప్యాకేజీకి ఎంపికయ్యారు. వీరిలో సీఎస్ఈ నుంచి 9 మంది, సీఎస్ఎం నుంచి నలుగురు, ఈసీఈ నుంచి ఆరుగురు, ఈఈఈ నుంచి ఏడుగురు, ఎంఈసీ నుంచి ఇద్దరు ఉన్నారు.ఒకే సంస్థలో కళాశాలకు చెందిన 78 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు సాంకేతిక




నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆప్టిట్యూడ్, ఇంటర్వ్యూ శిక్షణ అందిస్తున్నామని సాంబశివారెడ్డి తెలిపారు. విద్యార్థుల ప్రతిభ, అధ్యాపకుల కృషి, ప్లేస్‌మెంట్ విభాగం అందించిన ప్రత్యేక శిక్షణతోనే ఈ విజయాన్ని సాధించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ కంపెనీల్లో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. జి. బాలకృష్ణ, కళాశాల వైస్ ప్రెసిడెంట్ డా. ఎం. రంజిత్ రెడ్డి, అధ్యాపకులు, ప్లేస్‌మెంట్ విభాగం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విలువల ఆధారంగానే యువత జీవితం

### -తొందరపాటు నిర్ణయాలు జీవితం గుగ్గిపాలు -సైబర్ క్రైమ్, ఫోక్సో చట్టాలపై విద్యార్థులకు సరైన అవగాహన తప్పనిసరి

### -డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు -వన్ టౌన్ సిఐ ప్రసాద్ బాబు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థి, యువత తీసుకునే తొందరపాటు ప్రతికూల నిర్ణయాలు జీవితాన్ని గుగ్గిలపాలు చేస్తాయని, పెద్దల ఆశయాలని, కలల్ని సాకారం చేసే దిశగా విద్యార్థి యువత పయనించాలని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ ప్రసాద్ బాబు విద్యార్థులకు పిలుపునిచ్చారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగపు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంజలీదేవి అధ్యక్షతన శనివారం సైబర్ క్రైమ్ పై జరిగిన అవగాహన సదస్సులో సిఐ ప్రసంగించారు. విద్యార్థి యువత తాత్కాలిక ఆనందాలకు బానిస కాకుండా, జీవితం విలువను తెలుసుకొని, ఉన్నత స్థాయిలో స్థిరపడి, సమాజానికి తమ వంతు సేవలందించాలన్నారు. విద్యార్థి దశలో తీసుకునే ప్రతి మంచి నిర్ణయం, ఆదర్శనీయంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి. వెంకటేసులు మాట్లాడుతూ, విద్యార్థి, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉన్నప్పుడే, ఆదర్శ సమాజం, ఆరోగ్య సమాజం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ సరస్వతి, నాగమణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రంగనాయకులు, హెడ్ కానిస్టేబుల్ కే.బి.



రామాంజనేయులు, పోలీసు సిబ్బంది హరి ప్రసాద్, ఆంజనేయులు పాల్గొన్నారు. కాగా కళాశాలలో ప్రపంచ దాతృత్వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్ అంజలీదేవి మాట్లాడుతూ, విద్యార్థి యువత దయతో కూడిన ఔదార్యాన్ని పెంపొందించుకొని, నిర్భాగ్యులకి సహాయం చేసే గుణాన్ని పెంపొందించుకోవాలనిసూచించారు. ఇకపోతే ఉపాధ్యాయ దినోత్సవాన్ని కళాశాలలో ఘనంగా నిర్వహించారు. మహనీయుడైన సర్వేపల్లి రాధాకృష్ణన్ ని ప్రతి అధ్యాపకుడు ఆదర్శంగా తీసుకొని విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంజలి దేవి పేర్కొన్నారు. తదనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భోజప్ప, ప్రకాష్ రావ్, శ్రీలక్ష్మి, యల్ ఆర్ రమేష్, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు పాల్గొన్నారు.

## నకిలీ వైద్యులపై కొరడా..!

### -ఏపీ మెడికల్ కౌన్సిల్ బృందం విస్తృత తనిఖీలు.. -క్లినిక్‌లలో అర్హతలు, రిజిస్ట్రేషన్ వివరాలపై ఆరా

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉమ్మడి అనంతపురం జిల్లాలో నకిలీ వైద్యులపై అధికారులు కొరడా ఝుళిపించారు. అనంతపురం నగరంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలతో పాటు జిల్లా సర్వజన ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, అనేక ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్‌లు ఉన్నప్పటికీ కొంతమంది అనర్హులు వైద్యుల పేరుతో చలామణి అవుతూ ప్రజలకు చికిత్స అందిస్తున్నారన్న సమాచారం అధికారుల దృష్టికి చేరింది. దీంతో ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులు, నకిలీ వైద్యుల నిరోధక కమిటీ (యాంటీ క్వాకరీ కమిటీ) సభ్యులు శనివారం అనంతపురం నగరంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో అనుమానాస్పదంగా కొనసాగుతున్న క్లినిక్‌లను కమిటీ సభ్యులు ఆకస్మికంగా పరిశీలించారు. క్లినిక్‌లలో వైద్యం చేస్తున్న వ్యక్తుల విద్యార్హతలు ఏమిటి, ఏ వైద్య మండలిలో రిజిస్ట్రేషన్ కలిగి ఉన్నారు, ఏ విధమైన వైద్య సేవలు అందిస్తున్నారు, క్లినిక్ నిర్వహణకు అవసరమైన






అనుమతులు ఉన్నాయా, తదితర అంశాలపై ఆరా తీశారు. రోగులకు సూచిస్తున్న మందులు, ఉపయోగిస్తున్న వైద్య పరికరాలు, క్లినిక్‌లలో అందుబాటులో ఉన్న మందులు, సంబంధిత రికార్డులను కూడా పరిశీలించినట్లు సమాచారం. ఈ తనిఖీల్లో డాక్టర్ సుబ్బానాయుడు, డాక్టర్ ఏ.వి. సుబ్బారెడ్డి, డాక్టర్ శ్రీహరి కురువ తదితర ఏపీ మెడికల్ కౌన్సిల్, యాంటీ క్వాకరీ కమిటీ సభ్యుల బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద క్లినిక్‌ల వివరాలను సేకరించడంతో పాటు సంబంధిత వ్యక్తుల వైద్య అర్హతలు, రిజిస్ట్రేషన్ వివరాలను పరిశీలించినట్లు సమాచారం. తనిఖీలకు సంబంధించిన తదుపరి చర్యలపై అధికారికంగా వివరాలు వెల్లడించాల్సి ఉంది. నగరంలోని కొన్ని క్లినిక్‌లకు సంబంధించిన వివరాలు కూడా కమిటీ పరిశీలనలోకి వచ్చినట్లు తెలుస్తోంది. జి. రమణ, డాక్టర్ ఎస్. నాగేంద్ర కుమార్, డాక్టర్ రమేష్ పీఎంపీ, ఎం.డి. బాషా, వి. మనోహర్ తదితర పేర్లతో ఉన్న క్లినిక్‌లను అధికారులు పరిశీలించినట్లు సమాచారం. అయితే తనిఖీల్లో పేరు ఉండటం లేదా క్లినిక్‌ను పరిశీలించడం మాత్రమే సంబంధిత వ్యక్తి నకిలీ వైద్యుడని నిర్ధారించినట్లు కాదని, పూర్తి స్థాయిలో అర్హతలు, రిజిస్ట్రేషన్, అనుమతులను పరిశీలించిన అనంతరం మాత్రమే తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. వైద్య రంగంలో అనర్హులు ప్రవేశించడం ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారే అవకాశం ఉంది. సరైన వైద్య విద్య లేకుండా రోగులకు మందులు సూచించడం, ఇంజెక్షన్లు ఇవ్వడం, వ్యాధి తీవ్రతను గుర్తించకుండా చికిత్స చేయడం వంటి చర్యల వల్ల రోగుల ఆరోగ్యం మరింత విషమించే ప్రమాదం ఉంది. ముఖ్యంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు తక్కువ ఖర్చుతో చికిత్స లభిస్తుందన్న ఆశతో ఇలాంటి క్లినిక్‌లను ఆశ్రయించే పరిస్థితి ఉంటే, దానిని ఆసరాగా చేసుకుని అనర్హులు వైద్య సేవలు అందించడం మరింత ప్రమాదకరంగా మారుతుంది. అర్హత కలిగిన వైద్యులు అధికారిక రిజిస్ట్రేషన్‌తోనే ఆధునిక వైద్య విధానంలో సేవలు అందించాల్సి ఉంటుంది. అనధికారికంగా ఆధునిక వైద్యం చేయడాన్ని ఏపీ మెడికల్ కౌన్సిల్ తీవ్రంగా పరిగణిస్తోంది. ఇటీవల ప్రకాశం జిల్లాలో అనధికార వైద్యచర్యల ఆరోపణలతో ఓ మహిళ మృతి చెందిన ఘటనపై ఏపీ మెడికల్ కౌన్సిల్ యాంటీ క్వాకరీ కమిటీ ద్వారా విచారణకు ఆదేశించి, అర్హతలేని వ్యక్తులు ఆధునిక వైద్యం చేయడాన్ని సహించబోమని హెచ్చరించింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరిగిన తనిఖీలు ఈ నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కేవలం కొన్ని క్లినిక్‌లను తనిఖీ చేయడం కాకుండా నగరంలోని అన్ని అనుమానాస్పద క్లినిక్‌లపై నిరంతర నిఘా కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు. వైద్యుల అర్హతలు, రిజిస్ట్రేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అదే సమయంలో అర్హత కలిగిన వైద్యులపై తప్పుడు ఆరోపణలు రాకుండా పూర్తిస్థాయి ఆధారాలు, అధికారిక రికార్డుల ఆధారంగా విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. అనంతపురం వంటి వైద్య సౌకర్యాలు విస్తారంగా ఉన్న నగరంలోనే నకిలీ వైద్యుల చలామణిపై ఆరోపణలు రావడం ఆందోళన కలిగించే అంశంగా మారింది. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు యాంటీ క్వాకరీ కమిటీ తనిఖీలను మరింత విస్తృతం చేసి, అనర్హులు వైద్యం చేస్తున్నారనే ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారికి అడ్డుకట్ట వేసి.. నిజమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమయ్య 7
ఆదివారం 06 సెప్టెంబరు 2026

# పీఆర్సీ, డీఏ, సరెండర్ లీవుల మంజూరు పట్ల హర్షం

## సీఎం చంద్రబాబుకు, విద్యాసాగర్ కు కృతజ్ఞతలు తెలిపిన పులివెందుల ఏపీ ఎన్జీవో తాలూకా సంఘం




ప్రజాభూమి, పులివెందుల

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల చిరకాల సమస్యల పరిష్కారంలో సానుకూలంగా స్పందించి కీలక నిర్ణయాలు తీసుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కు పులివెందుల ఏపీ ఎన్జీవో సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పీఆర్సీ కమిటీ ఏర్పాటు, పెండింగ్ లో ఉన్న డీఏల మంజూరు, ఒక విడత సరెండర్ లీవుల మంజూరు వంటి ఉద్యోగుల చిరకాల డిమాండ్లను సాధించడంలో అహర్నిశలు కృషి చేసిన రాష్ట్ర ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ ఆలపర్తి విద్యాసాగర్ కు పులివెందుల తాలూకా ఉద్యోగుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పులివెందుల తాలూకా ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు గజ్జల జగన్నాథ రెడ్డి మాట్లాడుతూ గత కొంతకాలంగా ఉద్యోగులు పీఆర్సీ, డీఏలు, సరెండర్ లీవుల కోసం ఎదురుచూస్తున్నారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం వాటిని మంజూరు చేయడం పట్ల ఉద్యోగుల్లో హర్షం వ్యక్తమవుతోందని అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర నాయకత్వం చేస్తున్న కృషి అభినందనీయమని, భవిష్యత్తులో రావాల్సిన బకాయిలను కూడా త్వరితగతిన సాధిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జేఏసీ చైర్మన్ విద్యాసాగర్ కు పులివెందుల తాలూకా ఏపీ ఎన్జీవో సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఆయన నాయకత్వంలో ఉద్యోగుల ఐక్యత మరింత బలోపేతం అవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా కోశాధికారి రామ గంగాధర్ రెడ్డి యాదవ్, ఉపాధ్యక్షులు ప్రభుకుమార్, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## అంధబంధు స్వర్గీయ డా. పురుషోత్తమరెడ్డి 8వ వర్ధంతి - వైఎస్ మనోహర్ రెడ్డి ఘన నివాళి



ప్రజాభూమి, పులివెందుల

అంధబంధు, స్వర్గీయ డా. పురుషోత్తమరెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్సీపీ పులివెందుల బాధ్యులు వైఎస్ మనోహర్ రెడ్డి ఘన నివాళులర్పించారు. సౌమ్యుడు, స్నేహశీలి, మృదుస్వభావి, అజాత శత్రువుగా, అత్యుత్తమ నేత్ర వైద్యుడిగా అసంఖ్యాకంగా నేత్ర శస్త్ర చికిత్సలు నిర్వహించి ఎంతోమంది కళ్లలో వెలుగులు నింపిన మహనీయులు పురుషోత్తమరెడ్డి అని, మరణానంతరం తన కళ్ళను దానం చేసి మరో ఇద్దరికి చూపునిచ్చిన మహోన్నత వ్యక్తి అని మనోహర్ రెడ్డి కొనియాడారు. పులివెందుల ఉత్తమ శాసనసభ్యునిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన అందించిన సేవలు పులివెందుల చరిత్రలో సువర్ణా క్షరాలతో లిఖించబడతాయని, ఆయన మరణం లేని మహానాయకు నిగా చిరంజీవిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్సీపీ నాయకులు హాల్ గంగాధర్ రెడ్డి, పార్నపల్లి కిషోర్, వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డా. ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యవర్గ సభ్యులు శివాజీ, రాజారెడ్డి, మహమ్మద్ రఫీ, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడి జన్మదిన వేడుకలు

### - కేక్ కట్ చేసిన వేణుగోపాల్ రెడ్డి.. శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



ప్రజాభూమి, వేంపల్లె

టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మూలి వేణుగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలోని మహమ్మద్ షబ్బీర్ కార్యాలయంలో తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు మూలి గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో వేణుగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేణుగోపాల్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరింతకాలం ప్రజలకు సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి నాయకులు అహ్మద్ అలీ, షరీఫ్, భాష, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండలంలోని రాజీవ్ నగర్ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగడి నాగేంద్ర సౌజన్యంతో, ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి టి.సరళా దేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పిల్లల భవితవ్యాన్ని తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని అన్నారు. అంగడి నాగేంద్ర, హేమలత మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టి ఉపాధ్యాయుడిగా ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది, భారత ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా, మహా తత్వవేత్తగా ఎదిగిన రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులకు బహుమతులు అందజేసి దుశ్శాలువాల తో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి.హేమలత, వై.స్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్గీయ చవ్వా విజయశేఖర్ రెడ్డి 71వ జయంతి - దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ



ప్రజాభూమి, పులివెందుల

ప్రముఖ పారిశ్రామికవేత్త, సేవాస్ఫూర్తి ప్రదాత స్వర్గీయ చవ్వా విజయశేఖర్ రెడ్డి 71వ జన్మదినోత్సవం సందర్భంగా పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవన్ లో ఘనంగా నివాళులర్పించి, దివ్యాంగులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. చవ్వా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్సీపీ పులివెందుల ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా విజయశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం 30 మంది దివ్యాంగుల కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ చవ్వా వెంకటసుబ్బారెడ్డి కుమారుడిగా తండ్రికి తగ్గ తనయుడిగా, విజయ్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ను స్థాపించి మైనింగ్, కన్ స్ట్రక్షన్ రంగాలలో తనదైన ముద్ర వేసి ఎంతోమందికి ఉపాధి కల్పించిన గొప్ప వ్యాపారవేత్త విజయశేఖర్ రెడ్డి అని కొనియాడారు.



పులివెందులలో విజయ హోమ్స్ గేటెడ్ కమ్యూనిటీ ద్వారా నాణ్యమైన, ఆధునిక గృహాలను నిర్మించడ మే కాకుండా తాను సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని సమాజ సేవకు, ఉచిత తాగునీటి సరఫరా, నిరుపేదలు, అనాథలు, వికలాం గుల సేవకు వినియోగించిన మహనీయుడని అన్నారు. చవ్వా కుటుంబ వినీలాకాశంలో వెలుగొందే ధృవతారగా ఆయన చిరస్మరణీయంగా నిలిచిపోతారని పేర్కొన్నారు. స్వర్గీయ విజయశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం దివ్యాంగులకు చేయూతనందించిన ఆయన సతీమణి సునీతమ్మ, కుమారుడు చవ్వా దుష్యంత్ రెడ్డికి వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డా. ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, పట్టణ వైఎస్ఆర్సీపీ నాయకులు హాల్ గంగాధరరెడ్డి, పార్నపల్లి కిషోర్, టైలరింగ్ ట్రైనింగ్ టీచర్ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### -భాకరాపేట జడ్పీ హైస్కూల్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళి




సిద్ధవటం, ప్రజాభూమి:

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం భాకరాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీకేశమ్మ మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజానికి ఉత్తమ పౌరులను అందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రతి ఏటా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. 1952 నుంచి 1962 వరకు భారత ఉపరాష్ట్రపతిగా, 1962 నుంచి 1967 వరకు రాష్ట్రపతిగా ఆయన దేశానికి సేవలందించారని గుర్తుచేశారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మహనీయుడి స్ఫూర్తితో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్ర, విజయబాబు, గురవయ్య, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ వృషభాచలేశ్వర స్వామివారికి ప్రత్యేక పూల అలంకరణ

### - శ్రావణమాసం నాలుగో శనివారం భక్తుల సందడి..

### అన్నప్రసాద వితరణ



ప్రజాభూమి, వేంపల్లె

పాపాగ్ని నదీతీరాన ఎద్దుల కొండపై వెలసిన శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం నాలుగో శనివారం సందర్భంగా స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూల అలంకరణ, పూజలు నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె. సుభాష్ తెలిపారు. ఆలయ ముఖ్య అర్చకులు హరి ప్రవీణ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి.



ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. కడప జిల్లాతో పాటు పొరుగు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ పాలకమండలి చైర్మన్ పి.వి. రమణ తెలిపారు. భక్తుల కోసం స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్ ఏరియా ఫ్రెండ్స్ అసోసియేషన్, వల్లపు శివలక్ష్మి--భార్గవ్ దంపతుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. దాతలను ఆలయ సంప్రదాయం ప్రకారం పాలకమండలి చైర్మన్ పి.వి. రమణ, ఈఓ కె. సుభాష్ సత్కరించారు. ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యుడు నాగిశెట్టి సునీల్, దేవస్థాన సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సత్కారం



ప్రజాభూమి, పులివెందుల

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయ, అధ్యాపక సభ్యులు వెంకటనారాయణ, గురుప్రతాప్ రెడ్డి, రామమోహన్ రెడ్డిలకు ఘన సత్కారం నిర్వహించారు. ముందుగా డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం ఉపాధ్యాయులకు దుశ్శాలువలు కప్పి జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి, జేఎన్టీయూ వైస్ ప్రిన్సిపల్ శేష మహేశ్వరమ్మ, ఉపాధ్యాయ బృంద సభ్యులు సుబ్బారెడ్డి, శ్రీదేవి, సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి సీఎం సహాయ నిధి భరోసా



సిద్ధవటం, ప్రజాభూమి : పేద, నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరంలా ఉపయోగపడుతోందని టీడీపీ నేత జింక శ్రీనివాసులు అన్నారు. శనివారం మాధవరం--1 ఎస్కేఆర్ నగర్‌లోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న ఎస్కేఆర్ నగర్‌కు చెందిన చింతగింజల ఓబులమ్మ ఆలే మహిళ కడప, హైదరాబాద్‌లోని ఆసుపత్రుల్లో చికిత్స పొందారని తెలిపారు. రాయలసీమ టీడీపీ కోఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి సహకారంతో ఓబులమ్మకు రూ. 1,41,610 సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైందని, కడప నగరంలోని తన కార్యాలయంలో బాధితురాలికి చెక్కును అందజేసినట్లు శ్రీనివాసులు తెలిపారు. నిరుపేదలకు అండగా నిలుస్తూ సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉక్కడాల శివ, జొన్నాదుల శ్రీనివాసులు, గుండ్ల సుబ్బరాయుడు, బిట్ట రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయాలపై ఎక్సైజ్ దాడులు

### - 22 మద్యం సీసాల స్వాధీనం.. నలుగురిపై కేసులు నమోదు



సిద్ధవటం, ప్రజాభూమి: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా సిద్ధవటం ఎక్సైజ్ పరిధిలోని సిద్ధవటం, ఒంటిమిట్ట, అట్లూరు మండలాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న గొలుసు దుకాణాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ తెలిపారు. శనివారం సిద్ధవటం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ, గత నాలుగు రోజులుగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో అక్రమ మద్యం విక్రయాలకు పాల్పడుతున్న దుకాణాలను గుర్తించి దాడులు చేపట్టామని, ఈ సందర్భంగా 22 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మద్యం విక్రయిస్తూ పట్టుబడిన వెంకటయ్య, నాగిరెడ్డి, భాగ్యమ్మ, సహదేవ్‌లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ నారాయణ పాల్గొన్నారు.

## శ్రీ మందగిరి శనీశ్వరునికి ప్రత్యేక పూజలు



సిద్ధవటం, ప్రజాభూమి: మండలంలోని భాకరాపేట సమీపంలో వెలసిన శ్రీ మందగిరి శనీశ్వరాలయానికి శనివారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని శనీశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి తైలాభిషేకాలు నిర్వహించి, కాయ కర్పూరం సమర్పించారు. అనంతరం దీపారాధనలు చేసి ఆలయం చుట్టూ తొమ్మిది ప్రదక్షిణలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరడంతో ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. శనిదోష నివారణ కోసం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య హైస్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### - ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు
### - కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి




ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించామని పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి తెలిపారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల తమ గౌరవం, కృతజ్ఞతను చాటుతూ నృత్యాలు, నాటికలు, ప్రత్యేక వేషధారణలు, ప్రసంగాలతో అలరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ, మంచి విలువలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులు కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డిని ఘనంగా సన్మానించారు. విద్యార్థులు తమ కోసం ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమాలు ఎంతో ఆనందాన్ని కలిగించాయని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల నృత్యాలు, నాటికలు, ప్రత్యేక వేషధారణలు, ప్రసంగాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.

## గానుగపెంట పంచాయతీ పెన్నంవారిపల్లిలో బీజేపీ కార్యకర్తల సమావేశం



ప్రజాభూమి పోరుమామిళ్ల

పోరుమామిళ్ల మండలం, పెన్నంవారిపల్లి : గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం, బూత్‌లు, శక్తి కేంద్రాల వారీగా నిర్మాణాన్ని పటిష్ఠం చేయడంపై బీజేపీ మండల కార్యకర్తల సమావేశంలో చర్చించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉండాలని సూచించారు. సమావేశంలో మండల అధ్యక్షుడు నారిశెట్టి నాగేంద్ర, జిల్లా అధికార ప్రతినిధి నారోజు రమణాచారి, అసెంబ్లీ కో-కన్వీనర్ పల్లంసెట్టి పండారి, ప్రధాన కార్యదర్శి దుళ్ల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కొమ్మినేని రవీంద్ర , కిసాన్ మోర్చా నాయకులూ తమ్మిశెట్టి రమణ , జనార్దన్, కేశవా, రామస్వామి, రెడ్డయ్య ,నారాయణ , ప్రసన్న , మనోజ్ ఇంకా తదితరులు పాల్గొన్నారు. పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసి ఎన్నికలకు సమన్వయంతో సిద్ధం కావాలని సమావేశంలో నిర్ణయించారు.

## హెడ్ కానిస్టేబుల్ గా పి. శివ మహేష్ కు పదోన్నతి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పి.శివ మహేష్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు. కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ఈ పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా పులివెందుల డీఎస్పీ మురళి శివ మహేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. పదోన్నతి పొందిన సందర్భంగా మరింత బాధ్యతాయుతంగా, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణలో, ప్రజా సేవలో శివ మహేష్ అందిస్తున్న సేవలను అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, తోటి పోలీస్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొని శివ మహేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిల్లు పెండింగ్ ఉందంటూ కనెక్షన్లు కట్!

## బిల్ రీడింగ్ తీసిన రోజే వైర్లు, మీటర్లు తొలగింపు... -చిన్నపిల్లలున్న ఇళ్లనూ కనికరించని సిబ్బంది

## "డబ్బులు కట్టండి... లేదంటే కరెంట్ ఉండదు" అంటూ వినియోగదారులపై ఒత్తిడి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

విద్యుత్ వినియోగదారులపై విద్యుత్ శాఖ సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. నెల రోజుల వరకు బిల్లు చెల్లించేందుకు గడువు ఉన్నప్పటికీ, బిల్ రీడింగ్ తీసిన రోజే ఇంట్లో పెండింగ్ బిల్లు ఉందనే కారణంతో విద్యుత్ కనెక్షన్‌ను తొలగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కనెక్షన్ కట్ చేయడమే కాకుండా మీటర్‌తో పాటు సర్వీస్ వైర్లు సైతం తీసుకెళ్లడం పట్ల వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో బిల్ కలెక్టర్లు, లైన్‌మెన్లు వినియోగదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెండింగ్ బిల్లు ఉందని చెప్పి వెంటనే డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. చేతిలో నగదు లేకపోతే కనెక్షన్‌ను కట్ చేసి వైర్లు, మీటర్ తీసుకెళ్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. ఇంకా దారుణంగా, ఇంట్లో చిన్న పిల్లలు ఉన్నా, వృద్ధులు ఉన్నా, అత్యవసర అవసరాలు ఉన్నా పట్టించుకోకుండా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. విద్యుత్ లేకపోవడంతో తాగునీరు, ఫ్యాన్లు, ఫ్రిజ్, పిల్లల చదువులు, అత్యవసర వైద్య అవసరాలు వంటి అనేక సమస్యలు ఎదురవుతున్నాయని చెబుతున్నారు.

### "ఆన్‌లైన్‌లో కట్టండి... లేకపోతే ఆఫీసుకు వెళ్లండి"

కనెక్షన్ తొలగించిన అనంతరం వినియోగదారులు బిల్లు చెల్లించి తిరిగి విద్యుత్ పొందేందుకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. "ఆన్‌లైన్‌లో బిల్లు చెల్లించి రండి లేదా విద్యుత్ కార్యాలయానికి వెళ్లి బిల్లు కట్టి, అక్కడి నుంచి రసీదు తీసుకొచ్చి చూపించండి... అప్పుడే కనెక్షన్ ఇస్తాం" అంటూ సిబ్బంది చెబుతున్నారని వినియోగదారులు అంటున్నారు. బిల్లు చెల్లించేందుకు నిర్ణీత గడువు ఉన్నప్పుడు, ఆ గడువు పూర్తికాకముందే విద్యుత్ సరఫరా నిలిపివేయడం ఎంతవరకు సమంజసమని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం, మరోవైపు బిల్లు చెల్లించే ప్రక్రియలో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ఏమిటని నిలదీస్తున్నారు.





### తిరుపతిలోనే కాదు... రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితా?

ఈ తరహా ఫిర్యాదులు తిరుపతి జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి కూడా వినిపిస్తున్నాయని వినియోగదారులు చెబుతున్నారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో జరుగుతున్న వ్యవహారాలపై దృష్టి సారించి, సిబ్బంది చర్యలను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.

బిల్లులు వసూలు చేయడం శాఖ బాధ్యతే అయినప్పటికీ, అందుకు ఒక పద్ధతి, నిబంధన, వినియోగదారులకు ఇచ్చే గడువు ఉండాలని ప్రజలు కోరుతున్నారు. నోటీసులు, బకాయి చెల్లింపులకు సంబంధించిన నిబంధనలను పాటించకుండా ఇష్టారాజ్యంగా కనెక్షన్లు తొలగిస్తే సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బిల్ కలెక్టర్లు, లైన్‌మెన్ల వ్యవహారశైలిపై విచారణ చేపట్టాలని, వినియోగదారులను అవమానించేలా లేదా బెదిరించేలా వ్యవహరించకుండా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

అదే సమయంలో, బిల్లుల వసూళ్ల పేరుతో చేతికి నగదు తీసుకోవడం, రసీదు ఇవ్వకుండా చెల్లింపులు స్వీకరించడం వంటి ఆరోపణలు ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు విద్యుత్ సేవలు అందించాల్సిన శాఖ... ప్రజలకు భారం కాకుండా, నిబంధనల ప్రకారం, పారదర్శకంగా, మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని పలువురు సూచిస్తున్నారు.

### అధికారుల వివరణ

ఈ విషయంపై విద్యుత్ శాఖ అధికారులను వివరణ కోరగా, "వినియోగదారుల ఇళ్లలో చిన్నపిల్లలు ఉన్నారా? వృద్ధులు ఉన్నారా? అనేది మాకు సంబంధం లేదు. బిల్లు పెండింగ్‌లో ఉంటే నిబంధనల ప్రకారం విద్యుత్ కనెక్షన్‌ను కట్ చేస్తాం. బిల్లులు సకాలంలో చెల్లించాల్సిన బాధ్యత వినియోగదారులదే. బకాయిలు ఉంటే విద్యుత్ సరఫరా నిలిపివేయడం తప్పనిసరి. అయితే వినియోగదారులు ఇబ్బందులు పడకుండా ప్రతి నెలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, బిల్లుల చెల్లింపు, గడువులు, విద్యుత్ వినియోగ నిబంధనలపై ప్రజలకు ముందస్తుగా అవగాహన కల్పిస్తాం" అని అధికారులు తెలిపారు. అయితే గడువు, నోటీసులు, కనెక్షన్ తొలగింపునకు సంబంధించిన నిబంధనలు పాటిస్తున్నారా? అనే అంశంపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

# లక్షలాది మంది భక్తుల రాక.. ఇస్కాన్‌లో తప్పిపోయిన 22 మంది చిన్నారులు, వృద్ధులను కుటుంబ సభ్యులతో కలిపిన పోలీసులు

## భారీ రద్దీ మధ్య పటిష్ట భద్రతా చర్యలు - ప్రత్యేక కమాండ్ కంట్రోల్ ద్వారా నిరంతర పర్యవేక్షణ

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా తిరుపతి ఇస్కాన్ ఆలయంలో భక్తుల భద్రతకు జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు లక్షలాది మంది భక్తులు తరలిరాగా, రాత్రి 3 గంటల వరకు స్వామివారి దర్శనం కొనసాగింది. భారీగా తరలివచ్చిన భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో బందోబస్తు నిర్వహించారు. భక్తుల రద్దీని సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించారు. భక్తుల రాకపోకలు, క్యూలైన్లు, ఆలయ పరిసరాలు, రద్దీ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించారు. ఈ క్రమంలో భారీ భక్తుల రద్దీ కారణంగా కొంతమంది చిన్నారులు, వృద్ధులు తమ కుటుంబ సభ్యుల నుంచి అనుకోకుండా విడిపోయారు. ఈ సమాచారం అందిన వెంటనే కమాండ్ కంట్రోల్ సిబ్బంది అప్రమత్తమై తక్షణమే స్పందించి, తప్పిపోయిన వారిని గుర్తించి పోలీసుల సంరక్షణలోకి తీసుకున్నారు. అనంతరం వారి వివరాలను సేకరించి కుటుంబ సభ్యుల ఆచూకీ కోసం పోలీసు సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టారు. కుటుంబ సభ్యులను గుర్తించిన అనంతరం వివరాలను ధృవీకరించి మొత్తం 22 మంది చిన్నారులు, వృద్ధులను క్షేమంగా వారి కుటుంబ సభ్యులతో పునఃకలిపారు. భారీ భక్తుల రద్దీలో కుటుంబ సభ్యుల నుంచి విడిపోయిన వారికి సకాలంలో స్పందించి రక్షణ కల్పించడంతో పాటు, వారిని తిరిగి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చడంలో పోలీసు సిబ్బంది చూపిన అప్రమత్తత, సమన్వయం, మానవీయ సేవలను పలువురు అభినందించారు. తమ ఆప్తులను క్షేమంగా తిరిగి పొందిన కుటుంబ సభ్యులు పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. లక్షలాది మంది భక్తులు పాల్గొన్నప్పటికీ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీస్ శాఖ చేపట్టిన పటిష్టమైన భద్రతా చర్యలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు, స్వామివారి దర్శన కార్యక్రమం, ఇతర కార్యక్రమాలన్నీ ప్రశాంతంగా ముగిశాయి. భక్తుల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన ప్రాధాన్యత అని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ తెలిపారు. ముఖ్యంగా భారీ రద్దీ ప్రాంతాల్లో చిన్నారులు, వృద్ధుల రక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని పేర్కొన్నారు. భక్తులు కూడా రద్దీ ప్రాంతాల్లో తమ పిల్లలు, వృద్ధులు, కుటుంబ సభ్యుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా కుటుంబ సభ్యుల నుంచి విడిపోయినట్లయితే వెంటనే సమీపంలోని పోలీసు సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.



# ముఖ్యమంత్రి సహాయానిధి 28 వ విడత 54 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన గూడూరు ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

నియోజకవర్గంలో రెండేళ్లలో 1110 మందికి 7 కోట్ల 61 లక్షల 82 వేల రూపాయలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వంది- డాక్టర్ పాశం సునీల్ కుమార్ .అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 32 లక్షల 62 వేల రూపాయుల- 54 చెక్కులను పంపిణీ చేసిన గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం సునీల్ కుమార్ .

గూడూరు పట్టణం లబ్ధిదారుల వివరాలు..

గొట్టిపల్లి జనార్ధన్ రెడ్డి ,ఎన్ఆర్ పేట,107168

సారంగం సుబ్రమణ్యం ,వాముల మిట్ట,15541

అరవాక మునిలక్ష్మి,పిఎస్ఆర్ పార్క్,77735

ఉటి శ్రీదేవి,సత్రాపు వీధి,135976

చీకోలు సుజాత,చవటపాలెం,57446

మహమ్మద్ మహబూబ్ జానీ,తూర్పు గూడూరు,52800

అమీనా మొహమ్మద్ మసీద్ వీధి,37724

చాట్ల సునీత, అరుంధతి పాలెం,30028

తుపిలి నరసింహ రావు,కరణాల వీధి,15000

గూడూరు మండలం లబ్ధిదారుల వివరాలు

కొండూరు జనార్ధన్ రాజు, కండ్రా గ్రామం,40000

తుపిలి పూజిత, నెల్లటూరు గ్రామం,31544

నాగిల్ల సుజాత, నెల్లటూరు గ్రామం,31544

పురిని శిరిషా,చెంబడి పాలెం గ్రామం,30028

భీమవరపు శ్రీనివాసుల రెడ్డి , తిప్పవరపు గ్రామం,45688

బొమ్మిరెడ్డి రత్న రెడ్డి , విందురు గ్రామం,16084

గెద్రి వెంకట స్వామి, మెకనూరు గ్రామం,66595

వుప్పు సందీప్, అయ్యవారి పాలెం గ్రామం,169273

నీరుపాక రేణుకమ్మ, రామలింగపురం గ్రామం,23920

పల్లా రమణయ్య, మెకనూరు గ్రామం,13800

కల్లూరు జీవన జ్యోతి, మంగళాపూర్ గ్రామం,61843

చిల్లకూరు మండలం లబ్దిదారుల వివరాలు

భీమతోటి కౌషిక్ నంధన్ చైల్డ్ ఎ/శీ భీమతోటి సునీత, చిల్లకూరు గ్రామం,67113

బాలెం రమణయ్య, ముత్యాలపాడు గ్రామం,38029

ఎరగరాజు రమణమ్మ, మనేగుంట గ్రామం,112180

పుచకాయుల శేషమ్మ, తిమ్మనగరి పాలెం గ్రామం,52800

యనమల రమణమ్మ, అన్నంబక గ్రామం,16200

మేకల కోటమ్మ, బల్లవోలు గ్రామం,44534

కోట మండలం లబ్ధిదారుల వివరాలు

జాంగిటి భరతమ్మ, కొక్కుపాడు గ్రామం,53795

వలగటి రామచంద్రారెడ్డి, కొక్కుపాడు గ్రామం,59901





కడివేటి పద్మమ్మ, కోట గ్రామం,40800

కాకు ముత్యాలయ్య మరణం జ/శీ కాకు వెంకటమ్మ, లక్ష్మక్క కండ్రిగా గ్రామం,506118

వరాల సునీత, లక్ష్మణక్క కండ్రిగా గ్రామం,30028

షేక్ మహబూబే , చిట్టేడు గ్రామం,63884

సొల్లెటి వెంకట సుబ్బమ్మ, కోట గ్రామం,15795

సతేనా కిరణ్ కుమార్ , కోట గ్రామం,50896

జాంగిటి శ్రీనివాసులు, ఉత్తమ నెల్లూరు గ్రామం,62734

పెళ్ళూరు శ్రీనివాసులు, ఉత్తమ నెల్లూరు గ్రామం,31084

సోల కమక్షమ్మ, వాంజివాక గ్రామం,40740

బల్లి రమణయ్య, చెండోడు గ్రామం,23084

యల్లపల్లి రమణయ్య, కేశవరం గ్రామం,32700

వాకడు మండలం లబ్ధిదారుల వివరాలు

ఎలుగు చెంచు కుమార్, కొండాపురం గ్రామం,68734

చెవురు పుష్ప , వాకాడు గ్రామం,23920

చినగా నతీష్ , ముట్టెంబేకా గ్రామం,63881

దార బుజ్జమ్మ, జువ్వినట్టు గ్రామం,45795

ఎంబెటి నరసయ్య, బుల్లవారిపాలెం గ్రామం,46534

నెల్లూరు వెంకట రమణయ్య , పల్లిపాలెం గ్రామం,15180

తిరుపతి వెంకట లక్ష్మమ్మ, ముట్టెంబాక గ్రామం,58341

చిట్టమూరు మండలం లబ్ధిదారుల వివరాలు

తలారి సుబ్రమణ్యం, ఆరూరు గ్రామం,61884

కోర దనుంజయ నాయుడు, చిట్టమూరు గ్రామం,34100

గోనుపల్లి ముని రత్నయ్య , అరవపాలెం గ్రామం,44185

నలమక శిరీష, గుణపాడు గ్రామం,25000

రాచగొల్లు ఆనంద, మల్లం గ్రామం,81534

కోనతం కృష్ణయ్య, మెట్టు గ్రామం,34324

పట్టురు పోలమ్మ, పెళ్ళకూరు గ్రామం,175989

ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యేని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గూడూరు లయన్స్ క్లబ్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో సేవా కార్యక్రమ ములు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కడివేడు గ్రామ ప్రాథమిక పాఠశాల యందు గూడూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కే శివయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వాటర్ ఫిల్టర్ అదేవిధంగా నాంచారంపేట ప్రాథమిక పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ లయన్ రవిచంద్ర రెడ్డి దాతృత్వంతో లైన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ ఆదిశేష రెడ్డి చేతుల మీదుగా అందించడమైనది. ఈ సందర్భంగా రీజనల్ చైర్మన్ ఆదిశేషారెడ్డి మాట్లాడుతూ లైన్స్ ఇంటర్నేషనల్ ప్రపంచంలో ఏ విపత్తు జరిగిన తక్షణమే ఆదుకుంటుందని మొన్న జరిగిన నేపాల్ వరదల్లో కూడా 2 లక్షల ,డాలర్లు సహాయం అందించడం జరిగిందని తెలిపారు. లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ గూడూరు లయన్స్ క్లబ్ పేద విద్యార్థుల అభివృద్ధికి మరియు పేదల ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తుందని తెలిపారు తదుపరి ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయులను ఎస్ వెంకటేశ్వర్లు డి వెంకట రమణయ్య శ్రీ శిరీష్ గారిని సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ మనుబోలు రూపేష్ రెడ్డి సెక్రెటరీ పప్పు వీరేంద్రనాథ్ ట్రెజరర్ రవిచంద్ర రెడ్డి సీనియర్ సభ్యులు మల్లెమాల మురళి రెడ్డి రామ్మోహన్ రావు జక్కం రెడ్డి శ్రీనివాసులు రెడ్డి రామచంద్ర కళ్యాణ సాయి ముంజులూరు రాధాకృష్ణ ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు మొదలవారు పాల్గొన్నారు.



# సురభి గో సంరక్షణ-శాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

## పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో గోపూజ, గోసేవ

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో రామచంద్రపురం మండలం సూరవారి పల్లి దగ్గర ఉన్న సురభి గో సంరక్షణశాలలో సెప్టెంబర్ 4న శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు, ప్రార్థనలు మరియు హారతులు నిర్వహించారు.



అనంతరం పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ గోశాలలోని గోవులకు అరటిపండ్లు స్వయంగా తినిపించి గోసేవ నిర్వహించారు. గోమాతకు సేవ చేయడం శ్రీకృష్ణుని ఆరాధనలో ఒక భాగమని, గోసేవ ద్వారా సనాతన ధర్మంలోని కరుణ, సేవాభావం వంటి విలువలను సమాజంలో పెంపొందించవచ్చని తెలిపారు. శ్రీకృష్ణుడు గోపాలుడిగా గోవులను సంరక్షించిన దైవ స్వరూపం అని, గోమాత సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ పేర్కొన్నారు. గోసేవను మరింత విస్తృతంగా చేపట్టి, గోవుల సంరక్షణకు ప్రజలు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీకృష్ణ నామస్మరణ, భజనలు మరియు ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

# వైకాపా యువ నేతలు బండి తేజ బండి మధుసూదన్ రెడ్డి దంపతుల జన్మదిన వేడుకలు

## ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కే. నారాయణస్వామి వైకాపా ఇన్చార్జ్ కే. కృపా లక్ష్మి

ప్రజా భూమి ప్రతినిధి,వెదురుకుప్పం

వెదురు కుప్పం మండలంలోని గంటా వారి పల్లికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత బండి మధుసూదన్ రెడ్డి ఆయన సతీమణి బండి తేజ జన్మదిన వేడుకలు ఒకే రోజున ఉండడం పూర్వజన్మ సుకృతమనే చెప్పాలి





అందులోనూ ఆయనకు రాజకీయ ఆరాధ్యులు మాజీ ఉపముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి, ఆయన కుమార్తె గంగాధర నెల్లూరు నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మి లు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆశీస్సులను అందించడం మరిచిపోలేని అనుభూతిని కలిగించిందని చెప్పాలి ముందుగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఉప ముఖ్యమంత్రి కళతూరు నారాయణస్వామి, కృపా లక్ష్మిలకు ఎంపిపి బండి నాగరాణి హేమ సుందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి, జడ్పిటిసి సభ్యులు చల్లపాళ్యం సుకుమార్, సీనియర్ నాయకులు మరకాల కుప్పం రామయ్య, శివాజీ, పెద్దబ్బరెడ్డి లు ఘనస్వాగతం పలికారు మేళ తాళాలను మంగళ వాయిద్యాలతో నడుమ టపాకాయలు పేలుస్తూ ఊరేగింపుగా వైఎస్సార్ విగ్రహాన్ని చేరుకుని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం అదేవిధంగా ఊరేగింపుగా సభావేదిక కు చేరుకున్నారు ఈ సందర్భంగా గంటవారిపల్లి గ్రామంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేసి పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి బాణాసంచాతో నారాయణస్వామి, కృపా లక్ష్మీ కి మధుసూదన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం బండి మధుసూదన్ రెడ్డి ఆయన సతీమణి పూజను సభావేదిక పై ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి తేజ మధుసూదన్ రెడ్డిలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లోకనాథరెడ్డి, వెంకటేష్ ,ధనుంజయ రెడ్డి, హేమ శేఖర్ రెడ్డి ,చిరంజీవి రెడ్డి, బాబు రెడ్డి ,విష్ణు, నాగరాజు, రామచంద్రారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కార్పొరేట్లకు కాదు..

## రైతులకు రుణమాఫీ చేయాలి - హేమలత

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు కాకుండా రైతులకు రుణమాఫీ చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి హేమలత డిమాండ్ చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో శనివారం రైతు సంఘం జిల్లా వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను, వాటి పరిష్కారాల మార్గాలను అన్వేషించారు. ముఖ్య అతిథిగా హాజరైన హేమలత మాట్లాడుతూ బడా కార్పొరేట్ల బాబులకు క్షల కోట్ల ప్రజాధనాన్ని రుణాల పేరిట మాఫీ చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశానికి అన్నం పెట్టే రైతును ఆదుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని సుప్రీంకోర్టు పదేపదే చెప్తున్నా, పెట్టుబడి సాయం, గిట్టుబాటు ధర అంశాల్లో పాలక ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు రెండు లక్షల మేర రుణమాఫీ చేయాలనీ, గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తిరుపతి జిల్లాలో ఆరు చక్కెర కర్మాగారాలు ఉండగా, ఐదు మూతపడ్డాయని పేర్కొన్నారు. వీటిలో రెండు సహకార రంగ ఫ్యాక్టరీలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సహకార రంగ ఫ్యాక్టరీలను తిరిగి తెరిపించి చెరుకు రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో సహకార మామిడి ఫ్యాక్టరీలు లేకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయనీ, ప్రభుత్వం స్పందించి పల్ప్ పరిశ్రమలు స్థాపించి మామిడి రైతులను ఆదుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా రైతాంగానికి అండగా నిలబడుకుంటే తగిన పర్యావసనాలు చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు పందికాళ్ళ మణి, జిల్లా అధ్యక్షులు అంగేరి పుల్లయ్య, రంగయ్య, ధనంజయులు, మనోహర్, గురవయ్య, విజయకుమారి, సుగాలమ్మ, చెన్నకేశవులు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

ఆదివారం 06 సెప్టెంబరు 2026


# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు -- విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యం**

**ప్రతి బిడ్డ పాఠశాలకు వచ్చేలా, నాణ్యమైన విద్య అందేలా చర్యలు**

**జిల్లాలో 65 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి ప్రశంశా పత్రాలు అందజేత : జిల్లా కలెక్టర్**





ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో కీలక సంస్కరణలను అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం ఉదయం తిరుపతి కచ్చపి కళాక్షేత్రంలో భారత మాజీ రాష్ట్రపతి, మహనీయ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్, అడిషనల్ ప్రాజక్ట్ కో ఆర్డినేటర్, సమగ్రశిక్ష భరత్ కుమార్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సమర్థ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో కీలక సంస్కరణల ను అమలు చేస్తోందన్నారు. మారుతున్న కాలానికి, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగ రంగాల అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా గత రెండు సంవత్సరాల్లో అర్హులైన ప్రతి విద్యార్థికి, కుటుంబంలో పిల్లల సంఖ్యతో సంబంధం లేకుండా నేరుగా తల్లుల ఖాతాల్లో ఆర్థిక సహాయం జమ చేసినట్లు తెలిపారు. తిరుపతి జిల్లాలో మొత్తం 2,58,000 మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందగా, వారిలో 1,72,000 మందికి పైగా ఒకరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న కుటుంబాలకు చెందినవారేనని వివరించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టి, ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రాథమిక, ఫౌండేషన్, మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి వరకు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా వ్యవస్థను బలోపేతం చేశామన్నారు. ఒకే తరగతి గదిలో వివిధ తరగతుల విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు బోధించే విధానానికి స్వస్తి పలికామని, ఈ సంస్కరణల ఫలితాలు రాబోయే నాలుగైదేళ్లలో స్పష్టంగా కనిపిస్తాయన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు జిల్లాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన 258 మంది విద్యార్థులకు 'షైనింగ్ స్టార్స్' అవార్డులు అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్--టీచర్ మీటింగ్స్ నిర్వహించడం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒకే వేదికపైకి వచ్చి విద్యార్థుల చదువు, ప్రవర్తన, పాఠ్యేతర కార్యక్రమాలు, తోటి విద్యార్థులతో వారి ప్రవర్తన తదితర అంశాలపై చర్చించే అవకాశం కల్పించామన్నారు.

విద్యార్థులు కేవలం పాఠ్యాంశాల్లోనే కాకుండా క్రీడలు, సంగీతం, నృత్యం, పఠనం తదితర రంగాల్లోనూ రాణించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని,మార్కులు, ర్యాంకులు మాత్రమే విద్యార్థుల ప్రతిభకు కొలమానం కాదన్నారు. క్రీడలు, ఇతర పాఠ్యేతర కార్యక్రమాలు విద్యార్థుల మానసిక, శారీరక వికాసానికి దోహదపడతాయన్నారు. తరగతిలో మొదటి స్థానాల్లో నిలిచే విద్యార్థులపైనే కాకుండా ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు సమాన శ్రద్ధ చూపాలని, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందించాలన్నారు. చిన్న వయస్సు నుంచే ఐఐటీ, సివిల్స్ వంటి పోటీ పరీక్షల పేరుతో విద్యార్థులపై అధిక ఒత్తిడి తీసుకురావడం సరికాదని, విద్యార్థుల ఆసక్తి, సామర్థ్యాలను గుర్తించి సరైన మార్గదర్శకత్వం అందించాలన్నారు. సాంకేతికత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ పొందాలని సూచించారు. విద్యార్థులు ఇంటర్నెట్, సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. ఉపాధ్యాయుడి మానవతా స్పర్శ విద్యార్థి జీవితాన్ని మార్చగలదని, సమాజంలో నూతన తరాన్ని తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు.

స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ.. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి వారికి సరైన ప్రోత్సాహం అందించడంలో గురువులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, అది బాధ్యత, తపస్సు, మహత్తరమైన సామాజిక సేవ అని అన్నారు. గత 100 రోజులుగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేసి, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, రోజువారీ పరీక్షలు నిర్వహిస్తూ వారి విద్యా ప్రగతికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ మార్గదర్శకత్వంలో 36 మండలాల్లో 36 రోజుల పాటు 'బడి పిలుస్తోంది' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని, వేసవి సెలవుల్లో కూడా ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి బడికి దూరమైన పిల్లలను గుర్తించడంతో పాటు, సుమారు 2,500 మంది ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించినట్లు తెలిపారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాల బోధనతో పాటు సైన్స్‌పై శాస్త్రీయ దృక్పథం, క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, యోగా, మెడిటేషన్ ద్వారా మానసిక ప్రశాంతత, 'నో డ్రగ్స్' కార్యక్రమాల ద్వారా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను గుర్తించి అవార్డులతో సత్కరించడం ద్వారా వారి సేవలను గౌరవిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అమలు చేస్తున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. "ప్రతి బిడ్డ పాఠశాలకు రావాలి, చదువులో రాణించాలి, సత్ప్రజగా ఎదగాలి. 'ప్రతి బిడ్డ మన బిడ్డ -- ప్రతి పాఠశాల మన బాధ్యత' అనే భావనతో విద్యాశాఖ ముందుకు సాగుతోంది" అని అయన తెలిపారు. అనంతరం జిల్లాలోని 65మంది ఉత్తమ ఉపాధ్యాయులకు దుస్సాలువ కప్పి ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మాజీ మంత్రి పరసారత్నం, యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ఆంధ్రప్రదేశ్ గ్రీన్ అండ్ బ్యుటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, నాయీ బ్రాహ్మన కార్పోరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, మెడికల్ కౌన్సిల్ చైర్మన్ హరి రావు,గ్రంధాలయ సంస్థ చైర్మన్ గురవారెడ్డి విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి చింతల్ గ్రామంలో రెవెన్యూ గ్రామ సభలో పట్టాదారుకు పాసు పుస్తకాల పంపిణీ: బొజ్జల బృందమ్మ





ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి రూరల్

మన్నవరం పంచాయతీ పరిధిలోని కొత్తపల్లి చింతల్ గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ గ్రామ సభ మరియు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో, కోలాహలంగా జరిగింది. ఈ విశేష కార్యక్రమానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ముఖ్య అతిథిగా విచ్చేసి, గ్రామ ప్రజల సమక్షంలో లబ్ధిదారులకు పాసు పుస్తకాలను అందజేశారు. గ్రామానికి చెందిన 64 మంది అర్హులైన రైతులకు మరియు నిరుపేదలకు పక్కా భూ హక్కులు కల్పిస్తూ కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను ఆమె స్వయంగా అందజేయడంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ, ప్రతీ పేద కుటుంబానికి, రైతుకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. భూ యజమానులకు సరైన హక్కులు కల్పించి వారి ఆస్తులకు భద్రత చేకూర్చాలనే సంకల్పంతో ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. రైతాంగ సంక్షేమం మరియు గ్రామీణాభివృద్ధే ధ్యేయంగా పాలన కొనసాగుతోందని ఆమె వివరించారు. కార్యక్రమంలో పాసు పుస్తకాలు అందుకున్న రైతులు బొజ్జల కుటుంబానికి, ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రంగనేని చెంచయ్య నాయుడు, మండల అధ్యక్షుడు అక్కింతల కృష్ణ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ కుంటిపూడి రమేష్, కృష్ణమ నాయుడు, యూనిట్ ఇంచార్జ్ రఘు, సుబ్బరాయులు, మనోహర్, మరియు స్థానిక కూటమి నాయకులు, రెవెన్యూ శాఖ అధికారులు, పంచాయతీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ మందిరాన్ని సందర్శించిన శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్

**"శ్రీకృష్ణ భక్తికి శ్రీకాళహస్తీశ్వరుని ఆశీస్సులు... ఆధ్యాత్మిక సేవలకు ఆలయ సహకారం శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలకు ఆలయ సహకారం -- భక్తుల ఆనందానికి మరింత ఊతం శ్రీకృష్ణ భక్తి... శ్రీకాళహస్తీశ్వరుని అనుగ్రహం... సనాతన సంప్రదాయాల పరిరక్షణే లక్ష్యం!"**



ప్రజా భూమి ప్రతినిధి

శ్రీకాళహస్తి టౌన్

పట్టణంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన శ్రీకృష్ణ మందిరాన్ని, ఆలయ కమిటీ సభ్యుల డి ఆర్ .చంద్ర శేఖర్ రామకృష్ణ, చెంచు రామయ్య, చిన్ని నాగేశ్వరరావు ఆహ్వానం మేరకు శ్రీకాళహస్తి ఆలయ ధర్మకర్త మండల అధ్యక్షుడు కొట్టే సాయి ప్రసాద్ సందర్శించి, శ్రీకృష్ణ పరమాత్మను దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ మందిరం ఆలయ కమిటీ సభ్యులు తమ కోరికలను సాయి ప్రసాద్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ప్రతి సంవత్సరం శ్రీకృష్ణాష్టమి పండుగ రోజున శ్రీకాళహస్తి ఆలయం తరఫున శ్రీకృష్ణ మందిరంలో భక్తులకు ప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించేలా ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగు మాడ వీధుల్లో శ్రీకృష్ణ స్వామివారి ఉత్సవ ఊరేగింపునకు అనుమతి మంజూరు చేయడానికి తన వంతు కృషి చేస్తానని కొట్టే సాయి ప్రసాద్ ఆలయ కమిటీ సభ్యులకు తెలిపారు. శ్రీకాళహస్తి ఆలయం తరఫున భక్తి, ఆధ్యాత్మికత, సనాతన సంప్రదాయాలకు సంబంధించిన కార్యక్రమాలకు సహకారం అందించేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు శ్రీకాళహస్తీశ్వర స్వామివారి చిత్రపటాలను, తీర్థప్రసాదాలను కొట్టే సాయి ప్రసాద్ భక్తిశ్రద్ధలతో బహూకరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాల్గొన్న భక్తులు, యిూదవ సంఘం సభ్యులు మరియు శ్రీకృష్ణ మందిరం కమిటీ సభ్యులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ సాయి ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# నైతిక విలువలతో కూడిన విద్యను అందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్

**-రాధాకృష్ణన్ మనవడు వెల్లడి**



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

నైతిక విలువలతో కూడిన విద్యను సర్వేపల్లి రాధాకృష్ణన్ అందించారని ఆయన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడం ఆనందంగా ఉందని రాధాకృష్ణన్ మనవడు కర్ణాటక రాష్ట్రం ఐఏఎస్ అధికారి వెంకటేషయ్య వెల్లడించారు గూడూరు ఆదిశంకర యూనివర్సిటీలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర యూనివర్సిటీలో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా కర్ణాటక రాష్ట్రం ఐఏఎస్ అధికారి మరియు సర్వేపల్లి రాధాకృష్ణన్ మనవడు వెంకటేషయ్య విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు పలు విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను యూనివర్సిటీ ఫౌండర్ వంకి పెంచలయ్య మరియు అధ్యాపకులు ఘనంగా సన్మానించారు ముఖ్య అతిథి వెంకట శేషయ్య మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ ఈ ప్రాంతంలోనే పుట్టి చదువుకొని ఉపాధ్యాయుడుగా ఎదిగి ఎంతోమందికి విద్యను అందించి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేశారని గుర్తు చేశారు ఆయన చేసిన సేవలను గుర్తించి ఆయన పుట్టిన రోజును ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటున్నారని తెలిపారు యూనివర్సిటీ ఫౌండర్ వంకీ పెంచలయ్య మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నూతనంగా గురుపూజోత్సవ కార్యక్రమం యూనివర్సిటీలో ఏర్పాటు చేశామని రాబోయే రోజుల్లో ఇంకా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు త్వరలో యూనివర్సిటీలో స్ప్రిచ్యువల్ డిపార్ట్మెంట్ను ఏర్పాటు చేస్తున్నామని ప్రతి ఒక్కరూ తమ గురువును ఎక్కడ ఉన్నా గుర్తుంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కులదీప్ దగార్,బిక్షమయ్య,సునీల్ గుప్తా, శ్రీనివాసన్ ,వి ఆర్ కె ,కొండారెడ్డి ,రిజిస్టర్ రాజయ్య, ప్రిన్సిపాల్ ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు

# చెన్నూరులో అగ్నిప్రమాదం

**సకాలంలో స్పందించిన**

**చెన్నూరు టీడీపీ నాయకులు మట్టం మురళి**

**సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టిన అగ్నిమాపక సిబ్బంది మరియు రూరల్ ఎస్సై తిరుపతయ్య, వన్ టౌన్ సిఐ శేఖర్ బాబు**



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గూడూరు మండలం, చెన్నూరులో శివాలయం ఎదురుగా ఉన్న ఇంటిలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి భర్త, టీడీపీ నాయకులు మట్టం మురళి వెంటనే స్పందించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చి పెద్ద ప్రమాదాన్ని నివారించారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.సకాలంలో స్పందించి ప్రమాదాన్ని నివారించిన మట్టం మురళికి స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కలవపూడి సుబ్బమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి భావోద్వేగంతో నివాళులర్పించారు: బొజ్జల బృందమ్మ



ప్రజా భూమి ప్రతినిధి

శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి మండలం, రెడ్డివల్లె గ్రామానికి చెందిన ఆయకట్టు ప్రెసిడెంట్ తిరుపాలు ధర్మపతి 'కలవపూడి సుబ్బమ్మ' అకాల మరణం పట్ల శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే రెడ్డిపల్లెలోని వారి నివాసానికి చేరుకున్న బొజ్జల బృందమ్మ సుబ్బమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి భావోద్వేగంతో నివాళులర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న తిరుపాలుని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కష్ట సమయంలో బొజ్జల కుటుంబం వారికి అండగా ఉంటుందని, అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. సుబ్బమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఈ తీరని లోటును తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

# సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం




ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గూడూరు ఆంధ్ర మహిళా మండలి మరియు ఇన్నర్ విల్ క్లబ్ సభ్యులు సహకారంతో ప్రతి నెల దివ్యాంగులకు నిత్యవసర సరుకులు అందజేయడం సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాల నిర్వహిస్తామని ఇన్నర్ విల్ క్లబ్ అధ్యక్షురాలు నిర్మల వెల్లడించారు. గూడూరు పట్టణంలోని త్యాగరాజు వీధిలో ఉన్న శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్ర మహిళా మండలి మరియు ఇన్నర్ విల్ క్లబ్ సభ్యుల సహకారంతో దివ్యాంగులకు నిత్యవసర సరుకులు అందజేశారు క్లబ్ అధ్యక్షురాలు నిర్మల మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా రెడ్ సంస్థ దివ్యాంగులకు నిత్యవసర సరుకులు అందిస్తుందని గత కొన్ని సంవత్సరాలుగా క్లబ్ సభ్యులు ప్రతినెల ఒక్కొక్క సభ్యురాలు ఆర్థిక సహాయం అందిస్తూ సరుకులు అందజేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సుప్రియ ,పవిత్ర, విష్ణు వందన, స్నేహలత ,సుధీర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# బాలుకి మండల విద్యా శాఖ సన్మానం



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ లో పనిచేస్తున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కయ్యూరు బాలసుబ్రమణ్యం,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ తరపున ఫిన్లాండ్ విద్యా అధ్యయన పర్యటనకు వెళ్లి వచ్చిన సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండలం విద్యా శాఖ సన్మానం చేసారు. మండలాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకొని వెళ్ళి, వినూత్న అధ్యయన నైపుణ్యాలతో విద్యా వ్యవస్థ లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొని రావాలని మండలం విద్యా శాఖ అధికారులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో భారతి,మునితిరుమలయ్,భాస్కర్,గోమతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, మహోన్నత తత్వవేత్త, ఆదర్శ ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల ఉన్న గౌరవం, ప్రేమాభిమానాలను చాటుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలను బోధించడం, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా సత్కరించడం వంటి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎ. రూపాదేవి గారు మాట్లాడుతూ "విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు ఉపాధ్యాయులు. వారి సేవలకు గౌరవం, కృతజ్ఞతలు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని, "ఒక మంచి ఉపాధ్యాయుడు పాఠాలను మాత్రమే బోధించడు... విద్యార్థుల జీవితాలకు సరైన దిశను చూపిస్తాడు." అని తెలిపారు. ఎ.జి.యం. సురేష్ గారు మాట్లాడుతూ "విద్యార్థి విజయానికి తొలి అడుగు గురువు బోధన... ఆ విజయానికి చిరునామా గురువు ఆశీర్వాదం." అని తెలిపి ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్ బాలాజీ, జోనల్ కోఆర్డినేటర్స్ శ్రీనివాసులు, లావణ్య, డీన్ త్రివేణి, ఇన్చార్జులు శ్రీహరి, వంశీ, కల్పన, వాసంతి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గురుపూజోత్సవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన తిరుపతి జిల్లా కలెక్టర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

గురుపూజోత్సవ దినోత్సవ సందర్భంగా తిరుపతిలోని కచ్చేపీ ఆడిటోరియం నందు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయిలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మరియు నెల్లూరు అర్బన్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు డాక్టర్ రెడ్డివారి గురవారెడ్డి అనంతరం చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురవారెడ్డి మాట్లాడుతూ ఈరోజు గురుపూజోత్సవ దినోత్సవాన్ని విద్యావేత్త మాజీ రాష్ట్రపతి భారతరత్న అయినటువంటి సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా గురుపూజోత్సవ దినోత్సవం గా జరుపుకోవడం ఆనవాయితీగా జరుగుతుంది 65వ గురుపుజోత్సవ దినోత్సవ సందర్భంగా కార్యక్రమం నిర్వహించడం 65 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని సత్కరించడం అభినందనీయమని గురువారెడ్డి అన్నారు ఈరోజు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ సారధ్యంలో విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో పనిచేస్తా ఉంది దానికి నిదర్శనమే ప్రతి ఒక్కరికి విద్యను అందించాలని కేజీ నుంచి పీజీ వరకు ఉచితంగా అందించాలని లక్ష్యముతో పని చేస్తూ దాంట్లో భాగంగా 67 లక్షల పై చిలుకు ఉన్నటు వంటి విద్యార్థులు తల్లుల అకౌంట్లో తల్లికి వందనం కార్యక్రమం ద్వారా 15వేల రూపాయలను జమ చేసిన టువంటి జవాబుదారీ ప్రభుత్వం కూటమీ ప్రభుత్వం అన్నారు విద్యా మంత్రివర్యులు నారా లోకేష్ విద్యా వ్యవస్థలో సహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని సమూల మార్పులకు శ్రీకారం చుట్టా తూ ఉత్తమ ఉపాధ్యాయులతో వారి క్యాంపు కార్యాలయం నందు ప్రత్యేకంగా వారితో సమావే శమై వారి ద్వారా విద్యా వ్యవస్థలో మార్పుల కోసం వారి సూచనలను తీసుకొని అమలు చేస్తున్నటువంటి మంత్రివర్యులు నారా లోకేష్ అని అన్నారు ఉపాధ్యాయ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి వారికి సముచితమైన ప్రాధాన్యత లక్ష్యంతో పని చేస్తున్నటువంటి ప్రభుత్వ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నారా లోకేష్ సారధ్యులు అనే విషయాన్ని తెలియపరుస్తున్నా మన్నారు అదేవిధంగా ఉమ్మడి జిల్లాలో ఉన్న గ్రంధాలయాలను ఉపాధ్యాయులంతా కూడా



విద్యార్థులందరినీ పుస్తకం పఠనంవైపు మగ్గు చూపే విధంగా వారిలో చైతన్యం తీసుకువచ్చి వారి యొక్క మేధాశక్తికి సరస్వతి దేవి నిలయాలైన గ్రంథాలయాలను వినియోగించుకునే విధంగా విద్యార్థి దశలోనే వారి నా విధంగా తయారు చేయాలని ఉపాధ్యాయులందరినీ విజ్ఞప్తి చేస్తున్నా మని ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురువారెడ్డి అన్నారు సమాజంలో ఉపాధ్యాయులకు ప్రముఖమైన స్థానం ఉంది ప్రతి పౌరుడికి విద్యను బోధించి క్రమశిక్షణ అలవర్చి సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు అనే విషయాన్ని ఈ యొక్క గురుపూజ దినోత్సవం ద్వారా తెలియపరుస్తున్నామని చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి అన్నారు భారతరత్న శ్రీసర్వేపల్లి రాధాకృష్ణ గారు కష్టాలు నష్టాలు పడి ఉన్నత శిఖరాలను నిర్వహించిన మహానుభావుడు పలు యూనివర్సిటీలలో అధ్యాపకుడిగా వైస్ ఛాన్సర్గా పనిచేసే మరి వారు భారతదేశానికి ఉపరాష్ట్రపతిగా రాష్ట్రపతిగా సేవలందించి తన జన్మదినాన్ని గురువులకి సత్కరించుకునే విధంగా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రోత్సహించిన మహానుభావుడు ఒక ఆదర్శప్రాయుడు అయినటువంటి సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా మరి ఈరోజు ఎంత పెద్ద ఎత్తున 65 సంవత్సరాలుగా ఈ గురుపూజోత్సవాన్ని జరుపుకోవడం అభినం దనీయం అని గురువారెడ్డి అన్నారు అనంతరం జరిగిన ఉత్తమ ఉపాధ్యాయులు ను కలెక్టర్ మరియు అతిథిలతో కలిసి శాలువాతో సత్కరించే మెమెంటో ప్రశంసా పత్రాన్ని అందజేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డివారి గురవారెడ్డి ఈ కార్యక్రమంలో తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ రాష్ట్ర చైర్మన్ సుగుణమ్మ రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివం రాష్ట్ర మెడికల్ బోర్డు చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు మాజీ మంత్రివర్యులు తదితరులు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## మినీ గురుకులంలో ఉపాధ్యాయులకు ఆటల పోటీలు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, మినీ గురుకులంలో శ్రీకృష్ణ సేవా సమితి దాతృత్వంతో ఉపాధ్యాయునులకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేసి ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడకలను నిర్వహించిన తదుపరి సెప్టెంబర్ నెలలో జన్మించిన 7 మంది విద్యార్థునులకు వారి పుట్టిన రోజు వేడకలను ఘనంగా నిర్వహించిన డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ .. గూడూరు రెండవపట్టణం లోని ఎపిటీడబ్ల్యూఆర్ మినీ గురుకులం నందు ఉపాధ్యాయులు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయునులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఆ తదుపరి 7 మంది విద్యార్థునులకు వారి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది....ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని ముఖ్య అతిథి శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు , తిరుపతి జిల్లా టెన్నికాయట్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు జీవన్ దాన్ ఆర్గాన్ డోనార్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ ఘనంగా హెడ్మాస్టర్ కె వి రజని కుమారి మరియు ఉపాధ్యాయునులను సన్మానించడం జరిగింది. ఈసందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ సమసమాజ స్థాపన ఒక్క ఉపాధ్యాయ వృత్తి ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని, ఎందుకంటే విద్యార్థులను ప్రయోజకులను చేసి ఉన్నతమైన స్థానంలో నిలబెట్టడం ద్వారా దేశాభివృద్ధికి నాంది పలుకుంతుందని అన్నారు. హెడ్మాస్టర్ కె వి రజని కుమారి మాట్లాడుతూ మీరందరూ భవిష్యత్తులో ఉన్న స్థాయికి వచ్చినప్పుడే గురువులుగా మాకు ఆనందం అని అందుకే మీరందరూ ఇప్పటినుంచే ఇష్టపడ చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో కె వి రజని కుమారి , దాత మయూరి శ్యామ్ యాదవ్ ,లావణ్య , లలిత ,పద్మావతి ,చంద్ర , నాగూరమ్మ ,అంకమ్మ ,వనమ్మ కల్పన ,రమణమ్మ ,రాజేశ్వరమ్మ మరియు విద్యార్థునులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల సౌకర్యం కోసం సీలింగ్ ఫ్యాన్ వితరణ

**మానవ సేవే మాధవ సేవ అంటున్న కవిత--బాజీ దంపతులు**



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు మండల కేంద్రంలోని బీసీ కాలనీలోని పాత ఎస్టీ కాలనీ అంగన్వాడి పాఠశాలలో చిన్నారుల సౌకర్యార్థం శనివారం సీలింగ్ ఫ్యాన్‌ను దాత కవిత--బాజీ దంపతులు వితరణ చేశారు. "మానవ సేవే మాధవ సేవ" అనే భావనతో సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న కవిత దంపతులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూటమి నాయకులు కాటంరెడ్డి రామలింగారెడ్డి, వల్లి ప్రసాద్, ఇరుగు శ్రీనివాసులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయురాలు మాణికుల వెంకటరమణమ్మతో పాటు అంగన్వాడి చిన్నారులు, స్థానికులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు వల్లి ప్రసాద్ బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. పాఠశాలలో చిన్నారులకు సౌకర్యంగా ఉండేందుకు ఫ్యాన్‌ను అందించిన కవిత--బాజీ దంపతుల సేవా కార్యక్రమాన్ని ప్రాంతవాసులు ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

ఎమ్మెల్యే దాత్రుత్వంతో సైకిల్స్ పంపిణీ.

## క్రిస్ సిటీ వారి సౌజన్యం తో తమ్మినిపట్నం లో బాలికలకు సైకిల్స్ పంపిణీ




ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, నెల్లూరు జిల్లా,చిల్లకూరు మండలం లోని తమ్మిని పట్నం స్కూల్ లో బాలికలకు సైకిల్స్ పంపిణీ చేసిన కోట సతీష్ యాదవ్. సతీష్ యాదవ్ మాట్లాడుతూ,గూడూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, అసెంబ్లీ టైగర్, గూడూరు శాసనసభ్యులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశిం సునీల్ కుమార్ కృషి ఫలితంగా, ఆయన ఆదేశాల మేరకు,ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు మాజీ పెంచలకోన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తానంకి నానాజీ సూచనల మేరకు,క్రిస్ సిటీ వారి సౌజన్యంతో,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ దువ్వూరు రాజశేఖర్ రెడ్డి సారథ్యంలో,చిల్లకూరు మండలం, తమ్మినపట్నం పంచాయతీ, గుమ్మల్లదిబ్బ పాతూరు గ్రామం లోని ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలకు విద్యార్థినీ విద్యార్థులకు 23 సైకిలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు భక్తాన్ని రామయ్య,బీసీ సెల్ అధ్యక్షుడు కొండూరు నాగూర్ బాబు, గ్రామ ఉపాధ్యక్షుడు కోలంగారి సుబ్రహ్మణ్యం, 157 బూత్ కన్వీనర్ బొమ్మిమ్ గారి ప్రసన్నకుమార్, మావిళ్ళ శివకుమార్, కోడి నాగరాజు, షేక్ ఖాదర్ భాషా, పాఠశాల ఉపాధ్యక్షులు బాలాజీ, పవన్ కుమార్,ఏడుకొండలు, మారియమ్మ,సుప్రియ,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మనుబోలు జడ్పీ ఉన్నత పాఠశాల, కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

### డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు

### ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించిన చైర్మన్ డాక్టర్ సయ్యద్ తాజుద్దీన్



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని, భావితరాలను తీర్చిదిద్దే గురువులే నిజమైన మార్గదర్శకులని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ఉ చైర్మన్ డాక్టర్ సయ్యద్ తాజుద్దీన్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా మనుబోలు మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సయ్యద్ తాజుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతికి నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. అనంతరం పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించి, వారికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు."సమాజ హితం కోసం 'దేశ్ కే నేత' పేరుతో ట్రస్ట్ ద్వారా తాజుద్దీన్ గారు అందిస్తున్న నిస్వార్థ సేవలు అందరికీ ఆదర్శనీయం."

--- పాఠశాల, కళాశాల ఉపాధ్యాయ బృందం

ట్రస్ట్ చైర్మన్‌కు ఘన సత్కారం-తమ ఆహ్వానాన్ని మన్నించి పాఠశాలకు విచ్చేసి గురువులను గౌరవించిన డాక్టర్ సయ్యద్ తాజుద్దీన్ ని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. 'దేశ్ కే నేత' పేరుతో ట్రస్ట్ స్థాపించి సమాజానికి ఆయన అందిస్తున్న విశేష సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు.

సన్మానం పొందిన ప్రముఖులు:శ్రీమతి వి. కృష్ణ జ్యోతి శ్రీ ఎస్. రమేష్ బాబు శ్రీమతి/కుమారి ప్రియాంకఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నవంబర్ 27ను అంతర్జాతీయ బాల్య వివాహాల వ్యతిరేక దినోత్సవంగా ప్రకటించిన ఐక్యరాజ్యసమితి..

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఒక ప్రత్యేక అంతర్జాతీయ దినోత్సవాన్ని ప్రకటించాలని ఏళ్ల తరబడి కృషి చేస్తున్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థకి ప్రగతి సంస్థ ఒక భాగస్వామిగా ఉంది. దేశవ్యాప్తంగా బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు మరియు యంత్రాంగాలతో కలిసి పనిచేస్తున్న భారతదేశపు అతిపెద్ద స్వచ్ఛంద సంస్థల ప్రగతి సంస్థ నెట్‌వర్క్ అయిన 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' యొక్క అసాధారణ కృషికి ఈ ప్రకటన ఒక అంతర్జాతీయ గుర్తింపు అని ఆ సంస్థ పేర్కొంది. తిరుపతి లో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా క్షేత్రస్థాయి ఉద్యమాన్ని నడిపిస్తున్న ప్రగతి సంస్థ నవంబర్ 27వ తేదీని అంతర్జాతీయ బాల్యవివాహాలు వ్యతిరేక దినోత్సవం గా ప్రకటించిన ఐక్యరాజ్యసమితి చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతించింది. ఈ చారిత్రాత్మక విజయానికి సంఘీభావం తెలియజేస్తూ కాయంపేట గ్రామస్తులతో కలిసి ప్రగతి సంస్థ సిబ్బంది వేడుక చేసుకున్నారు. తిరుపతిలో కచ్చాపి ఆడిటోరియం తుడా కార్యాలయంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనలో ఉపాధ్యాయుల పాత్రను ప్రత్యేకంగా గుర్తించారు. ఐక్యరాజ్యసమితి చేసిన ఈ చారిత్రాత్మక నిర్ణయానికి ఉపాధ్యాయుల కృషి కూడా ఎంతో దోహదపడిందని ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి. రమణ తెలిపారు. బాల్య వివాహాలను అడ్డుకోవడంలో భాగస్వాములవుతున్న ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. పిల్లలతో నిరంతరం సన్నిహితంగా ఉండే ఉపాధ్యాయులు బాల్య వివాహాల ముప్పును ముందుగానే గుర్తించగలరని అన్నారు. పాఠశాల నుంచే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, పిల్లల హక్కులు, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. విద్యార్థులు అకస్మాత్తుగా పాఠశాలకు దూరమవడం, చదువులో మార్పులు రావడం లేదా వివాహానికి సంబంధించిన సూచనలు కనిపించడం వంటి అంశాలను ఉపాధ్యాయులు గుర్తించి తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు,



బాలల రక్షణ వ్యవస్థకు సమాచారం అందించడం ద్వారా అనేక బాల్య వివాహాలను ముందుగానే అడ్డుకోవచ్చని తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థులను చైతన్యపరచడంతో పాటు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా వారి కుటుంబాలు, సమాజంలో కూడా అవగాహన పెంచుతున్నారని కె.వి. రమణ అన్నారు. ఐక్యరాజ్యసమితి ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకునే స్థాయికి ఉద్యమం చేరుకోవడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా కృషి చేసిన ఉపాధ్యాయులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు భువన్ రిభు, బాల్య వివాహాలను అంతం చేయ డానికి ఒక ప్రత్యేక ప్రపంచ దినోత్సవం కోసం అంతర్జాతీయ పిలుపును ప్రారంభించారు. మార్చి 2026లో, ఐక్యరాజ్యసమితిలో తన ప్రసంగంలో, ఆఫ్రికా దేశమైన సియెర్రా లియోన్ ప్రథమ మహిళ డాక్టర్ ఫాతిమా మాదా బయోతో సహా అంతర్జాతీయ నాయకుల సమక్షంలో, భువన్ రిభు ఐక్యరాజ్యసమితి తీర్మానం కోసం చేసిన పిలుపును పునరుద్ఘాటించారు. ఆమె కూడా ఈ చొరవకు మద్దతు తెలిపారు. తదనంతరం, భారతదేశంతో సహా సుమారు 67 దేశాల మద్దతుతో సియెర్రా లియోన్, బాల్య వివాహాలను అంతం చేయడానికి అంకితమైన ప్రపంచ దినోత్సవంగా నవంబర్ 27ని ప్రకటించాలని కోరుతూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి ఒక తీర్మానాన్ని సమర్పించడం ద్వారా ఈ ప్రయత్నానికి నాయకత్వం వహించింది. సెప్టెంబర్ 4న, ఐక్యరాజ్యసమితి ఈ తీర్మానాన్ని ఆమోదించింది అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని పిల్లల చదువు , వారి భవిష్యత్తు మరియు సమాజ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు కి, శాసనసభ సభ్యులు ఆరని శ్రీనివాసులు కి, జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్ కి, ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## భక్తుల భద్రతే లక్ష్యం శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

### - టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ

ప్రజాభూమి ప్రతినిధి, తిరుమల:

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకుని, వాహన సేవలను ఆనందంగా తిలకించేలా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ తెలిపారు. తిరుమల నాలుగు మాడ వీధులతోపాటు ఇతర ప్రాంతాల్లో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై శనివారం సీవీఎస్వో, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీఎస్వో మాట్లాడుతూ, గత బ్రహ్మోత్సవాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి టీటీడీ విజిలెన్స్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పకడ్బందీ భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాహన సేవలను తిలకించేలా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల ధ్వజారోహణం రోజున గౌరవ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు, బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూలైన్లు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు. గరుడసేవకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున తిరుమల, తిరుపతిలోని పార్కింగ్ ప్రాంతాలను ముందుగానే పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు సీవీఎస్వో తెలిపారు. అధిక సంఖ్యలో వాహనాలు వచ్చే నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. భక్తులకు సులభంగా మార్గనిర్దేశం చేసేందుకు తిరుమల, తిరుపతిలోని ముఖ్య కూడళ్లలో వివిధ భాషల్లో సైన్‌బోర్డులు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళికాబద్ధంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. భక్తుల భద్రతతోపాటు క్రైమ్, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. టీటీడీ విజిలెన్స్, పోలీస్, ఫైర్, ఫారెస్టు, ఇంటెలిజెన్స్, ఆర్టీసీ, రైల్వే తదితర శాఖల సమన్వయంతో బ్రహ్మోత్సవాల సమయంలో భద్రత, ట్రాఫిక్ నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు రామకృష్ణ, రవిమనోహరాచారి, టీటీడీ విజీవో సురేంద్ర, ఫైర్, ఫారెస్టు, ఇంటెలిజెన్స్, ఆర్టీసీ, రైల్వే తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకలలో నిబంధనలను పాటించండి - ఎస్సై భక్తవత్సలం

### ఉత్సవ కమిటీ సభ్యులకు అధికారులు సూచనలు.



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం

మండలంలోని గ్రామాలలో 14వ తేదీన వినాయక చవితి వేడుకలు, నిమజ్జనం కార్యక్రమాలలో విధిగా నిబంధనలను పాటించి భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్సై భక్తవత్సలం కోరారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశపు మందిరంలో మండలస్థాయి అధికారులతో కూడిన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చవితి వేడుకలు నిర్వహించదలచుకున్న గ్రామస్తులు ఉత్సవ కమిటీలుగా ఏర్పాటు చేసుకుని చవితి వేడుకలు ఎక్కడ నిర్వహిస్తారు, ఎప్పుడు....? ఎక్కడ...? వినాయక విగ్రహా నిమజ్జనం ఎప్పుడు చేస్తారో......కమిటీ సభ్యులు పోలీసులకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలన్నారు. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పోలీసులు బందోబస్తు వెళ్లాల్సిన నేపథ్యంలో 16 తేదీన నిమజ్జనం కార్యక్రమం నిర్వహించుకునేలా ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకోవాలని, చవితి వేడుకలలో డాన్సులు, డీజే కార్యక్రమాలు నిర్వహిం చరాదన్నారు. తహశీల్దార్ యు మధుసూదన్ రావు మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలు నిమజ్జనం కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేందుకు మండల స్థాయి అధికారుల సంపూర్ణ సహకారం అందజేస్తామన్నారు.. ఈ సమావేశంలో ఎస్పీడీసీఎల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి గిరి, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎత్తి రాజులు, మండల విద్యాశాఖ అధికారి వి మార్కండేయ నాయుడు. పోలీస్ హెడ్ కానిస్టేబు ళ్లు సాకిరి రాజశేఖర్, ఓబుల్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాసులు, రాజేష్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఒక పవిత్రమైన బాధ్యత



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

ఉపాధ్యాయ వృత్తి కేవలం ఒక ఉద్యోగం కాదని, దీన్ని ఒక పవిత్రమైన బాధ్యతగా భావించాలని డాక్టర్ మన్యం నరసింహులు అధ్యాపకులను కోరారు. సెప్టెంబర్ 5వ తేదీ, శనివారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఎస్ వి ఏ ప్రభుత్వ కళాశాల, శ్రీకాళహస్తిలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మన్యం నరసింహులు ప్రసంగిస్తూ అజ్ఞానం అనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును ప్రసాదించే వారే గురువులని, భారతీయ సంస్కృతిలో గురువులకు అత్యున్నత స్థానం ఉందని అన్నారు విద్యార్థినీ విద్యార్థులకు పుస్తక పాఠాలతో పాటు విలువైన జీవిత పాఠాలను బోధించి వారిని సక్రమమైన మార్గంలో నడిపించడం ఉపాధ్యాయిని బాధ్యత అని డాక్టర్ మన్యం నరసింహులు అన్నారు.. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పుష్పమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థులే నిర్వహించినటువంటి ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులను విద్యార్థిని విద్యార్థులు చిరు సన్మానం చేసి పాదాభివందనం చేశారు.. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగారాం, డాక్టర్ సి సామ్సన్ రాజు, డాక్టర్ బాపనయ్య, టి. నరసింహులు, డాక్టర్ నాగయ్య , డాక్టర్ పి. వేణుగోపాల్, డాక్టర్ పి. గాయత్రి, డాక్టర్ కందేరి శ్రీదేవి, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ రవి కుమార్ తదితర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## వన్ని రెడ్డి సంఘం యువత సేవా సంఘం లో పాల్గొన్న జిల్లా కార్యదర్శి వినోద్....



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

వన్నెరెడ్డి యువత సేవా సంఘం తిరుపతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పడు మండలం వికృతమాల గ్రామంలో జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ వినోద్ అధ్యక్షతన గ్రామ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అధితిగా జిల్లా అధ్యక్షులు యం. మునిశేఖర్. ఉపాధ్యక్షులు కేశవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునిశేఖర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఐక్యమత్యంతో కులం ఎదుగుదల కోసం కృషి చేయాలని కోరారు. ప్రతీ ఒక్కరు బాగా చదుకొని ఆర్థికంగా. రాజకీయంగా ఎదగాలని తెలిపారు. ఈ సందర్భంగా వికృతమాల గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

కమిటీ :

అధ్యక్షులు : చిన్నారెడ్డి
ఉపాధ్యక్షులు : జగదీష్, సురేంద్ర, దాము
వర్కింగ్ ప్రెసిడెంట్ : యువరాజ్
కార్యదర్శి : శశి కుమార్
సహాయ కార్యదర్శి : గంటారెడ్డి
సహాయ కార్యనిర్వాహ అధికారి : లోకేష్
కోశాధికారి : భాను
ఎగ్జిక్యూటివ్ నెంబర్: కోదండ, తేజ, మహేష్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు ఉపేంద్ర, సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడు చంద్రయ్యకు ఘన సన్మానం

## - విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆయన సేవలు అభినందనీయం : వక్తలు

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు

వాకాడు మండలం పూడి రాయదొరువు గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నిమ్మకాయల చంద్రయ్యకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందజేసిన సందర్భంగా శనివారం ఘనంగా సన్మానించారు.వాకాడు షాదీ మసీదులో ఎంఈఓ డాక్టర్ నజీమ్ అలీ ఆధ్వర్యంలో మండలంలోని ఉపాధ్యాయుల సమక్షంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని స్మరించుకోవడంతో పాటు, ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన చంద్రయ్యను




సన్మానించడం సంతోషంగా ఉందన్నారు.విద్యార్థుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ, గ్రామీణ ప్రాంత పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు చంద్రయ్య చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు, రాయదొరువు గ్రామస్థుడు వల్లి ప్రసాద్ చంద్రయ్యను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. "గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః.. గురుః సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః" అంటూ గురువు గొప్పతనాన్ని వివరించారు. తల్లిదండ్రుల తర్వాత విద్యాబుద్ధులు నేర్పి జీవితానికి మార్గనిర్దేశం చేసే గురువులను ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు."గతంలో మా గ్రామంలో సరైన రహదారి సౌకర్యం లేక విద్యార్థులను వాకాడు, కోట ప్రాంతాల్లోని పాఠశాలలు, హాస్టళ్లలో చేర్పించేందుకు ఎన్నో ఇబ్బందులు పడ్డాం.నేడు మన గ్రామంలోనే మంచి ఉపాధ్యాయులు పిల్లలకు విద్యను అందిస్తుండటం ఎంతో సంతోషంగా ఉంది" అని వల్లి ప్రసాద్ పేర్కొన్నారు.చంద్రయ్యకు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం తమ గ్రామానికే గర్వకారణమని గ్రామ పెద్దలు, మహిళా సోదరీమణులు, అంగన్వాడీ సిబ్బంది తెలిపారు. ఆయన మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా వాకాడు మండల అధ్యక్షుడు ఇరుగు శ్రీనివాసులు, ప్రధాని మునిరత్నమ్మ, చిన్నపొన్ను కవిత, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, గ్రామ పెద్దలు ఆనందయ్య, శెట్టి మూర్తి, మునుస్వామి తదితరులు పాల్గొని చంద్రయ్యకు అభినందనలు తెలిపారు.

# వరుస దొంగతనాల కేసుల్లో ఇద్దరి అరెస్టు

## రూ.13 లక్షల విలువైన నగదు, బంగారం, వెండి స్వాధీనం

ప్రజా భూమి ప్రతినిధి కల్లూరు

కల్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రూ.13 లక్షల విలువైన దొంగసొత్తును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు.. 106 రామిరెడ్డిగారిపల్లి గ్రామానికి చెందిన ఎం. శంకర్‌రెడ్డి ఇంట్లో మే 15న రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి 8 గ్రాముల బంగారు గొలుసు, రూ.20 వేల నగదు అపహరించారు. దీనిపై కల్లూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా చిత్తూరు ఫింగర్‌ప్రింట్స్ బ్యూరో సిబ్బందితో పరిశీలన చేయించగా రొంపిచెర్ల మండలం దద్దాలవారిపల్లికి చెందిన ఆవులకుంట నరేష్ వేలిముద్రలుగా గుర్తించినట్లు నిర్ధారణ అయింది. ఈ క్రమంలో శనివారం సాయంత్రం పులిచెర్ల రైల్వే స్టేషన్ వద్ద నరేష్‌తో పాటు అతనికి సహకరించిన చిన్న బోయున శ్రీనివాసులును పోలీసులు అరెస్టు చేశారు. విచారణలో నరేష్ 2025లో కొత్తపేటలోని అబ్దుల్ మునాఫ్ ఇంటితో పాటు, కల్లూరు--పులిచెర్ల రహదారిలో వగాళ్లవారిపల్లి సమీపంలోని ఎల్లమ్మ ఆలయం, 106 రామిరెడ్డిగారిపల్లి, బలిజిపల్లిలో ఏకాంబరం ఇంట్లో దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. అలాగే పీలేరు, చంద్రగిరి మండలాల్లోని ఆలయాల్లోనూ దొంగతనాలు



చేసినట్లు అంగీకరించినట్లు పేర్కొన్నారు. దొంగతనం చేసిన బంగారాన్ని వివిధ బంగారు ఆభరణాల దుకాణాల్లో విక్రయించేందుకు శ్రీనివాసులు సహకరించినట్లు విచారణలో తేలిందన్నారు. నిందితుల నుంచి రూ.2.42 లక్షల నగదు, 78 గ్రాముల బంగారం, 30 గ్రాముల వెండి కలిపి సుమారు రూ.13 లక్షల విలువైన దొంగసొత్తును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు వెల్లడించారు. చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడీ ఆదేశాల మేరకు చిత్తూరు డీఎస్పీ వెంకట నారాయణ ఆధ్వర్యంలో కల్లూరు సీఐ ఎం. జయరామయ్య పర్యవేక్షణలో ఎస్ఐ యు. వెంకటేశ్వర్లు దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్టు చేశారు.

# స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

## నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి యం. జయక్రిష్ణ.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



167 తిరుపతి నియోజకవర్గ పరిధిలో పారదర్శకమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారు చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని 167 - నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, మునిసిపల్ కమిషనర్ ఎం.జయక్రిష్ణ అన్నారు. శనివారం రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదివరకే 86627 మంది ఓటర్లకు నోటీసులు పంపిణీ చేయడం జరిగిందని, వీరిలో ఇప్పటివరకు 51269 మంది విచారణకు హాజరు అయ్యారని తెలిపారు. మిగిలిన 35358 మంది వారికి ఇచ్చిన షెడ్యూల్ తేదీ కన్నా ముందే విచారణ కు హాజరు అవ్వవచ్చునని, సెలవు రోజుల్లో కూడా హాజరు కావచ్చు అనీ, అన్ని రాజకీయ పార్టీలు ఇందులకు సహకరించాలని కోరారు. క్లెయిమ్స్ మరియు అభ్యంతరాలు ఇచ్చుటకు ఈనెల 10 వరకు గడువు ఉందని, అర్హత ఉండి ఓటు లేని వారు బూత్ లెవెల్ అధికారి వద్ద కానీ, ఆన్లైన్ నందు కానీ ఫారం 6 సమర్పించ వచ్చునని తెలిపారు. ఆదివారం కూడా అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవెల్ అధికారి వారి పోలింగ్ కేంద్రం లో అందుబాటులో ఉంటారని తెలిపారు. విచారణకు హాజరు కాని, అనర్హత కలిగిన ఓటరును ఫారం 7 ద్వారా నోటీసు ఇచ్చి తొలగించడం జరుగునని తెలిపారు. ఇప్పటి వరకు వచ్చిన క్లెయిమ్స్ వివరములను ఫారం 9, 10, 11, 11ఎ ఖఅ 11దీ లో నింపి రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించి అందజేశారు. ఓటు యొక్క విశిష్టత గురించి వివరించారు. అందిన ఫారంలను విచారించి పరిష్కారానికి గడువు అక్టోబర్ 5వరకు అని, తుది ఓటర్ల జాబితా అక్టోబర్ 10 నా ప్రచురితం అవుతుందని తెలిపారు. హాజరైన రాజకీయ పార్టీ ప్రతినిధుల యొక్క పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తహశీల్దార్ సురేష్ బాబు, ఎన్నికల ఉప తహశీల్దార్ సుధాకర్ నాయక్, రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వన్‌టౌన్ సీఐని కలిసిన ఆటో యూనియన్ నాయకులు

## --ట్రాఫిక్ సమస్యలు, ఆటో కార్మికుల సమస్యలపై చర్చ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె. ప్రసాద్‌బాబును భగత్‌సింగ్ ఆటో యూనియన్ నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ ప్రసాద్‌బాబుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలో నెలకొంటున్న ట్రాఫిక్ సమస్యలు, ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఆటోల రాకపోకలకు సంబంధించిన పలు అంశాలపై సీఐతో యూనియన్ నాయకులు చర్చించారు. ఆటో కార్మికుల సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి సహకరించాలని కోరారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో ఆటో డ్రైవర్లు పోలీసులకు సహకరించాలని సీఐ ప్రసాద్‌బాబు సూచించినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ఆటోలను క్రమపద్ధతిలో నడిపించేందుకు సహకరిస్తామని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భగత్‌సింగ్ ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు అత్తర్‌బాబా, నాయకులు నరసింహమూర్తి, మూర్తి, బాల, అశ్వర్థతో పాటు పలువురు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# రాయలసీమ ప్రాంత విద్యార్థి సదస్సును విజయవంతం చేయాలి

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట



నాయుడుపేట డివిజన్ పరిధిలో ఉన్న విద్యార్థులు,తల్లిదండ్రులు ఈ రోజు జరగనున్న రాయలసీమ ప్రాంత విద్యార్థి సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నాయుడుపేట డివిజన్ అధ్యక్షుడు నైనప్పగారి ఏవీ కుమార్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ఆదివారం తిరుపతి యస్ వి యు లో జరగనున్న రాయలసీమ ప్రాంత విద్యార్థి సదస్సు ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సదస్సులో ఉన్నత విద్యా మార్గదర్శనం,విద్యార్థులు భవిష్యత్తు చదువులు,నైపుణ్యఅభివృద్ధి,ఉద్యోగాలు అవకాశాలు తదితర అంశాలపై విద్యార్థులు తల్లిదండ్రులు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలియజేశారు.మన పిల్లలు బంగారు భవిష్యత్తు కోసం,విద్యావేత్తలు అమూల్యమైన సూచనలు ఈ సదస్సు లో విద్యార్థులు తల్లిదండ్రులు కు ఇవ్వడం జరుగుతుందన్నారు.డివిజన్ పరిధిలో ఉన్న విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# బోధనతో పాటు సేవలతోనూ ముందుండాలి

## -ఉపాధ్యాయుల సమన్వయ కృషిని అభినందించిన కమిషనర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




తరగతి గదిలో పాఠాలు చెప్పడమే ఉపాధ్యాయుల బాధ్యత కాదని, సమాజానికి దిశానిర్దేశం చేస్తూ భావితరాన్ని తీర్చిదిద్దడంలోనూ కీలక పాత్ర పోషించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కోరారు. విద్యార్థుల్లో విద్యతో పాటు క్రమశిక్షణ, మానవీయ విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించినప్పుడే సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులు తయారవుతారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యారంగంతో పాటు సామాజిక కార్యక్రమాల్లోనూ సమన్వయంతో ముందుకు సాగడం అభినందనీయమన్నారు. హిందూపురం మండల పరిషత్ భవనంలో శనివారం మండల పరిషత్, మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎంఈఓలు డాక్టర్ ఏహెచ్ గంగప్ప, ప్రకాష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎంపీడీవో దామోదరమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను ఉపాధ్యాయులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విద్యార్థులను కేవలం పరీక్షలకు సిద్ధం చేసే స్థాయిలో కాకుండా జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. హిందూపురం మండలంలోని ఉపాధ్యాయుల పనితీరు బాగుందని, సమన్వయంతో పనిచేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని అభినందించారు. ఇటీవల పార్కు ఆధునికీకరణ కార్యక్రమంతో పాటు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణలోనూ విద్యాశాఖ అందించిన సహకారం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ప్రజా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులకు పలు క్రీడా పోటీలు నిర్వహించారు. క్రికెట్, వాలీబాల్, స్పీడ్ వాక్, షటిల్ బ్యాడ్మింటన్, టెలికాయిడ్ తదితర పోటీల్లో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి సహకరించిన రిటైర్డ్ ఉపాధ్యాయులు జయమ్మ, విజయరాణి, సుధాభాయ్, సూర్యనారాయణ తదితరులను ఘనంగా సన్మానించారు. విద్యారంగానికి వారు అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుని అభినందించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గురు బ్రహ్మ..గురు విష్ణు.. గురు దేవో మహేశ్వరః

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం



గురువులను గౌరవించడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు. శనివారం విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులదే..అంటూ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. భారతరత్న, మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణదుర్గం ప్రజావేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా దాదాపు 2,650 మంది ఉపాధ్యాయ దంపతులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పట్టువస్త్రాలు అందజేశారు. అలాగే 20 మంది విశ్రాంత ఉపాధ్యాయులను పట్టువస్త్రాలు, శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాఘవేంద్ర గుప్త చిత్రపటానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురువులను గౌరవించడం మా తల్లిదండ్రుల నుంచే మాకు వచ్చింది. అలాంటి గురువులు వేలాదిగా ఒకే వేదికపై ఉండగా వారిని గౌరవించి పట్టువస్త్రాలు అందించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉంది" అని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం పట్ల పలువురు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. వేలాదిగా తరలివచ్చిన ఉపాధ్యాయ కుటుంబాలతో ప్రజావేదికలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు సందడిగా సాగాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

# మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణకు ఆషాస్వచ్ఛంద సంస్థ ఘన నివాళులు.

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి సందర్భంగా రేణిగుంట ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయం లో ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డి. జూలియన్ రాజు, ముఖ్య సలహాదారులు డి అమ్ములు రాజు లు డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జూలియన్ రాజు మాట్లాడుతూ, ఎందరినో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దిన మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతిని గురుపూజోత్సవం దేశ ప్రజలు జరుపుకుంటారు. అజ్ఞానమనే చీకటిని పారదోలి.. విజ్ఞానామనే వెలుగులు ప్రతి ఒక్కరిలో నింపి. తండ్రిలా అందరిస్తారు. తల్లిలా లాలిస్తారు.విద్యబుద్దులు నేర్పి నవసమాజ స్థాపకులుగా తీర్చి దిద్దితారు. తాను కరిగిపోతూ పదిమందికి వెలుగునిచ్చే కాంతి రేఖలా నిలిస్తారు అందుకే తల్లితండ్రి తరువాత పూర్వికులు గురువులకు అత్యంత గొప్ప ప్రాధాన్యత ఇస్తారు. మరొక సారి గురుపూజోత్సవం సందర్భంగా గురువులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

## ఓటర్ల జాబితా సవరణపై వాకాడులో గ్రామసభ.. ఎంపీడీవో సాయిప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు



మండలంలోని వాకాడు-1 సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి ప్రవళిక అధ్యక్షతన ఓటర్ల జాబితా పరిశీలన, సవరణలపై శనివారం గ్రామసభ నిర్వహించారు.ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను గుర్తించి, అర్హులైన ఓటర్ల వివరాలను సక్రమంగా నమోదు చేసే అంశంపై చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో సాయిప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్లు, ఇంటిపేర్లు, చిరునామాలు తదితర వివరాల్లో తప్పులు ఉంటే వెంటనే సవరణలు చేయించుకోవాలని కోరారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైనదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఓటర్ల నుంచి వచ్చిన అభ్యంతరాలు, సవరణలను పరిశీలించి ప్రక్రియ పూర్తయిన అనంతరం తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తామని ఎంపీడీవో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు వివరాలను సరిచూసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నందగోపాల్ రెడ్డి, కాటంరెడ్డి రామలింగారెడ్డి, శివారెడ్డి, సుధాకర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, చంద్రయ్య, గౌస్ బాషా, బూత్ కన్వీనర్లు మీరా మొహీద్దిన్, అమీర్ భాష పాల్గొన్నారు.

# అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది

## - గండి క్షేత్రానికి వెళ్లే భక్తులకు అన్నదానం

## - జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి పేర్కొన్నారు. శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా రాయలసీమలో ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రానికి ప్రతి ఏటా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకుంటారు. నాలుగో శ్రావణమాస శనివారం సందర్భంగా స్థానిక పట్టణంలోని గండి రోడ్డులోని భారత్ పెట్రోల్ బంకు వద్ద సాయి రజిత గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో గండి క్షేత్రానికి వెళ్లే భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ భక్తులకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ప్రజలకు, భక్తులకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.

# ఖూన్ కా రిష్తా ఆధ్వర్యంలో బ్లడ్ వారియర్ అవార్డు

## - హీరో శ్రీకాంత్ చేతుల మీదుగా బ్లడ్ వారియర్ అవార్డు అందుకున్న భరత్

ప్రజాభూమి, వేంపల్లె



ఖూన్ కా రిష్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం కడపలో నిర్వహించిన బ్లడ్ వారియర్ అవార్డు--2026 కార్యక్రమంలో వేంపల్లె ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యుడు పాలెం భరత్‌ను సత్కరించారు. పాలెం భరత్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రక్తదాన శిబిరంలో అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాన సేవలను గుర్తించిన ఖూన్ కా రిష్తా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పాలెం భరత్‌కు బ్లడ్ వారియర్ అవార్డును ప్రదానం చేశారు. సినీ హీరో శ్రీకాంత్ చేతుల మీదుగా పాలెం భరత్ అవార్డును అందుకున్నారు. రక్తదాన శిబిరం విజయవంతం కావడానికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శివశంకర్ రెడ్డి, సూరి, ఎన్టీఆర్ జిల్లా యూత్ లీడర్ సునీల్ కుమార్‌లు సహకరించారని భరత్ తెలిపారు. అవార్డుకు ఎంపిక చేసి సత్కరించిన తారీఖ్‌కు భరత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు చల్లా బాలాజీ, సుబహాన్, కుట్టి తదితరులు పాల్గొన్నారు.

# గురువులే ప్రత్యక్ష దైవాలు

## ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల :




గురువులే ప్రత్యక్ష దైవాలు అని ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. శనివారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పేరటి జయంతి గురువుల దినోత్సవం సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని చాణిక్య నవోదయ సైనిక్ కోచింగ్ సెంటర్ నందు జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగమణి, సుభాషిని, అరుణ, కళావతి సుబ్బన్నలను డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ గురువులు తల్లిదండ్రుల కన్నా గొప్ప వారని, దరలైన సేవ ఇంటి వాడిని కాదని కారణమన్నారు. గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః అని పేర్కొన్నారు.అటువంటి గురువులను గురుపూజ దినోత్సవం సందర్భంగా వారిని సన్మానించడం ఎంతో గర్వకారణం అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పేద కుటుంబంలో పుట్టి ఉపాధ్యాయునిగా జీవితం ప్రారంభించి భారత రాష్ట్రపతిగా మన దేశానికి ఎన్నో సేవలు అందించిన సర్వేపల్లి రాధాకృష్ణ మార్గంలో మనమందరం నడవాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్ ప్రసాద్, సునీల్, తేజ, చాణిక్య సెంటర్ నిర్వాహకులు రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్

ఆదివారం, సెప్టెంబర్ 06, 2026






## ఈడేపల్లి శక్తి గుడిలో ఘనంగా అన్నప్రసాద వితరణ

### హాజరైన మంత్రి కొల్లు రవీంద్ర తనయుడు కొల్లు పునీత్

### నేడు 108 బిందెల పసుపు జలాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

మచిలీపట్నం ఈడేపల్లిలోని ప్రముఖ శక్తి గుడి దేవాలయంలో శ్రావణ మాస ముగింపు వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శ్రావణ మాసం ముగింపును పురస్కరించుకుని ఆలయంలో భారీ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర తనయుడు కొల్లు పునీత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయా నికి విచ్చేసిన ఆయనకు ఆలయ ప్రతినిధి శ్రీ విన్నకోట నరసింహారావు ఆలయ సాంప్రదాయాల ప్రకారం ఘన స్వాగతం పలికారు. అమ్మవారి శాలువాతో పునీత్‌ను సత్కరించి, వేద పండితుల ఆశీర్వ చనాలతో తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆల య ప్రతినిధులు విన్నకోట నరసింహారావు, జోగి రామకృష్ణ, ఆళ్ల శివ, గడ్డం రాజు మాట్లాడుతూ... శ్రావణ మాసం ప్రారంభం నుండి చివరి రోజు వరకు శక్తి గుడిలో విశేష పూజలు నిర్వహించామని తెలిపారు. శ్రావణ మాస ముగింపు సందర్భంగా ఈరోజు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అమ్మవారి శాంతి కొరకు ముత్తైదువులు, సుహాసినులచే 108 బిందెల పసుపు జలాలతో విశేష అభిషేకం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులందరూ ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో విన్నకోట నరసింహారావు, జోగి రామకృష్ణ, ఆళ్ల శివ, గడ్డం రాజు, విన్నకోట పెద్దోడు, వేముల బుజ్జి, దేవనూరి వీరబాబు, సూదగాని అచ్యుత్, దుర్గాపురం ప్రాంత ప్రముఖులు, దేవాలయ కమిటీ ప్రతినిధులు, అర్చకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల కృషి మరువలేనిది

### టీడీపీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి.వి.ఫణి కుమార్

### ఘనంగా అవార్డు గ్రహీతలైన ఉపా ధ్యాయుల సత్కారం



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

పాఠ్యాంశాలతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణను నేర్పుతూ సమాజానికి ఉత్తమ పౌరులను అ ందిస్తున్న ఉపాధ్యాయుల కృషి ఎప్పటికీ మరువలేనిదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్ అన్నారు.శనివారం ఉపాధ్యాయ దినోత్సవం సంద ర్భంగా మచిలీపట్నంలోని పి.వి. ఫణి కుమార్ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లను బ్రాహ్మణ సంఘం నాయకులతో కలసి ఘనంగా సత్కరించారు.ఆగస్టు 15న ఆంధ్రప్రదేశ్ గవర్నర్ చేతుల మీదుగా 'ఉత్తమ అసాధారణ ఉపాధ్యా యుడు' అవార్డు అందుకున్న రెండుచింతల వెంకటరమణతో పాటు, కృష్ణాజిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 'ఉత్తమ ఉపాధ్యాయ' అవార్డులు పొందిన అంబటిపూడి సుబ్రహ్మణ్యం, శివలంక ఉషా కిరణ్ల ను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినందించారు.గొర్రెపాటి గోపీచం ద్ మాట ల్లో...డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి మనందరిలో నూతన స్ఫూర్తిని నింపాలి. తల్లి, తండ్రి తర్వాత స్థానం ఉపాధ్యాయుడిదే. ప్రతి ఒక్కరి విజయంలో టీచర్ పాత్ర అత్యంత కీలకం. కేవలం పుస్తక పాఠాలే కాకుండా విద్యార్థులలో నైతిక విలువలు, దేశభక్తి, సేవాభావాన్ని పెం పొందించే గొప్ప బాధ్యత గురువులపై ఉంది.పి.వి. ఫణి కుమార్ మాటల్లో...భావి భారత పౌరులను తీర్చిదిద్దుతూ బలమైన దేశ నిర్మాణానికి ఉపాధ్యాయులు అహ ర్నిశలు కృషి చేస్తున్నారు.ఒక సాధారణ ఉపాధ్యాయుడిగా ప్రస్థానం ప్రారంభించి దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అధిరోహించిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఆయన జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం మనం దరికీ గర్వకారణం.పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు మోపర్తి సుబ్రమణ్యం, పి.ఎస్.ఎస్.ఆర్. శర్మ, నిమ్మగడ్డ శ్రీధర్, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, వడ్లమన్నాటి మారుతి దివాకర్, కాళీపట్నం రఘు, ఎస్. నరేంద్ర కుమార్, మచిలీపట్నం న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి సర్వా లలిత కుమారి, ఎం. ఉమాదేవి, పి. గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం

### వాగ్దేవి కళాశాల చైర్మన్ బుస్సా సురేష్




జగ్గయ్యపేట , ప్రజాభూమి

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వాగ్దేవి కళాశాల చైర్మన్ బుస్సా సురేష్ అన్నారు.వాగ్దేవి డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజ్‌మెంట్ చైర్మన్ డా. బుస్సా సురేష్, ప్రిన్సిపాల్ బుస్సా సరిత, అకాడమిక్ డైరెక్టర్లు బుస్సా జ్వలిత్ సాయి, బుస్సా లహరిపాల్గొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి, తరగతులకు బోధనలు నిర్వహించారు. విద్యార్థినులు ఉపాధ్యాయుల పాత్రను స్వయంగా అనుభవించడం ద్వారా బోధనలోని బాధ్యతను, ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా. బుస్సా సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రిన్సిపాల్ బుస్సా సరిత మాట్లాడుతూ విద్యార్థినులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం ద్వారా బాధ్యత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను అలవర్చుకునే అవకాశం లభించిందన్నారు. విద్యార్థినులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి కళాశాలలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంత రం కళాశాలలోని ఉపాధ్యాయులు, అధ్యాపకులు మరియు సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అకాడమిక్ డైరెక్టర్లు బుస్సా జ్వలిత్ సాయి, బుస్సా లహరి ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు. వేడుకలు ఉత్సాహంగా, సందడిగా జరిగాయి.నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థినుల్లో నాయకత్వం, నైపుణ్యాలు మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ వాగ్దేవి డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్ ముందుకు సాగుతోంది అని ఈ సందర్భంగా యాజమాన్య ప్రతినిధులు అన్నారు.

# అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ 'అండ'..?

# టిపిఓ పై అనేక ఆరోపణలు?



**మచిలీపట్నం నగరపాలక సంస్థ ఆదాయానికి కోట్లలో గండి.. 500కు పైగా అక్రమ నిర్మాణ ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయన్న ఆరోపణలు**

**టౌన్ ప్లానింగ్ సెక్షన్ పై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సమగ్ర దర్యాప్తు చెయ్యాలి**

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

మచిలీపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగరంలో అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఫిర్యా దులు అందుతున్నా, క్షేత్రస్థాయి అధికారులు నివేదికలు సమర్పిస్తున్నా, తదుపరి చర్యలు మాత్రం కనిపించడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నగరపాలక సంస్థ నుంచి ప్లాన్ అప్రూవల్ తీసుకోకుండానే భారీ నిర్మాణాలు చేపడుతున్న వ్యవహారం సంస్థ ఆదాయానికి భారీగా గండికొడుతోందనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాల్లో నిబంధనలు పాటించకపోవడం, అనుమతులు లేకుండానే నిర్మాణాలు కొనసాగించడం, నిర్మాణాలు పూర్తయిన తర్వాత కూడా చర్యలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.హిందూ కాలేజీ ఎదురుగా 14వ డివిజన్‌లోని ఏడు అంతస్తుల బహుళ అంతస్తుల నిర్మాణం, 3వ డివిజన్‌లో నూతన ఆర్టీవో కార్యాలయం ఎదురుగా జరుగుతున్న నిర్మాణాలు, 9వ డివిజన్‌లో రైస్ మిల్ అసోసియేషన్ సమీపంలోని నిర్మాణాలు, 10వ డివిజన్ పరిధిలోని పలు నిర్మాణాలు టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొని ఉందని, అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ప్రజలు సాధారణ ఫిర్యాదులు చేసినప్పుడు సంబంధిత సచివాలయ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు గుర్తించి టౌన్ ప్లానింగ్ అధికారులకు నివేదికలు అందించిన అవి మోక్షానికి నోచుకోలేదు. అయితే ఆ నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోకపోవడం, కనీసం నోటీసులు జారీ చేయకపోవడం, జరిమానాలు విధించకపోవడం, అవసరమైన కేసులను ముందుకు తీసుకెళ్లకపోవడం పట్ల కొంతమంది సచివాలయ సిబ్బంది తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇక టౌన్ ప్లానింగ్ విభాగంలో అక్రమ నిర్మాణాలకు సంబంధించిన 500కు పైగా ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయన్న ఆరోపణలు మరింత సంచలనం రేపుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు గుర్తించిన నిర్మాణాలపై జరిమానాలు విధిస్తే నగరపాలక సంస్థకు కోట్ల రూపాయల ఆదాయం సమకూరే అవకాశం ఉన్నప్పటికీ, ఫైళ్లు పెండింగ్‌లో ఉండటంతో ఆ ఆదాయం ఎందుకు నిలిచిపోయిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఈ ఫైళ్లలో ఎన్ని అక్రమ నిర్మాణాలకు సంబంధించినవి? ఎన్ని ఫైళ్లపై జరిమానాలు విధించాల్సి ఉంది? నగరపాలక సంస్థకు రావాల్సిన ఆదాయం ఎంత? ఎన్ని ఫైళ్లను న్యాయపరమైన చర్యలకు పంపారు? అనే వివరాలను అధికారులు బహిర్గతం చేయాలని డిమాండ్ లు వినిపిస్తున్నాయి.మరోవైపు అక్రమ నిర్మాణాలు చేపడుతున్న కొంతమంది ఇంటి యజమా నుల నుంచి టౌన్ ప్లానింగ్ అధికారులకు పెద్ద మొత్తంలో ముడుపులు అందుతున్నాయనే తీవ్ర ఆరోప ణ లు కూడా వినిపిస్తున్నాయి. కానీ నిబంధనలకు విరుద్ధమైన నిర్మాణాలపై కనీసం నోటీసులు కూడా ఇవ్వకపోవడం, నివేదికలు ఉన్నప్పటికీ ఫైళ్లు ముందుకు కదలకపోవడం వంటి పరిణామాలు ఈ ఆరోపణలపై అనుమానాలను మరింత బలం చేకూరినట్లు తెలుస్తోంది.నగరంలో అక్రమ నిర్మాణాల కారణం గా రహదారులు ఆక్రమణకు గురవుతున్నాయని, ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు శూన్యంగానే ఉన్నాయి. భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే సమయంలో రోడ్డు వెడల్పు, సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్, భవన ఎత్తు తదితర నిబంధనలను కచ్చితంగా పరిశీలించాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగమే అక్రమ నిర్మాణాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో నగర ప్రణాళిక పూర్తిగా గాడితప్పే ప్రమా దం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. నగరపాలక సంస్థకు ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ బాధ్యతలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై తక్షణమే ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో పెండింగ్‌లో ఉన్న అన్ని ఫైళ్లను ప్రత్యేకంగా పరిశీలించి, ప్రతి ఫైల్ ఎందుకు పెండింగ్‌లో ఉందో తేల్చాలని, నిబంధనలకు విరుద్ధమైన నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు న్నారు.అంతేకాకుండా అక్రమ నిర్మాణాలపై వచ్చిన ఫిర్యా దులు, సచివాలయ అధికారులు ఇచ్చిన నివేది కలు, టౌన్ ప్లానింగ్ వద్ద పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు, విధించాల్సిన జరిమానాలు, నగరపాలక సంస్థకు రావాల్సిన ఆదాయం వంటి అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతు న్నారు.నగరపాలక సంస్థ ఆదాయానికి కోట్లలో గండి పడుతున్నా టౌన్ ప్లానింగ్ విభాగం ఎందుకు మౌనం వహిస్తోంది? 500కు పైగా ఫైళ్లు పెండింగ్‌లో ఉంటే వాటిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? అక్రమ నిర్మాణాలపై నోటీసులు ఎందుకు జారీ కావడం లేదు? ముడుపుల ఆరోపణల్లో వాస్తవమెంత? అనే ప్రశ్నలకు ఉన్నతాధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించి టౌన్ ప్లానింగ్ విభాగంపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమ నిర్మాణాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వెంటనే కదిలించాలని, నగరపాలక సంస్థకు రావాల్సిన ఆదాయాన్ని రాబట్టాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణల్లో వాస్తవం తేలితే బాధ్యులైన అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## విద్యావెలుగులు పంచిన గురువుకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు.!

### పి. రవికుమార్‌కు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ నవీన్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

గన్నవరం నియోజకవర్గంలోని అజ్జంపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సేవలందిస్తూ విద్యా ర్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయుడు పి. రవి కు మార్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో అందు కున్నారు. శనివారం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ నవీన్, కృష్ణాజిల్లా డీఈఓ యు.వి. సుబ్బారావు తదితరుల చేతుల మీదుగా పి. రవికుమార్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని స్వీకరించారు.జ్ఞానదీపం వెలిగించే గురువు మహోన్నతుడు విద్యార్థుల విజయాలకు మార్గదర్శిగా నిలిచే ఉపాధ్యాయుడు ఆదర్శమూర్తి అని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ నవీన్ గురువులను ప్రశంసించారు. అంకితభావంతో విద్యాసేవలను అందిస్తూ విద్యార్థులలో ప్రతిభను వెలికితీస్తున్న రవికుమార్ సేవలకు ఈ అవార్డు ఒక గుర్తింపుగా నిలిచిందన్నారు.విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తూ, బోధనను కేవలం వృత్తిగా కాకుండా బాధ్యతగా భావిస్తూ రవికుమార్




చేస్తున్న కృషి పలువురి ప్రశంసలు అందుకుంటోంది. ఆయన సేవలు మరెందరో విద్యార్థుల జీవితాల్లో విద్యావెలుగు లు నింపాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.మండలంలోని ఉపాధ్యాయులు పి. రవికుమార్‌ను అభినందిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ జిల్లా స్థాయి పురస్కారం ఆయన విద్యా ప్రస్థానంలో మరెన్నో ఉన్నత శిఖరాలకు నాంది కావాలని ఆకాంక్షించారు.

భవిష్యత్తులో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును సైతం అందుకుని అజ్జంపూడి మండలానికి, గన్నవరం నియోజకవర్గానికి మరింత కీర్తి తీసుకురావాలని కోరుకున్నారు. రవికుమార్ జీవితం విద్యావెలుగులతో నిండిపోవాలని, మరెన్నో ప్రతిష్ఠాత్మక పురస్కారాలు ఆయనను వరించాలని ఉపాధ్యాయులు మనసారా ఆకాంక్షించారు.

## డిజిటల్ పరిజ్ఞానంతో మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

### డిజిటల్ టెక్నాలజీని అందిపుచ్చుకుంటే అపార అవకాశాలు

### 'ఒక కుటుంబం—ఒక పారిశ్రామిక వేత్త' లక్ష్యంతో నైపుణ్యాలు

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

స్వయం సహాయక సంఘాల మహిళలు డిజిటల్, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడంతో పాటు విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ సూచించారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటు పల్లి రైజ్ కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళా పారిశ్రామికవేత్తల కోసం నిర్వహించిన వర్క్‌షాప్ ఆన్ డిజిటల్ అండ్ టెక్నాలజీ అవేర్‌నెస్ ఫర్ ఎస్ హెచ్ జీ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ హాజరై మహిళలను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాపార రంగంలో డిజిటల్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా ఉత్పత్తుల ప్రచారం, మార్కెటింగ్, కస్టమర్లకు చేరువ కావడం, ఆన్‌లైన్ విక్రయాలు, ప్రభుత్వ-ప్రైవేటు సంస్థలతో వ్యాపార అవకాశాలు వంటి అనేక ప్రయోజనాలను పొందవచ్చన్నారు. 'ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త లక్ష్యానికి అనుగుణంగా ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించే స్థాయికి ఎదగాలని, ఈ క్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలు కేవలం ఉపాధి పొందేవారిగా కాకుండా ఉద్యోగాలు కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.మహిళలు తయారుచేస్తున్న ఉత్పత్తులకు నాణ్యత, ప్యాకేజింగ్, బ్రాండింగ్‌తో పాటు డిజిటల్ మార్కెటింగ్‌పై అవగాహన పెంచుకోవడం ద్వారా మరింత పెద్ద మార్కెట్‌ను చేరుకోవచ్చన్నారు. వర్క్‌షాప్‌లో డీఎక్స్ఎడ్జ్ @ సీఐఐ నుంచి రిసోర్స్



పర్సన్ ప్రసన్న, వాల్ మార్ట్ వృద్ధి సంస్థ నుంచి రిసోర్స్ పర్సన్ శ్రీనివాస్, జెమ్ నుంచి రిసోర్స్ పర్సన్ యశ్వంత్ పాల్గొని డిజిటల్ టెక్నాలజీ, ఈ-కామర్స్, డిజిటల్ మార్కెటింగ్, ఆన్‌లైన్ వ్యాపార అవకాశాలు, ప్రభుత్వ సంస్థలకు ఉత్పత్తులు/సేవలను అందించే అవకాశాలు తదితర అంశాలపై మహిళా పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు తమ చిన్నతరహా వ్యాపారాలను మరింత విస్తరించుకుని స్థానిక మార్కెట్ నుంచి జాతీయ స్థాయి మార్కెట్ వరకు తమ ఉత్పత్తులను తీసుకెళ్లేలా ఈ వర్క్‌షాప్ దోహదపడుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్ డీఏ పీడీ ఏఎన్వి నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

## నేటితరం ఉపాధ్యాయులకు మార్గదర్శి సర్వేపల్లి రాధాకృష్ణన్

**-మోడరన్ అధినేత జి వి.రావు**



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

నేటితరం ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ని ఆదర్శంగా తీసుకుని ఆయన స్ఫూర్తితో బోధన చేయాలని మోడరన్ అధినేత జి వి రావు అన్నారు. ఈమేరకు శనివారం రామచంద్రపురం పట్టణంలోని మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి మోడరన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన ఉపాధ్యాయులు మనల్ని మనం కోసం ఆలోచించేలా చేస్తారని చెప్పిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మాటలు నేటితరం ఉపాధ్యాయులందరికీ ఆదర్శప్రాయం అని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం తపించిన గొప్ప విద్యావేత్త సర్వేపల్లి అని రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్మాస్టర్ ముత్యాల చిట్టిబాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేకి భారతరత్న ఇవ్వాలి.

**పూలే వేషదారణతో చిన్నారి వైష్ణవి సిరి మహాలక్ష్మి ప్లేకార్డ్ ప్రదర్శన.**




ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

సావిత్రిబాయి పూలేకి భారతరత్న ప్రకటించాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా,రామచంద్రాపురం నియోజకవర్గం, ద్రాక్షారామం గ్రామానికి చెందిన యాట్ల వైష్ణవి సిరిమహాలక్ష్మి సావిత్రిబాయి పూలే వేషధారణతో ప్లేకార్డు పట్టుకుని నినాదం చేసింది. ఈ మేర కు శనివారం గురుపూజోత్సవం సందర్భంగా ద్రాక్షారామంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే నిలువెత్తు విగ్రహం వద్ద యాట్ల వైష్ణవి సిరి మహా లక్ష్మీ అనే చిన్నారి సావిత్రిబాయి పూలే వేషధారణలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలతో పూజించి నివాళులు అర్పించింది. అనంతరం ఆమె చేసిన త్యాగానికి కేంద్ర ప్రభుత్వం స్పందించి ఆమెకు అత్యంత ప్రతిష్టాత్మకమైన భారతరత్న ఇవ్వాలని డిమాండ్ తో ప్లకార్డ్ పట్టుకొని నిరసన వ్యక్తం చేసింది.

## ఖరగ్ పూర్ -అమరావతి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ కారిడార్ అలైన్మెంట్ చింతలపూడి మీదుగా మార్చాలి

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరిన ఎమ్మెల్యే రోషన్ కుమార్.**

ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి.



పశ్చిమ బెంగాల్లోని ఖరగ్ పూర్ నుండి-అమరావతి కి అనుసంధానం చేసే గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే నియోజకవర్గ కేంద్రమైన చింతలపూడి మీదుగా అలైన్మెంట్ మార్చవలసిందిగా రోషన్ కుమార్ కోరారు. శనివారం ఉండవల్లి లోని చంద్రబాబు నివాసంలో కలిసిన అనంతరం ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతము నాలుగు రాష్ట్రాలను అనుసంధానం చేసే ఈ హైవే కారిడార్ ఏలూరు జిల్లాలో 111 కిలోమీటర్లు మేర విస్తరించనున్నది. చింతలపూడి ప్రాంతంలో కోల్ గ్యాస్ వెలికితీత పనులు ప్రారంభం అయితే అందుకు సంబంధించిన యంత్ర పరికరాలు, సరుకు రవాణా భవిష్యత్తు అవసరాలకు ఈ ప్రాంతానికి మరో హైవే అవసరమున్నది. ఏర్పడనుంది. ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక భారం లేని రహదారి అలైన్మెంట్ చింతలపూడి మీదుగా వెళ్ళనట్లు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు, ఈ విషయమై స్పందించిన ముఖ్యమంత్రి వర్యులు , కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలియజేశారు.

## గత వైసిపి పాలనలో పదవులు అనుభవించేరే గాని అభివృద్ధిని పట్టించుకోలేదు

**పాలకొల్లులో 3.76 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి నిమ్మల.**

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు




ప్రతి ఇంటికి వెలుగునిచ్చేది మహిళలేనని, వారి గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పట్టణంలో రూ 3.76 కోట్లతో పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా బ్రాడీపేట బైపాస్ రోడ్డు కొత్త కుళాయి చెరువు ప్రాంతంలో జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడారు. మహిళల సాధికారత, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తోందన్నారు. గొడ్డలి పార్టీ మహిళల పట్ల విష సంస్కృతికి పాల్పడుతుందని ఆ పార్టీ అధ్యక్షుడు జగన్, ఇతర నాయకులను అనుసరించేలా పాలకొల్లులో కొందరు వైసీపీ నాయకులు సోషల్ మీడియాను వేదికగా చేసుకుని మహిళల పట్ల అవహేళనాత్మక, అసభ్యకర పోస్టులు పెడుతూ మానసిక క్షోభకు గురిచేస్తున్నారని , మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. రాజకీయాల్లో చురుకుగా పనిచేసే మహిళలతో పాటు భర్తల రాజకీయాల్లో ఉండి భార్యలు కుటుంబానికి పరిమితమైన అటువంటివారిపై సైతం పోస్టులు పెడుతూ ఆత్మహత్యలు చేసుకునే విధంగా బాధిస్తున్నారన్నారు. సమాజంలో మహిళల పట్ల ఇలాంటి నీచమైన వైఖరిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదని, మహిళలను అవమానించే వైసీపీ నాయకులు పార్టీ కండువాలు వేసుకుని మీ వద్దకు ఎప్పుడు వచ్చినా నిలదీసి బుద్ధి చెప్పాలని మంత్రి పిలుపునిచ్చారు. మహిళల గౌరవం, ఆత్మగౌరవం కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, తాను నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి అహర్నిశలు పనిచేస్తూ సేవలు అందిస్తున్నానంటే నా భార్య సహకారమేనని మంత్రి నిమ్మల తెలిపారు. మహిళల అభ్యున్నతే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, వారి భద్రత, సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పాలకొల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి సంక్షేమలో ఆదర్శంగా తీసుకు వెళ్లేందుకు ఈ రెండేళ్లలో అభివృద్ధి పనులకు 1300 కోట్లు నిధులు తీసుకువచ్చానని తెలిపారు. గత వైసిపి పాలన ధ్వంసం విధ్వంసం తో సాగితే నేడు కూటమి ప్రభుత్వం వికాసం వైపు పరుగులు పెడుతుంది అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో 70 నుంచి 90 శాతం పూర్తయిన టిడ్కో గృహాలకు వైసిపి ఐదేళ్లలో ఒక రూపాయి ఖర్చు, తట్ట మట్టి పని చేయలేకపోయిందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో 100 శాతం పూర్తిచేసిన గృహాలకు పార్టీ రంగులు వేసుకుని బ్యాంకులో లబ్ధిదారుల పేరున తాకట్టు పెట్టి అప్పు సొమ్మును దారి వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించింది అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో పాలకొల్లు వంద పడకల ప్రభుత్వాసుపత్రి నూతన భవనానికి రూ 12.60 కోట్లు నిధులు తీసుకువస్తే వైసీపీ ఐదేళ్లలోనూ పూర్తి చేయలేకపోయిందన్నారు. అధికారం ఉన్నప్పుడు పదవులు అనుభవించిన గొడ్డలి పార్టీ నాయకులు అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడే అర్హత గొడ్డలి పార్టీ నాయకులకు లేదన్నారు .కూటమి ప్రభుత్వంలో పెన్షన్లు, తల్లికి వందనం కింద కుటుంబంలో చదువు చదివే ప్రతి పిల్లవాడికి 15000 , మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ. 5కే అన్న క్యాంటీన్లో భోజనం వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

**ఒకేరోజు రూ. 3.76 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

పాలకొల్లు పట్టణంలో రూ 3.76 కోట్లతో పలు అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడుఎ శంకుస్థాపనలు చేశారు. మంచినీటి సరఫరా పైప్లైన్ నిర్మాణ పనులకు సంబంధించి 1. కోటి 20 లక్షలతో 30 వ వార్డు, 10 వార్డు, 9 వార్డు, 1 వార్డు ల్లో శంకుస్థాపనలు చేశారు. కోటి రూపాయలతో శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిత్య అన్నదాన భవనానికి శంకుస్థాపన చేశారు. రూ 50 లక్షలతో మున్సిపల్ కార్యాలయంలో పాత శిధిల భవన స్థానంలో కొత్త భవనం నిర్మాణానికి, పశువుల ఆసుపత్రి ప్రాంగణంలో రూ 6.20 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ 40 లక్షలతో మంచినీటి సరఫరా వాటర్ వర్క్స్ లో , మరో 60 లక్షలతో బ్రాడీపేట బైపాస్ రోడ్డు కొత్త కుళాయి చెరువు వద్ద బ్యూటిఫిబ్యూటిఫికేషన్ పనులకు శంకుస్థాపన చేశారు .కూటమి నాయకులు, బీజేపీ మార్కాపురం జిల్లా అధ్యక్షులు వి వి కృష్ణారావు,క్షీరా రామ లింగేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ మీసాల రామ చంద్ర రావు, కే గవురు నాయుడు,ఈఓ ముచ్చెర్ల శ్రీనివాస్ రావు,పి బాబు, జీవి,యూ కబర్ధి, బి వి నర్సయ్య, ఎం పెద్ది రాజు, టి రామ లింగ్రేశ్వరరావు, జె కుమార్,కే కే ప్రసాద్,పి శ్రీనివాస్, సురేంద్ర, పి గంగ భవాని, వి గణేష్, పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్లో అర్జీలు స్వీకరించిన మంత్రి సుభాష్



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల నుంచి ప్రజలు ప్రజా దర్బార్కు తరలివచ్చి తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మొత్తం 37 అర్జీలు అందాయి. రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, రహదారుల నిర్మాణం, తాగునీటి సౌకర్యా లు, విద్యుత్ సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలకు సంబం ధించిన వినతిపత్రాలను ప్రజలు అందజేశారు. ప్రతి వినతిపత్రాన్ని సంబంధిత శాఖల అధికా రులకు పంపించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీకి ప్రాధాన్యత ఇస్తూ పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడమే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని నిరంతరం గురువు తపిస్తాడని, భవిష్యత్తుకు బాటలు వేసే గురువు స్థానంలో ఉన్నవారిని ఎప్పుడు గౌరవించాలని కళాశాల ప్రిన్సిపాల్ పి. మురళి పేర్కొన్నారు. మండలంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తాళ్లపూడిలోని కరిబండి విద్యా సంస్థల ఆధ్వర్యంలోని ఎస్కేజటిఆర్ అండ్ ఎస్ఎస్కే జూనియర్ కళాశాల విద్యార్థులు, ఎస్కేఎస్ఎం డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కరిబండి త్రినాధ స్వామి, ప్రిన్సిపాల్ పి. మురళి, వైస్ ప్రిన్సిపాల్ డి. మాధవరావు, అధ్యాపకులు పాపారావు, ఎం. సత్యనారాయణ, రవీంద్ర, సత్య, రాజువర్ధన్, అమరేంద్ర, గీత, శ్రావంతి, రాధ లక్ష్మి, పద్మ కుమారి, దుర్గ, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

**మున్సిపాలిటీ వార్డులు పునర్విభజనపై**

## ముసాయిదా పబ్లిక్ నోటిసు విడుదల.

**28 నుంచి 32కు పెరిగిన మున్సిపల్ వార్డులు.**
**సూచనలు సలహాలకు 11వ తేదీ వరకు అవకాశం.**
**మున్సిపల్ కమిషనర్ రాజు.**




ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో వార్డుల పునర్విభజన విభజనపై మున్సిపల్ కమిషనర్ రాజు ముసాయిదా విడుదల చేశారు. శనివారం ఎ పి కమిషనర్ , డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఉత్తర్వులు మేరకు రామచంద్రపురం పురపాలక సంఘంలో జనాభా ప్రతిపాదికన 28 వార్డుల నుండి 32 వార్డులుగా నిర్ణయించి పునర్విభజన చేసి ముసాయిదా పబ్లిక్ నోటీసును మున్సిపల్ కమిషనర్ అయిన పబ్లిక్ నోటీసు జారీ చేసారు. పురపాలక సంఘంలో జనాభా ప్రతిపాదికన 28 వార్డుల నుండి 32 వార్డులు గా పునర్విభజన చేసినట్లు మున్సిపల్ కమీషన్ రాజు వెల్లడించారు. ఈ ప్రతిపాదిత వార్డులు సరిహద్దులు, ముసాయిదా వర్ణన తదితర విషయాలను పురపాలక సంఘ కార్యాలయ నోటీసు బోర్డు నందు , ఆర్డీవో కార్యాలయం , మండల రెవెన్యూ కార్యాలయం,సబ్ రిజిష్టరు కార్యాలయం , శాఖా గ్రంథాలయం, వార్డ్ సచివాలయాలు తోపాటు రామచంద్రపురం పట్టణంలో గల ఇతర ప్రభుత్వ కార్యాలయముల నందు ప్రజల సమాచారం నిమిత్తం ఉంచడం జరుగిందని తెలిపారు. కాబట్టి వార్డుల పునర్విభజన పై సూచనలు సలహాలు ఇవ్వదలచిన పట్టణ ప్రజలు పురపాలక సంఘ కార్యాలయంలో ఈనెల 11 వ తేదీ సాయంత్రం 5.గం.ల లోపు కమిషనర్, రామచంద్రపురం పురపాలక సంఘం వారికి లిఖితపూర్వకముగా అందచేయాలని మున్సిపల్ కమిషనర్ రాజు తెలియజేశారు.

## పరిశ్రమల ఏర్పాటుకు అనువైన భూముల పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



తాళ్లపూడి మండలం తాడిపూడి, బయ్యవరం గ్రామాల పరిధిలోని పొలాలను పరిశ్రమల ఏర్పా టుకు అనువైన ప్రాంతాలుగా గుర్తించేందుకు కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంక టేశ్వరరావు, కొవ్వూరు ఆర్డీఓ కె. ఆనందరావు శుక్రవారం సంయుక్తంగా స్థల పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. తాడిపూడి, బయ్యవరం గ్రామాల పరిధిలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుతో ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు రైతులకు కూడా ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. స్థల పరిశీలనలో తహశీల్దార్ లక్ష్మీ లావణ్య, తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు, అనపర్తి ప్రసాద్, సర్వేయర్, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దిక్సూచి ఉపాధ్యాయులే....

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం



విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దిక్సూచి ఉపాధ్యాయులేనని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి యు ఎన్. మణీంద్రరావు అన్నారు. ఆదర్శ గురువు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మణీంద్రరావు అధ్యక్షత వహించి, ప్రిన్సిపాల్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయుల గొప్పతనాన్ని, సమాజ నిర్మాణంలో గురువుల పాత్రను కొనియాడుతూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మణీంద్రరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించడంలో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. గురువులు విద్యార్థులపై ప్రేమ, వాత్సల్యంతో జ్ఞానాన్ని అందిస్తారని, విద్యార్థులు గురువుల యందు భక్తి భావంతో మెలగాలని హితవు పలికారు. గురుశిష్యుల మధ్య అనుబంధం ఎప్పుడూ పవిత్రంగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యాభ్యాసంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, విద్యా బోధనలో అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. అకులన్న, ఐక్యూఏసి కోఆర్డినేటర్ ఎం. మల్లేశ్వరరావు, అధ్యాపకులు డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, వి.శ్రీనివాస్, కె.శ్రీను, డాక్టర్ కె.ఎస్. బాబు, తదితరులు హాజరయ్యారు.

## నెల రోజులు పాటు సేవా సంకల్ప అభియాన్ పేరున సేవా కార్యక్రమాలు.

**జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి తోట గంగరాజు**



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

స్థానిక వాసవి విడిదిల్లు భవనం వద్ద పట్టణ అధ్యక్షుడు కొల్లి కొండ ప్రసాద్ అధ్యక్షతన పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి తోట గంగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 న ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా ఈ 17 నుండి అక్టోబర్ 17 వరకు నెల రోజులు పాటు సేవా సంకల్ప అభియాన్ పేరున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నమట్ల కబర్ది, జక్కంపూడి కుమార్, యర్రంశెట్టి పద్మారావు,నాళం బాబీ,వేరు కొండ దుర్గాప్రసాద్ ,చెరుకూరి శ్రీనివాస్, ఇస్సాకు నాగలక్ష్మి,పులఖండం శ్యామల గౌరీ, గవర పవన్ నాయుడు,కాయల కిషోర్,దూడే హారనాథ్,అవెన్ జైన్,సలాది రామచంద్ర రావు,పడవల ఉమా శ్రీనివాస్,బేతిరెడ్డి మల్లికార్జున రెడ్డి,యడ్ల జగన్నాథం,కోశానా లలిత్,పాటపత్ర గోపాలకృష్ణంరాజు,కోరాడ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి-చాట్రాయి

చాట్రాయి మండలంలోని తుమ్మ గూడెం గ్రామంలోని ఎంపీపీ ఎస్ ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించామని ఉపాధ్యాయుడు గంప వెంకట్రావు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుల లాగా పాఠాలు బోధించడం జరిగింది ఉపాధ్యాయుడు పట్ల గౌరవంతో విద్యార్థులు ఉపాధ్యాయులకు పెన్నులు బహుకరణ, ఫ్రూట్స్, స్వీట్స్ ఇవ్వడం జరిగింది. పిల్లలకు ఉపాధ్యాయుల పట్ల గౌరవం ఎలా ఉండాలో ఎలా నేర్చుకోవాలో గణఎజేడు గంప వెంకట్రావు తెలియజేసినారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యా యులు, ఎండీ ఈసా పాల్గొన్నారు.

## ఏలూరులో రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి వేగంగా అడుగులు

**-ఇళ్లను కోల్పోయే వారికి తగిన నష్టపరిహారం: ఎమ్మెల్యే బడేటి చంటి**

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



నగర అభివృద్ధిలో భాగంగా మార్కెట్ యార్డు సమీపంలోని రైల్వేగేటు స్థానంలో రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి వేగంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. శనివారం రైల్వే, ఇతర శాఖల అధికా రులతో కలిసి ఆయన నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించి,మ్యాప్ను పరిశీలిం చారు. నగరాన్ని ఆధునిక సదుపాయాలతో, ప్రణాళికాబద్ధమైన మౌలిక వసతుల తో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. 2029 నాటికి దేశంలో రైల్వే గేట్లను తొలగించాలనే కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఏలూరులో రైల్వే బ్రిడ్జిల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు. నిర్మాణం వల్ల ఇళ్లు కోల్పోయే వారికి ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందిస్తుందని, ప్రజ లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. నగర అభివృద్ధిలో ప్రజలు కూడా స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ప్రజాభూమి

## జనరల్ 14

ఆదివారం 6 సెప్టెంబరు 2026


## మెయిన్ బజార్‌లో పెరుగుతున్న ట్రాఫిక్.. నియంత్రణకు చర్యలు చేపట్టాలి

### రహదారుల ఆక్రమణలతో ఇబ్బందులు.. పంచాయతీ, పోలీసుల సమన్వయంతో పరిష్కరించాలని ప్రజల విజ్ఞప్తి

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి గ్రామంలో రోజురోజుకూ ట్రాఫిక్ పెరుగుతుండటంతో మెయిన్ బజార్‌లో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా హోటల్స్, వ్యాపారులు రహదారులను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడం, మరి కొంతమంది తమ దుకాణాలను రోడ్లపైకి విస్తరించడం, వ్యాపార ప్రకటనల బోర్డులను రహదారులపై ఏర్పాటు చేయడం వంటి కారణాలతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. రద్దీ సమయాల్లో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారడంతో తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. రహదారులపై ఆక్రమణలను తొలగించి, వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టడంతో పాటు గ్రామపంచాయతీ, పోలీసు శాఖల సమన్వయంతో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో కోడింగ్ పోటీలు

### -విద్యార్థుల సాంకేతిక ప్రతిభకు వేదికగా 'కోడ్ స్టార్మ్'



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి సమీపంలోని డాక్టర్ ఆర్.వి.ఆర్. ఎన్ఆర్ఐ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన 'కోడ్ స్టార్మ్' కోడింగ్ పోటీలు ఉత్సాహంగా ముగిశాయి. వివిధ ఇంజనీరింగ్ విభాగాల విద్యార్థులు పాల్గొని పైథాన్‌లో సంక్లిష్ట సమస్యలను పరిష్కరిస్తూ తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ఛాన్సలర్ డాక్టర్ ఆర్. వెంకట్రావు, సీఈవో తేజ కృష్ణ, ఉపకులపతి డాక్టర్ కె.ఆర్.ఎస్. సాంబశివరావు విద్యార్థులను అభినందించారు. ఆధునిక సాంకేతిక రంగంలో రాణించేందుకు కోడింగ్, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా రామిశెట్టి వెంకటేశ్వరరావు



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా పరిషత్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఈదర మోడల్ ప్రైమరీ స్కూల్‌లో ఎస్జీటీగా పనిచేస్తున్న రామిశెట్టి వెంకటేశ్వరరావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి చేతుల మీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటలక్ష్మమ్మ, నూజివీడు ఉప విద్యాశాఖ అధికారి పి. సుధాకర్ పాల్గొన్నారు. అనంతరం రామిశెట్టి వెంకటేశ్వరరావును ఆగిరిపల్లి మండల విద్యాశాఖ అధికారులు ఎం. సత్యనారాయణ, కె. ఆనంద్ కుమార్, ఎస్టీయూ ఏలూరు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు తాడి నరసింహారావు, మండల అధ్యక్షుడు అంకం వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకుడు షేక్ అబ్దుల్ హక్ ఘనంగా సత్కరించారు. ఈ విషయాన్ని ఎస్టీయూ ఆగిరిపల్లి మండల అధ్యక్షుడు అంకం వెంకటేశ్వరరావు తెలిపారు.

## ఉపాధ్యాయులకు ఘన సత్కారం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఈదర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు, మాజీ సర్పంచ్ దొండపాటి అనిత యేసుపాదం ఆధ్వర్యం లో ఈదర, బొద్దనపల్లి, ఈదర హేచ్‌డబ్ల్యూ పాఠశాలల ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపిక లు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే బలమైన పునాదులని, వారి అభ్యున్నతికి మరింత ఉత్సాహంతో కృషి చేయాలని కోరారు. ఈదర ఉన్నత పాఠశాలలో వరుసగా మూడేళ్లుగా నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు శారదతో పాటు ఉపాధ్యాయుల సేవలను అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ పెద్దినేని శ్రావణి సుధ, ప్రముఖ మానసిక నిపుణురాలు డాక్టర్ మరాఠీ లక్ష్మీ లావణ్య, సంస్థ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## మాస శివరాత్రి వేళ మల్లికార్జునుడికి విశేష పూజలు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



శోభనాచల గట్టుపై కొలువైన స్వయంభు శ్రీ దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామివారికి శనివారం మహాన్యాస పూర్వక ఏకవారాభిషేకం, పంచామృత, ఫలరసాభిషేకాలు, స్నపన, అలంకరణ, సహస్రనామార్చన వంటి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి సి.హెచ్. సాయి పర్యవేక్షించారు.

### సర్, డాక్టర్ సాంబశివరావు ప్రతిభకు తగిన గుర్తింపు కనిపించేలా,

## చైర్మన్ అభినందనను కూడా సహజంగా జోడించి కొద్దిగా విస్తరించాను

- రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి జేఎన్టీయూకే సత్కారం
- రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా డాక్టర్ సాంబశివరావుకు జేఎన్టీయూకే సత్కారం
- బోధనా రంగంలో విశిష్ట సేవలకు అభినందన పురస్కారం







ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలకు అభినందన పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా అగిరిపల్లిలోని డా. ఆర్‌వీఆర్ అండ్ ఎన్ఆర్ఐ విశ్వవిద్యాలయంలో విద్యుత్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతిగా సేవలందిస్తున్న డాక్టర్ ఎన్. సాంబశివరావును సత్కరించారు. ఇంజనీరింగ్ విభాగంలో 2025 సంవత్సరానికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై పురస్కారం అందుకున్న ఆయనకు బోధనా రంగంలో చూపిన నిబద్ధత, విద్యార్థులకు అందిస్తున్న మార్గదర్శకత్వం, విద్యా వికాసానికి చేస్తున్న విశేష కృషికి గుర్తింపుగా ఈ గౌరవం లభించింది. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో, నూతన ఆలోచనలను ప్రోత్సహించడంలో డాక్టర్ సాంబశివరావు చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ వెంకట్రావు డాక్టర్ సాంబశివరావును అభినందిస్తూ, ఆయన ప్రతిభ, అంకితభావం, విద్యా సేవలకు లభించిన రాష్ట్ర స్థాయి గుర్తింపు సంస్థకు గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ విద్యార్థుల అభ్యున్నతికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా లభించిన పురస్కారంతో పాటు విశ్వవిద్యాలయ స్థాయిలో లభించిన ఈ అభినందన డాక్టర్ సాంబశివరావు విద్యాసేవలకు మరింత గౌరవాన్ని తీసుకువచ్చింది. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు ఆయనను అభినందించారు

## శ్రీ కృష్ణుని చెంతన ఉంటే అందరికీ సంతోషం ఆరోగ్యం

### మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు



నూజివీడు నియోజకవర్గం నూజివీడు మండలం రావిచర్ల గ్రామంలో జరుగుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, శ్రీకృష్ణుని ఫోటో గ్యాలరీని తిలకించారు. మంత్రి మాట్లాడుతూ శ్రీకృష్ణుని జన్మ రహస్యం, శ్రీకృష్ణుని జననం మానవాళికి దిక్సూచి లాంటిదని అన్నారు. శ్రీకృష్ణుని జీవితం ద్వారా ధర్మం, న్యాయం, నీతిని నేర్చుకోవచ్చని తెలిపారు. శ్రీ కృష్ణుని చెంతన ఉంటే అహంకారం, గర్వం పోయి ప్రేమ, శాంతి, ఆరోగ్యం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. మానవుల చీకట్లను తొలగించి వెలుగులోకి తీసుకురావడానికి శ్రీకృష్ణుని జననం జరిగిందన్నారు. అన్యాయం రాజ్యమేలుతున్న సమయంలో న్యాయం, ధర్మం గెలవడానికి శ్రీకృష్ణుడు జన్మించాడని, ఆయన జీవితం, ఆయన జననం మానవాళికి గుణపాఠం నేర్పించిందని అన్నారు. ఆయన జీవితం నుండి మానవాళి ప్రతి ఒక్కరూ నేర్చుకోవలసినవి చాలా ఉన్నాయని, ఒక మంత్రిగా, ఒక తండ్రిగా, అన్నగా అన్ని తరగతుల వారు అనేక విషయాలు ఆయన జీవితం నుండి నేర్చుకోవచ్చని తెలిపారు. ఆయన జీవితం మానవాళికి దిక్సూచిగా నిలుస్తుందని అన్నారు. శ్రీ కృష్ణుని ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రజలందరికీ అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు వర్ధిల్లాలని మంత్రి ఆకాంక్షించారు. శ్రీ కృష్ణుని బోధనలు, యోగేశ్వరరావు రచనలు, బోధనలను ముందుకు తీసుకువెళుతున్న కాపా శ్రీనివాస్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంటు సభ్యులుపుట్టా మహేష్ యాదవ్ కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రతతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలతో రైతు ఆస్తికి భరోసా

ప్రజా భూమి ప్రతినిధి-చాట్రాయి.



2027 మార్చి నాటికి రెవెన్యూ సమస్యలన్నింటికీ పరిష్కారం అవుతాయని,,గొడ్డలి పార్టీతో జాగ్రత్తగా ఉండండి.. ఆస్తులు లాగేసుకుంటారనీ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. చాట్రాయి మండలం చిత్తాపూరు గ్రామంలో "మీ భూమి - మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా రైతులు, భూ యజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను రాష్ట్ర గృహ నిర్మాణ , సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూగ్రామంలో ఇప్పటికే 90 శాతం పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశామని, మిగిలిన పాసుపుస్తకాలను కూడా త్వరితగతిన పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి రైతుకు పాసుపుస్తకం అందే వరకు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

**రైతుల భూహక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత**

రైతుల భూహక్కుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. సర్వే పూర్తయిన ప్రతి రైతుకు భద్రతతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను అందిస్తున్నామని చెప్పారు. అధికారుల్లో అలసత్వం, నిర్లక్ష్యాన్ని తొలగించడంతో పాటు రైతులకు భూహక్కులపై మరింత భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెలా ఒక గ్రామాన్ని సందర్శించి స్వయంగా పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర మంత్రులు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొని పాసుపుస్తకాలను పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు.

**గత ప్రభుత్వంపై మంత్రి ఆగ్రహం**

గత ప్రభుత్వం భూ వివాదాలను సృష్టించి, భూ రికార్డులను తారుమారు చేసిందని మంత్రి ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో రైతుల భూములకు నష్టం కలిగించే విధంగా నల్ల చట్టాన్ని తీసుకువచ్చిందని విమర్శించారు. "గత పాలకులు పట్టాదారు పాసుపుస్తకాలపై తమ ఫొటోలు ముద్రించుకుంటే కూటమి ప్రభుత్వం రైతుల హక్కులకు ప్రతీకగా రాజముద్రను ముద్రించింది. పొలం సరిహద్దు రాళ్లపై కూడా తమ బొమ్మలు ముద్రించుకున్నారు" అని మంత్రి విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ చట్టాన్ని రద్దు చేసి రైతుల భూమి యాజమాన్య హక్కులను పరిరక్షించిందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ భూ రికార్డులను ప్రక్షాళన చేసేందుకు సమయం పట్టిందని, రీ-సర్వే ప్రక్రియలో రైతులను భాగస్వాములను చేసి, భూమి వివరాలను తనిఖీ చేయడంతో పాటు ఈ-కేవైసీ పూర్తి చేసిన అనంతరం తప్పులు లేకుండా పట్టాదారు పాసుపుస్తకాలను జారీ చేస్తున్నామని వివరించారు.

**QR కోడ్‌తో మరింత భద్రత**

పట్టాదారు పాసుపుస్తకంలో ఉన్న QR కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా పట్టాదారు వివరాలు, భూమి వివరాలు, విస్తీర్ణం, స్కెచ్, రూట్ మ్యాప్, శాటిలైట్ ఇమేజ్ వంటి వివరాలను తెలుసుకోవచ్చని మంత్రి రైతులకు వివరించారు. 2027 మార్చి నాటికి రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో, గ్రామాల్లో వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. వాస్తవాలను ప్రజలకు వివరించి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 'గొడ్డలి పార్టీతో జాగ్రత్తగా ఉండండి.. అధికారంలోకి వస్తే మీ ఆస్తులను లాగేసుకుంటారుఅని మంత్రి ప్రజలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ బి. వినూత్న, తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారి, వివిధ వు శాఖల అధికారులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఐ. వెంకటేశ్వరరావు, గ్రామ సచివాలయ, రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, రైతులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఖండవల్లి పురుషోత్తం మాస్టారు.

ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు.



ఏలూరు జిల్లా పెదపాడు మండలం వసంతవాడ మోడల్ ప్రైమ్ స్కూల్ వసంతవాడ పాఠశాల నందు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న కండవల్లి పురుషోత్తం మాస్టారు ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్నారు. గత 23 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకుని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను వినూత్న పద్ధతిలో అందించడంలో సమాజంలో ప్రత్యేక గుర్తింపు కలదు.గ అలాగే సమాజ సేవలో భాగస్వామ్యమైనందుకుగాను ఇంకా పిల్లల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులతో సంబంధాలు కలిగి ఉండి పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచినందుకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జిల్లా కలెక్టర్ కె.మెట్రి సెల్వి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య జిల్లా విద్యాశాఖ అధికారిని వెంకటలక్ష్మమ్మ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రతిభా పుష్కార లభించింది. ఈ సందర్భంగా పురుషోత్తం మాస్టర్ మాట్లాడుతూ తాను విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించి వారిని సరైన మార్గం ద్వారా విద్యను నేర్చుకునే దిశగా తనకి గుర్తింపు లభించిందని సంతోషం వ్యక్తం చేశారు.

## లిటిల్ స్టార్ హైస్కూల్లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి-కుక్కునూరు



మండల కేంద్రమైన కుకునూరులో లిటిల్ స్టార్ హై స్కూల్ నందు శనివారం నాడు భాంత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకను గురువులకు గుర్తింపుగా ఆయన జయంతి రోజునే ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని లిటిల్ స్టార్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం మరియు ప్రిన్సిపాల్ ఆది సత్యనారాయణ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి ఒక్కరోజు క్లాసులు బోధించుట అందరిని ఆకట్టుకున్నది విద్య అంటే విజ్ఞానం అందించడమని తెలుసుకున్న ఆ చిన్నారులు ఈరోజు ప్రతి సంవత్సరం మాకు చాలా తెలుసుకునే అవకాశం వస్తుందని విజ్ఞానం పంచటం అంటే ఇలా ఉంటుందని ఈ విద్యాభ్యాసం చేయటం వల్లనే ఇది మరుపురాని రోజు అని చిన్నారులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల లేసి ఆయన వేసిన బాటలను చిన్నారులకు తెలియజేశారు. విద్యా బోధన చేసిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ ద్వితీయ తృతీయ బహుమతులు ప్రధాన ఉపాధ్యాయులు ఆది సత్యనారాయణ చేతుల మీదుగా ఇచ్చారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా లిటిల్ స్టార్ స్కూల్ విద్యార్థులు గురువులకు సాలవాలతో సత్కరించారు మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ మాకు ఉండాలని విద్యార్థులు గురువుల నుండి ఆశీస్సులు తీసుకున్నారు.

## రెండు రోజుల్లో సమస్యలు పరిష్కరించాలి

### అధికారుల నిర్లక్ష్యంపై మంత్రి పార్థసారథి ఆగ్రహం



ప్రజా భూమి ప్రతినిధి-చాట్రాయి

చాట్రాయి మండలం చిత్తపూరు గ్రామ పర్యటనలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి గ్రామస్తులు తాగునీరు, విద్యుత్ సరఫరా, వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలపై ఫిర్యాదు చేశారు. దీంతో సంబంధిత పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీఓ, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ అధికారులను పిలిపించి సమస్యలపై మంత్రి ఆరా తీశారు. అధికారుల పొంతనలేని సమాధానాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రెండు రోజుల్లో తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో బాధ్యులపై సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.